

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 287 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, జనవరి, 21, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




దావోస్ చేసుకున్న

# సిఎం రేవంత్ బృందం

## పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

హైదరాబాద్,జనవరి20 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటీశ్యాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది.





పాఠశాల దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై

# అవగాహన అవసరం

## విద్యార్థులకు గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ సూచన

హైదరాబాద్,జనవరి,20,తెలంగాణ పత్రిక : పాఠశాల దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన అవసరం అని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ తెలిపారు. రోడ్ సేఫ్టీ విషయంలోప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సింగిల్ లైన్, డబుల్ లైన్, హైవే రకరకాల రోడ్లు ఉంటాయని.. స్పీడ్ థ్రిల్‌గా ఉంటుందనికానీ అది ప్రాణాల్ని తీస్తుంది యువత దీన్ని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న రూల్స్ పాటిస్తే అద్భుత విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు. క్లాస్ రూమ్‌లో అనేక విషయాలు తెలుస్తాయని డాక్టర్, ఇంజనీర్ కావచ్చన్నారు.ట్రాఫిక్ రూల్స్‌పై తెలంగాణలో అవైర్ నెస్ పార్క్‌లు ఏర్పాటు చేయడం బాగుందని కితాబు ఇచ్చారు. ఆటలతో అనేక అంశాలపై అవగాహన కలుగుతుందన్నారు. ఫుట్‌బాల్‌తో సమాజం లో ఎలా బతకాలో ఒకరికి ఒకరు ఎలా సహాయం చేసుకోవాలో తెలుస్తుం దన్నారు. పొలిటీషియన్ ఒక బోరింగ్.. మీలో ఉన్న క్రియేటివిటీ బయటకు తీయండి.. అద్భుతమైన శాస్త్రవేత్తలు అవుతారని చెప్పారు. జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్.. విద్యార్థి దశ నేర్చుకునే దశ%ఈ దశలోనే సాంకేతిక, సామాజిక, ఆర్థిక అంశాలపై అవగాహన చేసుకోవాలని విద్యార్థులకు గవర్నర్ హితవు పలికారు.

# సంబరపడుతున్న సిరిసిల్ల నేతన్నలు

### 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్లు అందచేత - ఇందిరా మహిళా శక్తి చీరల పథకం (యూనిఫాం) చీరల ఆర్డర్స్ అందజేత - టెస్కో జీఎం అశోక్ రావు



సిరిసిల్ల, జనవరి20,(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నదని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల ఆర్డర్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా టెస్కో జీఎం అశోక్ రావు మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ముందుగా ఒక చీరను ( అందరికీ ఒకే రంగు చీర) ఆర్డర్స్ దాదాపు 4.24 కోట్ల మీటర్లు అందజే సిందని వెల్లడించారు. ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ. 500కోట్ల బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్లు ఆర్డర్స్ ఇచ్చామని వెల్లడించారు.ఆర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీకి ప్రత్యేక కృతజ్ఞతలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్‌టెక్స్టైల్స్ ఏడీ సాగర్,టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ లో యుద్ధాల కంటే రోడ్డు ప్రమాద మరణాలే ఎక్కువ: ఈటల




హైదరాబాద్,జనవరి,20,తెలంగాణ పత్రిక : రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం సరైన అధ్యయం చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. సోమవారం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.

# మందుబాబులకు గుడ్‌న్యూస్.. మళ్లీ అందుబాటులోకి కింగ్‌ఫిషర్ బీర్లు..!

హైదరాబాద్,జనవరి,20: రాష్ట్రంలోని మందుబాబులకు గుడ్‌న్యూస్.. తెలంగాణలో మళ్లీ కింగ్‌ఫిషర్ బీర్లు అందుబాటులోకి రాబోతున్నాయి. రాష్ట్రంలో కింగ్‌ఫిషర్, హెన్‌కిన్ బీర్ల సరఫరాను పునరుద్ధరి స్తున్నట్లు వాటి తయారీ సంస్థ అయిన యునైటెడ్ బ్రేవరీస్ వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల అనంతరం బీర్ల సరఫరాలపై సోమవారం తన నిర్ణయాన్ని ప్రకటించింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలపడంతో వినియోగదా రులు, కార్మికులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ వెనక్కి తగ్గినట్లు యునైటెడ్ బ్రేవరీస్ తెలిపింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. ధరల పెంపు, బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని తెలిపింది.

# శబరిమల ఆలయం మూసివేత

## అయ్యప్పను దర్శించుకున్న 53లక్షల మంది



శబరిమల ,జనవరి,20: కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో మండలపూజ, మకరవిలక్కు సీజన్ వైభవంగా ముగిసింది. దీంతో ఆలయాన్ని సోమవారం ఉదయం మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డు (టీడీబీ) అధికారులు తెలిపారు. 2024-25 తీర్థయాత్ర సీజన్‌లో భక్తులు పెద్ద సంఖ్యలో అయ్యప్పను దర్శించుకున్నారని వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. శబరిమ లలోని అయ్యప్ప ఆలయానికి ఈ సీజన్‌లో భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డు తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని వెల్లడించింది. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దాన్ని రుద్రాక్షలతో అలంకరించారని ట్రావె న్‌కోర్ దేవస్థాన బోర్డు పేర్కొంది. హరివరాసనం పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశారని టీడీబీ ప్రకటించింది ఆపైఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించినట్లు వెల్లడించింది.

లక్ష మెదడులను ఆలోచింపజేసేది

# ఒక్క సిరా చుక్క: ఎస్సై సధాకర్

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో పత్రికలది ముఖ్య భూమిక





జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్ లో సోమవారం రోజున ఎస్సై సధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఎస్సై సధాకర్ మాట్లాడుతూ నేర రహిత సమాజానికి పోలీస్ వారి సూచనలను,హెచ్చరికలను ప్రజలకు తెలియజేస్తూ ప్రజలను చైతన్య పరచడంలో పత్రికల పాత్ర నేటి సమాజంలో ఎంతో కీలకంగా మారింది అని తెలిపారు.తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి ఇబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తెలంగాణ పత్రిక రాష్ట్ర ఇంచార్జ్ కమున్ని శ్రీనివాస్, స్టేట్ బ్యూరో పురణం సురేష్, జగిత్యాల స్టాపర్ కల్లెం శ్రీనివాస్ రిపోర్టర్లు చింత సుధీర్ శేఖర్ పాల్గొన్నారు.

## నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి కోదాడ ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి




తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 20: నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోదాడ ఎమ్మెల్యే మొత్తం పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్టిమేషన్ కమిటీ చైర్ పర్సన్ కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తం పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కోలపూడి యోహాన్ చిన్న కుమారుడు కోలపూడి యశ్వంత్ (బిట్టు) జన్మదిన వేడుకలు పద్మావతి రెడ్డి వారిచేతుల మీదుగా కేక్ కట్ చేసి ఆమె దీవెనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న. కోల్లపూడి జ్యోతి యోహాన్. కోల్లపూడి మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 20) ఖమ్మం : శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు రూ. 30లక్షల 78వేలు విలువ చేసే చెక్కులను అందించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నగేష్ గౌడ్, రామసహాయం అరవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్లావత్ రవి, ఉప్పునూతల నాగేశ్వరరావు, చీమ్లా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మేనమామ మా రెడ్డి వెంకట్ నరసయ్య పెద్దకర్మకు హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు!!



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 20):-పార్లమెంట్ మాజీ మంత్రివర్యులు నామా నాగేశ్వరరావు గారి మేనమామ మా రెడ్డి వెంకట్ నర్సయ్య పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్,మాజీ శాసనసభ సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల వెంకటేశ్వరరావు, ఈ సందర్భంగా మా రెడ్డి వెంకట్ నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, బాణాల వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు ,పెండ్యాల పుల్లయ్య ,మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటిన 'సరస్వతి' విద్యార్థి

రామడుగు జనవరి 20 (తెలంగాణ పత్రిక) : రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను కరీంనగర్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించగా కరీంనగర్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన అక్షిత్ మెరుగైన ఆటతీరుతో జట్టు గెలుపునకు దోహదపడ్డాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన అక్షిత్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయికృష్ణ, టీచర్స్ అభినందించారు.



# జాతీయ రహదారిపై గుంతలను స్వచ్ఛందంగా పూడ్చినపోలీసులు:ఎస్సై తాజుద్దీన్





ఏటూరు నాగారం జనవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యల్లో భాగంగా ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్. ఆదేశాలమేరకు. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు. స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది 163వ జాతీయ ప్రధాన రహదారిపై ఐటీడీఏ క్రాస్. చెక్ పోస్ట్ క్రాస్. పివో గెస్ట్ హౌస్ క్రాస్. మూల మలుపుల వద్ద ప్రమాదకరంగా ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పూడ్చి వేయడం జరిగింది.. ఈ 163వ జాతీయ రహదారి గుండా నిత్యం భారీ వాహనాలు ఇసుక లారీలు. ప్రయాణిస్తుండడంతో. నిత్యం ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేటికీ నాలుగు పర్యాయాలు ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను స్వచ్ఛందంగా పూడ్చి వేయడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ నిరంతరం ప్రజా రక్షణ ద్యేయంగా. పనిచేయడం జరుగుతుందన్నారు. పోలీసుల సేవలను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేర రహిత సమాజానికి పత్రికల పాత్ర చాలా కీలకమైనది: ఎస్సై సందీప్ కుమార్

కొడిమ్యాల జనవరి 20: తెలంగాణ పత్రిక.. కొడిమ్యాల పట్టణ కేంద్రం లో సోమవారం రోజున ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసేటివిసమాజంలో ఎలాంటి సమస్య అయినా ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని ఎలాంటి రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా నిజాలను నిర్భయంగా రాస్తూ అతీత కాలంలోనే అనేక మంది పాఠకులను సొంతం చేసుకుందన్నారు. పాఠకుల నుండి విశిష్ట ఆదరణ పొందుతున్న తెలంగాణ పత్రికకు తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తెలంగాణ



పత్రిక కొడిమ్యాల రిపోర్టర్ చెన్న దేవేందర్ మార్గం అశోక్. తెలంగాణ పత్రిక తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్. జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్. పాత్రికేయులు టి యు డబ్ల్యు జే.ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపల్లి జలంధర్. కంచర్ల గంగా చారి.ప్రవీణ్ కుమార్. కట్టే కోల రాజేంద్రప్రసాద్. బల్ల చిన్న అంజయ్య .అంకం మహేందర్ పాల్గొన్నారు.

## బ్యాంకుల భద్రత విషయం బ్యాంకు అధికారులే తీసుకోవాలి అత్యవసర పరిస్థితుల్లో మాత్రం అండగా నిర్మల్ పోలీస్ ఉంటుంది

### ఏటీఎం లలో భద్రతాపరమైన పోస్టర్లను అతికించాలి-జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 20:– జిల్లాలో ఒక్క బ్యాంక్ లో కూడా దొంగతనం జరగకూడదు అనే ముఖ్య ఉద్దేశ్యంతో అన్ని బ్యాంక్ ల అధికారులతో సోమవారం పటిష్ట భద్రత పరమైన చర్యల నిమిత్తం జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ఖాతాదారుల తో లావా దేవీలు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన ఆయా బ్యాంకులు భద్రత చర్యలను పటిష్ట పరచుకోవాలని ఎస్పి అన్నారు. పోలీస్ అధికారులందరూ వారి వారి పరిధిలోని మండల కేంద్రంలోని వివిధ శాఖలకు చెందిన బ్యాంకులను ఆకస్మాత్తుగా సందర్శించాలని మరియు బ్యాంకు పరిసర చుట్టుపక్క ప్రాంతాలను, బ్యాంకు లాకర్లను వాటి పనితీరును ఆయా బ్యాంకుల మేనేజర్లు సిబ్బందిలతో కలిసి పరిశీలించాలని ఆదేశించారు. బ్యాంకుల భద్రత చర్యలపై మేనేజర్ అకౌంటెంట్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. ప్రతిరోజు బ్యాంకు మూసి వేసేముందు. లాకర్లు వాటి అలారమ్ సిస్టమ్ సరిగా పనిచేస్తున్నాయా లేదా. పటిష్టంగా ఉన్నాయా లేదా. బ్యాంకు నగదు లావాదేవీలు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల పర్యవేక్షణలో సరిచూసుకోవాలి. రుణగ్రస్తులు, తమ బ్యాంకుల్లో తనక పెట్టిన బంగారం నిల్వ లు పర్యవేక్షణ చేస్తూ సరిచూసుకోవాలన్నారు. ఏటీఎంల వద్ద సీసీ కెమెరాలు అన్ని దిక్కుల ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఏటీఎంలలో అలారమ్ సిస్టమ్ పనిచేస్తుందో లేదో ఎప్పటికప్పుడు తనిఖి చేసుకోవాలి. ఇటీవల నిర్మల్ పట్టణంలో ఒక వ్యక్తి ఏటీఎంలో దొంగతనానికి పాల్పడితే ఆ బ్యాంకు మేనేజర్ కి అలారమ్ రావటంతో వెంటనే తను డైల్ 100 కి కాల్ చేయటం వల్ల అట్టి దొంగతనానికి మా పెట్రోలింగ్ అధికారులు ఆపటమే కాకుండా దొంగని కూడా పట్టుకోవటం జరిగింది. బ్యాంకులలో సీసీ కెమెరాలు నిత్యం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ అనునిత్యం తమకు అందుబాటులో ఉండి భద్రత చర్యలను పర్యవేక్షిస్తుందని, బ్యాంకుల పరిధిలో ఏమైనా భద్రత సమస్యలు తలెత్తుతే పోలీసు శాఖ వారికి సమాచారం భద్రత చర్యలను కట్టుదిట్టం చేసుకోవాలని అన్నారు. మీ బ్యాంక్ పరిసర ప్రాంతాలలో నివసించే వారి పైన అనుమానాస్పదంగా ఉంటే మీ దగ్గరలోని పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. నిత్యం ప్రజారక్షనే ద్యేయంగా. ప్రజల ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తూ. తమ ప్రాణాలు పణంగా పెట్టి భద్రత కల్పించడమే నిర్మల్ పోలీసుల లక్ష్యమన్నారు. అనుమానస్పదంగా కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. చివరగా బ్యాంక్ లో ఎక్కువ మొత్తం లో నగదు డ్రా చేసి తీసుకువెళ్లే వారికి బ్యాంక్ అదికారులు భద్రత పరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పి తో పాటు అదనపు ఎస్పి ఉపేందర్ రెడ్డి, రాజేష్ మీన ఐపిఎస్ , జిల్లాలోని ఇన్స్పెక్టర్ లు, అర్.ఐ లు, ఎస్ఐ లు, అర్.ఎస్ఐ లు మరియు లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జిల్లాలోని అన్ని బ్యాంకుల అదికారులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు.సోమవారం రోజు మినీ మీటింగ్ హల్ లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించనున్నందున అందు కనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు .ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రతిబింబించేలా స్టాల్స్,శకటాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు.జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.జడ్పీ సీఈఓ శోభారాణి,భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామాంజులా రెడ్డి వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## హెచ్.ఎం తో కాళ్లు మొక్కించారని నిరసన



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 20: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ హై స్కూల్ హెచ్ఎం కంబలి రాములు తో అయ్యప్ప మాల ధారణ స్టూడెంట్స్ స్వాముల కాళ్లు మొక్కించడాన్ని ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఖండించింది.మండలంలోని నర్సింహుల గూడెం యుపిఎస్ ఎదుట సోమవారం ఈ మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్మా ట్లాడుతూ..డిసెంబర్ 21న, అయ్యప్ప మాల ధారణ స్టూడెంట్ ను సంబంధిత హెచ్ఎం కాలుతో తన్నాడనే నెపం తో సంబంధిత విద్యార్థితో పాటు ఇతర స్వాముల కాళ్లు మొక్కించడం అమానవీయ చర్య అన్నారు.బాధ్యులపై చర్య తీసు కోవాలని కోరారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు పద్మావతి,శ్రీనివాస్,సుకన్య , హరనాథ్,సయ్యద్,మమత, వీరేందర్ పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం



మందమర్రి టౌన్ జనవరి 20 (తెలంగాణ పత్రి)బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె,రవీందర్ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపాలిటి పరిధిలో ఫ్లెక్సీలు ప్రధాన కూడలిలో పెట్టడం వలన వాహనాదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున వాటిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ అంతేకాకుండా మున్సిపాలిటీ యాక్ట్ ప్రకారం ప్రకారం ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల మున్సిపాలిటీకి నిధులు రావడం జరుగుతుంది. ఇట్టి బోర్డుల ద్వారా మున్సిపాలిటీకి ఎంత మెరకు నిధులు జమ అయినవి అంతేకాకుండా చెరువునీ మినీ ట్యాంక్ బండ్ కోసం లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేయడం జరిగింది.కానీ ప్రజలకు ఆహ్లాదంగా ఉండకుండా ఆ ప్రాంతంలో ఫ్లెక్సీలు వెలిసినవి వాటిపై కూడా చర్యలు తీసుకోగలరని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు టి బీ జీకే ఎస్ యూనియన్ నాయకులు యూత్ విద్యార్థి సోషల్ నాయకులు పాల్గొన్నారు

## తొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష ప్యాడులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. (తెలంగాణ పత్రిక)జనవరి 20: తిరుమలగిరి మండలం: తొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమావారం రోజున ఆకస్మిక తనిఖీ చేసిన గౌ. శ్రీ. మందుల సామేలు మాట్లాడుతూ పదవ తరగతిలోని విద్యార్థి, విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించలని సూచించి వారికి పరీక్ష ప్యాడు లు పంపిణీ చేశారు.తిరుమలగిరిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి విద్యార్థులందరూ చేరాలని కోరుతూ. 30 సంవత్సరాల తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పడిందన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులందరూ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. తొండ గ్రామంలో 300 కోట్ల రూపాయల తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం ప్రమాదాలు కాపాడుదాం

### - ముస్తాబాద్ ఎస్ ఐ సిహెచ్ గణేష్




ముస్తాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక )ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎస్ ఐ సిహెచ్ గణేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ బొమ్మ నుండి ప్రధాన రహదారి లో రాజీవ్ గాంధీ బొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహించారుఈ ర్యాలీ సందర్భంగా ఎస్ ఐ సిహెచ్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కలిగించినట్లయితే వారి తల్లిదండ్రుల తోపాటు రాబోవు రోజులలో రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటారని భద్రతలోని కొన్ని విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని కొన్ని సూచనలు చేశారు అందులో తలకు రక్షణ కవచం హెల్మెట్ అని చెప్పారు ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు తల భాగం కు దెబ్బలు తగిలి మృతి చెందిన సంఘటన నిత్యము జరుగుతుంది అని తెలిపారు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి హెల్మెట్ ధరించాలి వాహన సంబంధించిన అన్ని కాగితాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని మైనర్ పిల్లలకు డ్రైవింగ్ ఇవ్వరాదు.

# సంపాదకీయం

## డాలర్ ఎందుకు బలపడుతోంది?

%డాలర్‌తో పోల్చితే రూపాయి విలువ పడిపోతోందన్న కథనాలు ఇటీవల వార్తాపత్రికల్లో ఎక్కువగా వస్తున్నాయి. ఒక నెల రోజుల క్రితం, నవంబర్ 27 నాటికి డాలర్ విలువ రూ.84.559గా ఉండేది. డిసెంబర్ 29 కల్లా అది రూ.85.5కి పెరిగింది. రూపాయి మారకపు విలువ పడిపోకుండా అరికట్టడానికి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విదేశీ మారకపు నిల్వల నుండి డాలర్లను అదనంగా మార్కెట్లోకి విడుదల చేసింది. నవంబర్ 22 నాటికి 657.89 డాలర్ల విదేశీ మారకపు నిల్వలు ఉంటే అది డిసెంబర్ 20 నాటికి 644.39 డాలర్ల కి తగ్గింది. అయినా, రూపాయి విలువ తగ్గిపోవడం ఆగలేదు. రిజర్వు బ్యాంకు గనుక తన డాలరు నిల్వలను అదనంగా మార్కెట్లోకి విడుదల చేయకపోయి వుంటే రూపాయి విలువ ఇంకా తగ్గిపోయి వుండేది. మన దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ కొనసాగిన కాలంలో రూపాయి-డాలర్ మారకపు విలువ స్థిరంగా ఉండేది. ప్రభుత్వం రూపాయి విలువను తగ్గించినప్పుడు మాత్రమే ఆ మారకపు రేటులో మార్పు జరిగేది. ఆ విధంగా స్థిరంగా మారకపు రేటును కొనసాగించగలడానికి కారణం ప్రభుత్వ నియంత్రణలో విదేశీ మారకపు నిల్వలు ఉండేవి. ఆ విధమైన నియంత్రణ లేకుండా పోయిన తర్వాత (నయా ఉదారవాద విధానాలు అమలు కావడం మొదలైన తర్వాత) రూపాయి విలువ దిగజారిపోవడం అనేది మొదలై కొనసాగుతూనే వుంది. 1991లో డాలర్ విలువ రూ.22.74గా ఉండేది. 2014లో మోడీ అధికారం చేపట్టే నాటికి అది రూ.62.33 అయింది. ఇప్పుడు అది రూ.85.5 దాటిపోయింది. అమెరికాలో కన్నా భారతదేశంలో ద్రవ్యోల్బణం రేటు ఎక్కువగా ఉన్నందువలన జరుగుతున్న పరిణామం కాదిది. అక్కడికన్నా ఇక్కడ ద్రవ్యోల్బణం కొంత ఎక్కువ ఉన్నమాట వాస్తవమే కాని, రూపాయి విలువ పతనానికి అది ప్రాథమిక కారణం కాదు. నిజానికి రూపాయి మారకపు రేటు పడిపోవడం వలన మన దేశంలో ద్రవ్యోల్బణం రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉంది. ముడిచమురు తదితర దిగుమతుల ధరలు రూపాయి విలువ పడిపోతున్న కారణంగా పెరిగిపోతున్నాయి. దాని ఫలితంగా అనేక సరుకుల ధరలు పెరుగుతున్నాయి. అది అధిక ద్రవ్యోల్బణానికి దారి తీస్తోంది. రూపాయి విలువ పడిపోవడానికి ప్రాథమిక కారణం ఏదైనప్పటికీ, దాని ఫలితంగా ద్రవ్యోల్బణం పెరగడం గనుక మొదలైతే, అది తిరిగి రూపాయి విలువను మరింత తగ్గించడానికి దారి తీస్తుంది. స్పెక్యులేటర్లు రూపాయి విలువ పడిపోతుందన్న అంచనాతో డాలర్లను ఎక్కువగా కొనుగోలు చేస్తారు గనుక అది రూపాయి విలువను దెబ్బ తీస్తుంది. ఇలా రూపాయి మారకపు విలువ పడిపోవడం, ద్రవ్యోల్బణం పెరిగిపోవడం అనే విష వలయం నడుస్తూ వుంటుంది. ఈ విధంగా డాలర్‌తో పోల్చితే తమ దేశ కరెన్సీ విలువ పడిపోవడం అనే ధోరణి కేవలం మన రూపాయికే పరిమితం అయి లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటిలోనూ కనిపించే ధోరణి ఇది. అందుకే రూపాయి మారకపు రేటు పడిపోకుండా ఒక స్థిరమైన స్థాయి దగ్గర నిలబెట్టేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని, అందుకోసం విదేశీ మారకపు నిల్వల మీద, పెట్టుబడుల రాకపోకల మీద ప్రభుత్వ నియంత్రణ ఉంటేనే ఇది సాధ్యపడుతుందని చెప్తున్నాం. ఈ విధంగా చేయడం ప్రభుత్వ నియంత్రణ ఉన్న కాలంలో, అంటే%‰%నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టక పూర్వం సాధ్యపడింది. రూపాయి మారకపు రేటు పడిపోవడం అనేది ఒక్కోసారి వేగంగాను, ఒక్కోసారి కాస్త నెమ్మదిగాను జరుగుతూ వుంటుంది. ఇలా గత కొద్ది వారాలలో రూపాయి విలువ హఠాత్తుగా పడిపోవడం అనేది ఎందుకు జరుగుతోంది? మన దేశపు ద్రవ్యోల్బణ రేటు అమెరికాలో కన్నా ఎక్కువగా ఉండడమే కారణమని, మన విదేశీ లోటు (ఎగుమతుల విలువ కన్నా దిగుమతుల విలువ పెరిగిపోవడం) పెరిగిపోవడమే కారణ మని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కాని ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల కరెన్సీలతో పోల్చితే డాలర్ విలువ ఎందుకు బలపడుతోంది అన్న అంశం మీద ఎవరూ దృష్టి పెట్టడం లేదు. నిజానికి ఇప్పుడు డాలర్ విలువ ఉన్నంత బలంగా గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ లేదు. డాలర్ బలాన్ని సూచించే బ్లూంబెర్గ్ డాలర్ స్పాట్ ఇండెక్స్ ఈ ఏడాది ఏకంగా 7 శాతం పెరిగింది. 2015 తర్వాత డాలర్ విలువ అత్యధికంగా పెరిగింది ఈ సంవత్సరంలోనే. మామూలుగా చూస్తే ఇలా డాలర్ బలపడడం అనేది అంతుపట్టని వ్యవహారంలా కనిపిస్తుంది. ఎందుకంటే ట్రంప్ తాను అధికారం చేపట్టగానే దిగుమతుల మీద ఏ విధంగా సుంకాలను పెంచబోతున్నాడో ఇప్పటికే ప్రకటించాడు. ఇంకోపక్క ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, డబ్ల్యుటివో వంటి వివిధ అంతర్జాతీయ సంస్థలు స్వేచ్ఛా వ్యాపారం గొప్పదనాన్ని శ్లాఘిస్తూ సుంకాలను పెంచడం వంటి చర్యలు ఏ విధంగా తిరోగమన స్వభావాన్ని సూచిస్తాయో చెప్తూ తమ ప్రవచనాలను కొనసాగిస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ వ్యవస్థలో అన్నింటినీ మార్కెట్టే నిర్ణయిస్తుంది అన్నప్పుడు, దానిని నియంత్రించే చర్యలను ట్రంప్ చేపట్టబోతున్నప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థ పట్ల రానున్న కాలంలో మార్కెట్ ప్రతికూలంగా స్పందించే అవకాశం ఎక్కువగా ఉండాలి కదా? అప్పుడు ఆ దేశం నుండి పెట్టుబడులు బైటకు తరలిపోయే అవకాశాలు ఎక్కువగా పెరగాలి. అప్పుడు డాలర్ విలువ తగ్గాలి. కాని దానికి పూర్తి విరుద్ధంగా డాలర్ విలువ పెరగడాన్ని మనం చూస్తున్నాం. అంతే కాక డాలర్ విలువ పెరగడానికి ఒక కారణం దిగుమతుల మీద అధిక సుంకాలను విధించే విధానాన్ని ప్రకటించడమే అని కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ వ్యవహారం చూస్తే అంతుబట్టనట్టు కనిపిస్తోంది. దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? స్వేచ్ఛా మార్కెట్ విశిష్టత గురించి నిత్యం వినపడే ప్రవచనాలన్నీ కేవలం మూడో ప్రపంచ దేశాల రాజకీయ నాయకుల తలల్లోకి ఎక్కించడానికేనని, అమాయక చక్రవర్తులను బుట్టలో వేయడానికేనని, నిజానికి మార్కెట్ శక్తులు ఈ ప్రవచనాలను పెద్దగా పట్టించుకోవు అని గ్రహిస్తే అసలు విషయం మనకు బోధపడుతుంది. అమెరికా తన దేశంలోకి వచ్చే దిగుమతుల మీద అధిక సుంకాలను విధిస్తే ఆ విధంగా దిగుమతయ్యే విదేశీ సరుకుల రేట్లు పెరుగుతాయి. అప్పుడు దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ పెరుగుతుంది. అది అదనపు ఉపాధి కల్పనకు దారి తీస్తుంది. దేశీయంగానే ఉత్పత్తి చేయగల సరుకులను విదేశాల నుండి దిగుమతి కాకుండా అధిక సుంకాల ద్వారా నిరోధించడం వలన అమెరికాలో ఉపాధి పెరుగుతుంది. ఇందువలన ఇతర దేశాలు నష్టపోతాయి. పైగా అమెరికా విదేశీ వ్యాపార లోటు కూడా తగ్గుతుంది. ఆ విధంగా అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను, ఉత్పత్తిని, వ్యాపార లోటు పరిస్థితిని- అన్నింటినీ పెంచుకోగలుగుతుంది. అంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది. ఈ అంచనా మదుపరుల్లో డాలరు మీద విశ్వాసాన్ని మరింత పెంచుతుంది. దాంతో డాలర్ విలువ మరింత పెరుగుతుంది. దాంతో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీల విలువలు తగ్గిపోతాయి.

## మట్టె రవీందర్ కు సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు

### అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

### ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




మందమర్రి టౌన్ జనవరి 20 (తెలంగాణ పత్రిక) మందమర్రికి చెందిన మట్టె రవీందర్ కు సావిత్రిబాయి జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు లభించింది. ఆయన రాసిన "ధీశాలి సావిత్రిబాయి' అనే కవిత ఈ పురస్కారానికి ఎంపికైంది. అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతి మెయిన్ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు ప్రదానోత్సవం చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 194వ జయంతి, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఐదవ వార్షికోత్సవ సందర్భంగా జాతీయ స్థాయి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. తమ సొంత వాళ్లకు ఏం చేసామనేది కాకుండా సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండడం ఎంతో హర్షణీయమని శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. కవులు, కళాకారులు, రచయితలను గుర్తించి సన్మానించడం అనేది కేవలం స్వచ్ఛంద సంస్థలకే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఆర్గనైజేషన్ వ్యవస్థాపకరాలు సరోజనమ్మ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని సామాజిక సేవ దృక్పథం కలిగిన వారితో పాటు రచయితలు, కవులు, కళాకారులను ఘనంగా సత్కరిస్తున్నామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా వందలాది మంది అనాధలను సంస్థ ఆధ్వర్యంలో పోషిస్తున్నట్లు ఆమె వివరించారు. రవీంద్ర భారతి మెయిన్ హాల్ లో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ సినీ హీరోయిన్ జ్యోతి స్వరూప్, సీనియర్ జర్నలిస్ట్ గుర్రపు విజయ్ కుమార్, సామాజిక సేవకులు డాక్టర్ అరికెపూడి రఘు, జి.రవి ప్రకాష్, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు షరీఫ్, యాంకర్ రజిని లిజ్జు, ఉద్యమకారులు, కళాకారులు, సాహితీవేత్తలు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిద్దామంటూ నినాదాలు చేశారు.

## మా రెడ్డి వెంకట్ నరసయ్య పెద్దకర్మకు హాజరైన షారుఖ్ అర్ఫాత్!!



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 20):-పార్లమెంట్ మాజీ మంత్రివర్యులు నామా నాగేశ్వరరావు మేనమామ మా రెడ్డి వెంకట్ నర్సయ్య పెద్దకర్మకు షారుఖ్ అర్ఫాత్ హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మా రెడ్డి వెంకట్ నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

## కొత్త ట్రాన్స్ ఫారం కోసం సెస్ ప్రజావాణిలో వినతి పత్రం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల సెస్ కార్యాలయంలో సోమవారం రోజున ప్రజా వాణి కార్యక్రమాన్ని ఏఈ రిషిక డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో లింగన్నపేట గ్రామానికి చెందిన ప్రజలు కొత్త ట్రాన్స్ ఫారం అందించాలని పాత ట్రాన్స్ ఫారం కి అధిక భారం పడడం వలన ఇబ్బంది కలుగుతుందని కావున తక్షణమే స్పందించి కొత్తది బిగించి వెంటనే మా సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో వినతి పత్రం అందించారు దీనికి సానుకూలంగా స్పందించిన ఏఈ రిషిక డైరెక్టర్ నారాయణరావు త్వరలోనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు

## మంత్రి ఉత్తమ్ అభివృద్ధి పనుల ఛాయాచిత్ర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 20: తెలంగాణ రాష్ట్ర మంత్రి కెప్టెన్ శ్రీ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాది కాలంలోనే హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని వెయ్యి కోట్ల పైచిలుకు నిధుల అభివృద్ధి పనులతో అభివృద్ధి చేస్తు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఉత్తమ్ కుమార్ రెడ్డి పద్మావతి వార్లకి సంబంధించిన అభివృద్ధి పనుల ఛాయా చిత్రములతో మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల చిత్రములతో కాలమాన పట్టికను ఉస్మానియా జే ఏ సి నాయకులు టి పీసీసీ జాయింట్ సెక్రెటరీ చామకూరి శ్రీధర్ ఏర్పాటు చేయగా కాలమాన పట్టికను మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించిన అనంతరం స్థానిక నాయకులు హుజూర్ నగర్ పట్టణములో ఆవిష్కరించడం జరిగినది.కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యారగని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ రావు, మంజు నాయక్, దొంగరి వెంకటేశ్వర్లు, గల్లా వెంకటేశ్వర్లు, కారంగుల వెంకటేశ్వర్లు, ఆదేర్ల శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు మహేష్, కొల్లపూడి యోహాన్, కోడి ఉపేందర్, సుదర్శన్, బెల్లంకొండ గురవయ్య, భాస్కర్ నాయక్, చిరంజీవి, గణేష్, రాము మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే అక్షర సైనికులు విలేకరులు తాసిల్దార్ రమేష్



కొడిమ్యాల జనవరి 20. తెలంగాణ పత్రిక..: కొడిమ్యాల పట్టణ కేంద్రం లో సోమవారం రోజున తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.తాహ సిల్దార్ రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసేటివి పత్రికలు.తెలంగాణ పత్రిక పాఠకు లకు యాజమాన్యానికి ఇబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణపత్రిక కొడిమ్యాల రిపోర్టర్ చెన్న దేవేందర్ మార్గం అశోక్. తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కామిని శ్రీనివాస్. జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్. పాత్రికేయులు టి యు డబ్ల్యు జే ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపల్లి జలంధర్,కంచర్ల గంగా చారి, కొండూరి ప్రవీణ్ కుమార్,కట్టే కోల రాజేంద్రప్రసాద్,బల్ల చిన్న అంజయ్య అంకం మహేందర్ పాల్గొన్నారు

## ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్‌కు గోదావరి జలాలను విడుదల

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం



గంగాధర మండలం తెలంగాణ పత్రిక జనవరి 20: గంగాధర మండలం లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమం నిర్వహించి, నాయకులు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులు సాగు చేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందజేస్తున్న ఘనత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు దక్కుతుందన్నారు. గంగాధర గడ్డపై గోదారమ్మను పరవాళ్ళు తొక్కించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అపర భగీరథుడిగా మారాడని కొనియాడారు. గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో 10 ఏండ్లలో ఒక్కసారి కూడా జనవరి మాసంలో నీటిని విడుదల చేయలేదని గుర్తు చేశారు.పంటలు ఎండిపోతున్నాయి సాగునీరు విడుదల చేయించాలని రైతుల కోరితే రాళ్ల వాన పడి పంటలు ఎండిపోయాయి అనుకోవాలని రైతులను అవమానపరిచిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీ నాయకులదని గుర్తు చేశారు.నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ తోట కరుణాకర్, మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, బూరుగు గంగన్న, వొడ్నాల యగ్నేష్ రాచమల్ల భాస్కర్, గంగాధర సుదర్శన్, నాగేందర్, పడాల రాజయ్య, తాళ్ల శ్రీనివాస్, నగేష్, గుజ్జుల బాపురెడ్డి, నరస గౌడ్, అట్ల రాజిరెడ్డి, బత్తిని సత్తయ్య, మోహన్ రెడ్డి, జారతి సత్తయ్య,రాజేశం, మ్యాక వినోద్, ఆది పెల్లి శ్రీనివాస్, కరీం, సంపత్, కుమారస్వామి, ముచ్చె శంకర్, పల్నాటి శంకర్, మధు, కర్ణాకర్, రైతులు పాల్గొన్నారు

## ఉచిత హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 20:ఉచిత మెడికల్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ నేరేడు చర్ల మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య అన్నారు బుధవారం హుజూర్ నగర్ లోని టౌన్ హాల్ జరగనున్న హెల్త్ క్యాంపుపత్రికను సోమవారం ఆవిష్కరించడం జరిగిందిహుజూర్ నగర్ నియోజకవర్గ చేయూత పాస్టర్ ఫెలోషిఫ్ అధ్యక్షులు సతీష్ చైర్మన్ టి కృపా దానం గౌరవ అధ్యక్షులు కె జె ఉదయ్ బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ అర్ పిలిఫ్ఫ్ కొర్టినేటర్ కె ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ అపోలో ఆస్పత్రి వైద్యులు గుండె కిడ్నీ ఎముకల డాక్టర్ లు ఈ క్యాంపు లో ఉచితంగా పరిక్ష లు చేసి వైద్యం అందిస్తారు అని తెలిపారు ఈ అవకాశాన్ని అందురు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వంట కార్మికుల సమస్యలు పట్టించుకోరా

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి

కమలాపూర్ తెలంగాణ పత్రిక(జనవరి 20) హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక ఎం ఈ ఓ కు వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర పిలుపులో భాగంగా కార్మికులకు సరైన సమయంలో జీతాలు రాకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన బిల్లులు సరిగా ఇవ్వకపోవడంతో కార్మికులు అవస్థలు పడుతున్న కూడా విద్యార్థులకు కోడిగుడ్లు వారానికి మూడుసార్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారని మార్కెట్లో కోడిగుడ్డు ధర ఎనిమిది రూపాయలకు ఉండగా ప్రభుత్వం మాత్రం కోడిగుడ్డు ధర 5 రూపాయల చొప్పున కట్టిస్తుందని, అందువల్ల వంటకార్మికులపై అదనంగా మూడు రూపాయల భారం పడుతుందని, అందుకే విద్యార్థులకు కోడిగుడ్లు వడ్డించలేకపోతున్నామని, తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలోని మండలాల ఎం ఈ ఓ లకు మా సమస్యలు విన్నవించుకుంటున్నామని కార్మికులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనీఫోస్టులో పెట్టిన విధంగా పదివేల గౌరవ వేతనం ప్రతి నెల 5వ తేదీ లోపల బిల్లులు మరియు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వంట కార్మికులకు ప్రమాదాలు జరిగినచో బాధ్యత వహించి వైద్య సహాయం చేయడంతో పాటు కార్మికులకు ఇన్సూరెన్స్ చేయాలని ప్రభుత్వానికి తెలియజేస్తూ తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరడమైనది.




## స్విమ్మింగ్ పూల్ లో ఈత పోటీలు

### శ్రీ దుర్గ స్విమ్మింగ్ పూల్

ముస్తాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ దుర్గ స్విమ్మింగ్ పూల్ లో సోమవారం రోజున 17 వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం ఆధ్వర్యంలో... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.(ఎస్ డి ఆర్ ఎఫ్ ) రాష్ట్రంలో ఆపత్తు నివారణ చర్యల్లో భాగంగా నిర్వహించే సహాయక కార్యక్రమాలలో పాల్గొనబోయే బెటాలియన్ పోలీసులకి ఈత పోటీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సంభవించే విపత్తు నివారణ చర్యలలో వీరంతా పాల్గొనడానికి ముందస్తుగా తర్ఫీదు ఇప్పించామని బెటాలియన్ కమాండెంట్ గంగారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్,రమేష్ లు ఎస్ఐ నరేష్,సంతోష్,శ్రీధర్ లతో పాటు దాదాపుగా 150 మంది బెటాలియన్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్లకు బారులు తీరిన జనం

## - మార్పులు చేర్పుల వివరాలు నమోదు చేయక పోవడంతో అవస్థలు పడుతున్న ప్రజలు- ఆర్డీవో కు వినతి పత్రాన్ని అందించిన డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ -





తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 20: ప్రజల ప్రధాన ఆధార్ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు పడుతున్న ఇబ్బందులను బాధలను హుజూర్నగర్ ఆర్డిఓ తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ వారికి వివరించి వినతి పత్రం అందించిన డిసిసి మాజీ ఉ పాధ్యక్షు లు షేక్ మన్సూర్ అలీ. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి షేక్ మన్సూర్ అలీ అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలకు ఆధార్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందించడానికి చర్యలు చేపట్టడంతో గతంలో ఆధార్ కార్డులో నమోదు చేసుకున్నప్పుడు ఆధార్ సెంటర్ల నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరించి నిరక్షరాస్యులు పేద ప్రజల వివరాలను చాలావరకు తప్పులుగా నమోదు చేసి ఉండటం వలన అట్టి పేదవారు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలు పొందలేక అనర్హులుగా మిగిలిపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆధార్ కార్డులో నమోదైన తప్పులను వివరాలను సరి చేసుకొని సక్రమమైన వివరాలను నమోదు చేసుకోవాలని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఉపాధి పథకాలను పొందాలని కోరడంతో హుజూర్ నగర్ నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలు పేదలు మహిళలు వృద్ధులు వికలాంగులు తమ పనులు మానుకొని ఆధార్ సెంటర్ల చుట్టూ సంబంధిత ఆధారాల ప్రతులతో తిరుగుతున్నప్పటికీ ఆధార్ సెంటర్ల నిర్వహకులు కేవలం ఆధార్ కార్డు అప్డేట్ మాత్రమే చేస్తున్నారు. ఆధార్ లో నమోదైన తప్పులను సరి చేయడం లేదు. ఆధార్ సెంటర్ల నిర్వాహకులను అడిగితే మాకు తప్పులను సరిచేసి అప్డేట్ చేసే ఆప్షన్ లను కేంద్ర ఆధార్ యు ఐ డి ఎ ఐ అధికారులు ఇవ్వలేదని కేవలం ఆధార్ కార్డులను మాత్రమే అప్డేట్ చేస్తున్నామని చెబుతున్నారు. ఆధార్ సెంటర్ ల నిర్వహకులు ఆధార్ లోని తప్పులను సరి చేయకపోవడంతో వివిధ ప్రాంతాలలోని ఆధార్ సెంటర్ల చుట్టూ ప్రజలు ప్రతిరోజు తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వ పథకాలకు లబ్ధి పొందలేకపోతున్న విషయం హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు వారిని హుజూర్ నగర్ తహసిల్దార్ నాగార్జున రెడ్డిని హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి గార్లకు జనవరి 20 సోమవారం మధ్యాహ్నం హుజూర్నగర్ తహసిల్దార్ కార్యాలయంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ కలిసి వివరంగా ప్రజల ప్రధాన సమస్యను తెలియజేసి నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు బాధలు కలగ కుండా ప్రభుత్వపరంగా ప్రభుత్వ అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరి వినతి పత్రం అందించారు.

# నల్ల బ్యాడ్జీలతో దాట్ల పాఠశాలలో నిరసన



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై ముకుమ్మడిగా దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపుమేరకు ఈరోజు మండలంలో జెడ్పిహెచ్ఎస్ మరియు ప్రాథమిక పాఠశాల దాట్ల లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.టి పి టి ఎఫ్ జిల్లా కార్య దర్శి టి. రవీందర్ మరియు టిపిటిఎఫ్ మండల కార్యదర్శి చింతల సురేష్ గారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రధానోపాధ్యాయు లు రాములు పై దాడి చేయడం అమానుష చర్య అని, విద్యార్థి మరియు ఇతరుల కాళ్లు మొక్కించడం అత్యంత దుర్మార్గమని, ఈ సంఘటనలో పాల్గొన్న వ్యక్తులందరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అలాగే పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని, పాఠశాలలను కుల, మత,వర్గ రహిత కేంద్రాలుగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు .మండల టిపీ టీ ఎఫ్ ఉపాధ్యక్షులు కొంపెల్లి రామయ్య, ఇంచార్జి హెచ్ ఎం విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, సాయి కుమార్,రోషిణి,యాకస్వామి, రిచిత తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలు ఘనంగా

# నిర్వహించాలి:అదనపు కలెక్టర్ లత



తెలంగాణ పత్రిక జనవరి 20:జగిత్యాల జిల్లా ప్రతినిధి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ లత సన్నాహక సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ లత మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటు లో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావ్, జగిత్యాల ఆర్,డి,వో మధు సూదన్, డి,ఆర్,డి,వో రఘు వరణ్, ఏ,వో హన్మంత రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణలో

# అందరూ భాగస్వాములు కావాలి

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్ - స్కూల్ బస్ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను పాటించాలి-డీటీఓ శ్రీనివాస్




తెలంగాణ పత్రిక జనవరి 20 :జగిత్యాల జిల్లా ప్రతినిధి:రోడ్డు ప్రమాదల నివారణలో అందరూ భాగస్వాములు కావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలన్నారు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయ న్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లలని స్కూల్కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలనీ , పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని తెలిపారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని డీటీఓ శ్రీనివాస్ తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పి రఘు చంధర్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు,పోలీస్ సిబ్బంది , స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో

# మండల వ్యాప్తంగా గ్రామసభలు



నార్సింగి జనవరి 20 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం లో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న నాలుగు నూతన పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే 100 శాతం పూర్తయ్యిందని ఎంపిడిఓ ఆనంద్ తెలిపారు.మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కొరకు 4311 దరఖాస్తులు రాగా వంద శాతం సర్వే పూర్తి చేశామని,రేషన్ కార్డుల కోసం మొత్తం 1190 దరఖాస్తులలో 876 మార్పులు, కూర్పుల కోసం,నూతన కార్డుల కోసం 317 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.రైతు భరోసా కోసం 756 అర్హులను తేల్చమని తెలిపారు. ఆనంద్ సోమవారం ఒక ప్రకటనలో మండల వ్యాప్తంగా నిర్వహించబోయే గ్రామ సభల షెడ్యూల్ ను విడుదల చేసారు. 21 న పెద్ద తాండా,శంకాపూర్ తాండా, భీంరావు పల్లి లో, 22న వల్లూరు,నర్సంపల్లి, శేరిపల్లి లో,నార్సింగి, శంకాపూర్,జాప్తి శివునూరు లలో 23 న గ్రామ సభలకు నిర్వహిస్తామని తెలిపారు. మండలంలోని గ్రామాలలో తెలిపిన తేదీల ప్రకారం ప్రత్యేక ఆఫీసర్ల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సమక్షంలో గ్రామ సభలు నిర్వహించి, రైతులు, ప్రజల చేత ఆమోదించబడిన వారిని పథకా లకు అర్హులుగా ఎన్నుకుంటామని అన్నారు. అలా ప్రజల సమక్షంలో పారద ర్శకంగా ఎన్నుకున్న లబ్ధిదారుల జాబితాను ఆన్లైన్ లో పొందుపరిచి పై అధికారులకు అందజేస్తామని వివరించారు.

# ఎవరూ అధైర్యపడొద్దు- న్యాయంగా అందరికీ పథకాలు అందుతాయి


## రేషన్ కార్డ్ రాలేనట్లైతే మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు-ఈ ప్రక్రియ ప్రతినెలా కొనసాగుతుంది-నారాయణ రావు పాటిల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 20:- కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాల విషయంలో నియోజకవర్గ ప్రజల తోపాటు బైంసా పట్టణ ప్రజల సైతం ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పాటిల్ సోమవారం ఓ వీడియో ద్వారా మీడియాకి సమాచారాన్ని అందించారు. అందులో భాగంగా ఈనెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. అందుకు అధికారులు ఇంటి వద్దకే వచ్చి సేకరించిన వివరాలను గ్రామ సభల్లో ప్రస్తావించడం వల్ల అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డు ల జారీ ప్రక్రియ అర్హులకు తప్పకుండా అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం పట్టణాలలో ఒక్కరోజు వార్డుల వారీగా అభిప్రాయ సేకరణ చేసి అర్హులకు రేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. గత ప్రభుత్వం 12 నెలలో రాష్ట్ర ప్రజలను ఆదుకోవడంలో విఫలమైనందున కాంగ్రెస్ పార్టీ ప్రతి పథకాన్ని ప్రజల చెంతకు సంతోషంగా చేర్చేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అందుకే గ్రామస్థాయిలో మరియు పట్టణ స్థాయిలో ఎంపీడీవో దగ్గర నుండి గ్రామ సెక్రటరీ వరకు పట్టణాల్లో సంబంధిత అధికారులు సైతం అందుబాటులో ఉండి అర్హుల లిస్ట్ తయారుచేసి పంపే ప్రయత్నం చేస్తారని తెలిపారు. ఇలా పలు పథకాలకు సంబంధించిన విషయాలలో ప్రతినెల గ్రామసభలు ఏర్పాటు చేసుకొని పథకాలకు సంబంధించిన వాటి కోసం దరఖాస్తు ప్రక్రియ జరుగుతూనే ఉంటుందని అందుకు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని నారాయణరావు పాటిల్ తెలిపారు.

# శంషాబాద్ మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 20 తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండిఏ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థా పనలు చేశారు,రూ.5 కోట్ల తో నిర్మించనున్న 50 పడకల ఆస్పత్రి భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు,రూ.2 కోట్ల 95 లక్షలతో నిర్మిం చనున్న అవుట్ డోర్ స్టేడియం పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాల లో శంషాబాద్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అవి పూర్తయి కొన్ని కొనసాగుత న్నాయని, రానున్న రోజుల్లో కూడా స్థానిక ఎన్నికల్లో విజయ దుందిబి మోగించి శంషాబాద్ మున్సిపా లిటీని సర్వతో ముఖ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్పర్సన్, సుష్మ మహేందర్ రెడ్డి . వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ , మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు , మున్సిపల్ డి ఇ సాజిద్ , మున్సిపల్ ఏఈ నరేష్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు పార్టీ నాయకులు కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి -ప్రజావాణికి (87) ఫిర్యాదులు

ఇబ్రహీంపట్నం జనవరి 20 (తెలంగాణ పత్రిక):-ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా పరిష్కరించాలి అని జిల్లా కలెక్టర్ సి.నారాయ ణ రెడ్డి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (87) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-% 38,ప్రజాపాలన దరఖాస్తులు10,పిడి హౌసింగ్-9,మొత్తం 87 దరఖాస్తులు అందాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి కలెక్టర్ మాట్లా డుతూ ఈ నెల 21 నుండి నిర్వహించే గ్రామసభల గురించి మున్సి పాలిటీల వార్డుల్లో,గ్రామ పంచాయతీలలో ముందుగా ప్రజలకు తెలిసే విధంగా టామ్ టామ్ వేయించాలని సూచించారు.



# రాయికోడ్ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి



- రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్స్ టెక్నాలజీ శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ
- అభివృద్ధి నిరంతర ప్రక్రియ. అభివృద్ధి చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులది.
- 6 గ్యారంటీల్లో భాగంగా జనవరి 26 నుండి నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలు.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు కోసం కృషి.
- పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు.
- అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం.
- రాయికోడ్ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి







తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 20) ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం గత పది సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం రాయికోడ్ మండల కేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నూతన ఆలయ కమిటీ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ వైస్ చైర్మన్ గోవ్వ భీమన్న సభ్యులు గా పి బసవంతరావు ఉప్పరి విటల్ బేకర్ కృష్ణవేణి బి నర్సయ్య జొన్నాడ దత్త రెడ్డిలు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలం దేళ చర్యలు చేపట్టిందన్నారు ఆరోగ్యంలో భాగంగా రైతు భరోసా సంవత్సరానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఈ నెల 26 నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు ఇల్లు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ రాజకీయాల కతీతంగా ఇందిర మైండ్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. రాయికోడ్ ఆలయ అభివృద్ధి కోసం గతంలో విశేష కృషి చేసినట్లు తెలిపారు ఆలయ అభివృద్ధి కోసం పాలకవర్గంతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయున్నట్లు మంత్రి తెలిపారు. రాయికోడు, కప్పాడ్ చౌరస్తా రోడ్డు 20 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టా లని అధికారులను ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. రాయికోడ్ లో ప్రభుత్వ ఐటిఐ ఏర్పాటుకు కృషి చేయునట్లు మంత్రి తెలిపారులోని రెసిడెన్షియల్ పాఠశాల మోడల్ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేయునట్లు మంత్రి తెలిపారు. తన కార్యకర్తలు సర్పంచ్లు, ఎంపీపీలుగా, జెడ్పిటిసిలుగా ఎదగ దానికి అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి కార్యకర్తలకు సూచించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, ప్రాంత అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పని చేస్తే ప్రాంతం అని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆలయ అభి వృద్ధితో పాటు రాయకోడ్ మండల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయునట్లు మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య,మండల ప్రత్యేక అధికారి/ జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో శివ రుద్రయ్య, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



మందమర్రి జనవరి 20 (తెలంగాణ పత్రిక):మందమరి మున్సిపాలిటీ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సోమవారం మందమర్రి పాత బస్టాండ్ నుండి ర్యాలీ గా మున్సిపల్ కార్యాలయం వరకు వెళ్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి మున్సిపాలిటీ సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికలు జరిగేంతవరకు పోరాటం కొనసాగిస్తామని, ఎన్నికలె లక్ష్యంగా ఎన్ని ఆటు పోట్లు ఎదురైన మందమర్రి మున్సిపాలిటీ ఎలక్షన్లు జరిగేంతవరకు విశ్రమించబోమని, ఇల్లందు పినపాక, పాల్వంచ ఆసిఫాబాద్ లాగా గెజిట్ ద్వారా ఎన్నికలు నిర్వహించారొ మందమర్రి మున్సిపల్ ఎన్నికలు కూడా ఆ విధంగా జరిగేలా కేంద్రం జోక్యం చేసుకోవాలని ఎలక్షన్లు జరుగుతే పట్టణ అభివృద్ధికి జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అందుగుల శ్రీనివాస్, సప్పిడి నరేష్, రవి సాగర్, జె. రవీందర్, మేడిపల్లి సంపత్, సూరిబాబు, అబ్బాస్, ఓ. రాజశేఖర్, కనకం రవి, ఒద్దం సాగర్, ముల్కాల రాజేంద్రప్రసాద్, మాయ రమేష్, వెంకన్న, జనార్ధన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణ సీఐ చేతుల మీదుగా తెలంగాణ పత్రిక క్యాలండర్ ఆవిష్కరణ




హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లో సోమవారం జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి సమక్షంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వరగంటి రవి మాట్లాడుతూ సమాజంలో ఏలాంటి సమస్య అయిన ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ పత్రిక నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు తోటి పాత్రికేయులు పాల్గొనడం జరిగింది.

## గ్రామసభలలో మండల ప్రజలందరూ పాల్గొనాలి :ఎంపీడీవో బాణాల శ్రీనివాస్

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 20:నేటి నుండి మండలంలో ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల గురించి గ్రామ సభలు నిర్వహిం చుచున్నందున మండల ప్రజలందరూ గ్రామసభలలో పాల్గొనాలని ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ సోమవారం పత్రిక విలేకరులకు తెలియజేశారు.



## ఏకాగ్రతే ఉన్నత విద్యాభ్యాసానికి దోహదం

## స్పీకర్ సాయిబాబు విద్యార్థులకు మోటివేషన్ తరగతులు



గంగాధర మండలం తెలంగాణ పత్రిక జనవరి 20 : గర్శకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో సోమవారం విద్యార్థులకు స్పీకర్ సాయిబాబు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాభ్యాసం చేసే విద్యార్థులు మొబైల్ ఫోన్ కు అడిక్టు కావడం వల్ల మంచి కన్న చెడు వ్యాపకాలే పెరుగుతాయని అన్నారు. స్మార్ట్ ఫోన్లు వినియోగించే విద్యార్థుల మంచిని స్వీకరించి చెడును చూడకుండా వదిలేయాలని సూచించారు. పరీక్షలు దగ్గర పడుతున్న ఈ సమయంలో స్మార్ట్ ఫోన్లను పక్కన పెట్టి పుస్తక పఠనంపై దృష్టి సారించాలని అన్నారు. విద్యాభివృద్ధి దశలో చెడు వ్యసనాలు, అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్త పడితే భవిష్యత్తు బాగుపడుతుందనే విషయం విద్యార్థులు గ్రహించాలన్నారు. క్రమశిక్షణ, శ్రద్ధాసక్తులు చూపడం వల్ల ఏకాగ్రత పెరుగుతుందని, తద్వారా ఆశించిన మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు బోధించే అంశాలు, చెప్పే పాఠ్యంశాలు శ్రద్ధగా విని చదవడం వల్ల మేధా శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాదు శశికాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల్లో భాగంగా గ్రామ,వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి..

- ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుండి నాలుగు ప్రభుత్వ పథకాలు.
- కొన్నేళ్ల తర్వాత రేషన్ కార్డుల అమలుకు శ్రీకారం.
- రేపటి గ్రామ సభలు,పట్టణాల్లో వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి.
- ప్రజా ప్రభుత్వంలో దళారి వ్యవస్థకు అవకాశం లేదు.
- పథకాల అమలు పేరిట డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము.
- మరల దరఖాస్తుల స్వీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.



హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)ఈనెల 26న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే నాలుగు ప్రభుత్వ పథకాలను హుజురాబాద్ నియోజకవర్గంలోని లబ్ధిదారులు సద్వినియోగపరుచుకోవాలని,ఆలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని,ప్రజా ప్రభుత్వంలో పథకాల అమలుపేరిట ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కొన్నేలుగా జారికాని కొత్త రేషన్ కార్డులు ఈనెల 26 నుండి జారీ అవుతాయని ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి మంగళవారం రోజున ప్రతి గ్రామంలో గ్రామ సభలు,హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పరిధిలో వార్డు సభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇదివరకు పేర్లు నమోదు కానీ వారు అధికారులు గ్రామానికి,వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు ప్రభుత్వ పథకాల్లో భాగంగా రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,రైతు భరోసా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయం చేయాలని కోరారు.

## భారత రాజ్యాంగ సంవిధాన్ గౌరవ దివాస్ వర్క్ షాప్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20:బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క వర్క్ షాప్ కి ముఖ్యఅతిథిగా బిజెపి శాసనసభ పక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారత్ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా ఆదేశాల మేరకు జనవరి 11 నుండి జనవరి 25 వరకు “సంవిధాన్ గౌరవ్ అభియాన్” దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నాం. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, గౌరవనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థాల అభివృద్ధితో పాటు పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక చారిత్రాత్మక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ని ఎన్నికలలో ఓడించడం జరిగింది, కేంద్ర ప్రభుత్వ పథకాలకు గానీ, అభివృద్ధి కార్యక్రమాలకు ఎప్పుడు కూడా డాక్టర్ అంబేద్కర్ పేరును పెట్టలేదు కేవలం గాంధీ పరివార్ పేర్లు మాత్రమే పెట్టుకోవడం జరిగింది. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడం జరిగింది.

“సంవిధాన్ గౌరవ్ అభియాన్” కార్యక్రమంలో –

జనవరి 22,23 తేదీలలో ఎస్సీ, ఎస్టీ బస్తీలలో సమావేశాలు.

– జనవరి 24,25 తేదీలలో కళాశాలలు, హాస్టళ్ళు, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ళు, సంపర్క్ డా? బి.ఆర్. అంబేద్కర్ సేవలు, రాజ్యాంగం పట్ల బిజెపి నిబద్ధతను తెలియజేయడం జరుగుతుంది.

– జనవరి 26న ప్రతి బూత్ లో గణతంత్ర్య దినోత్సవం జరుపుకోవడం మరియు భారత రాజ్యాంగంలోని ప్రవేశిక మరియు ఆదేశిక సూత్రాలను చదివి, వినిపించడం జరుగుతుంది.

– ఈ యొక్క కార్యక్రమంలో పొతన్ కార్ లక్ష్మీనారాయణ. న్యాలం రాజు. స్రవంతి రెడ్డి. నక్క రాజేశ్వర్. జిల్లా పదాధికారులు. అసెంబ్లీ కన్వీనర్లు. మండల అధ్యక్షుల తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వైశ్య కుటుంబానికి చేయూత ...



హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం మాడ మహేందర్ అనే నిరుపేద వైశ్యుడు మృతి చెందాడు. వారి ఆర్థిక పరిస్థితిని చూసి మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధికా శ్రీనివాస్ సూచన మేరకు ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు సుద్దాల హరిశంకర్,కార్యదర్శి నూక శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు దాతల సహకారంతో దహన సంస్కారాలు మరియు వారి పోషణ కొరకు 1 లక్ష 18 వేల రూపాయలను విరాళాలుగా సేకరించి వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందించారు. ఇందుకు గాను మాడ మహేందర్ కుటుంబ సభ్యులు చైర్మన్ గందే రాధికా–శ్రీనివాస్ కు మరియు ఆర్య వైశ్య సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు కోశాధికారి రేణికుంట్ల సురేష్ ,పాల కృష్ణ మూర్తి,చందా విద్యాసాగర్, భూపతి లచ్చన్న ,ఐత సురేందర్ ,అప్పన రమేష్ , చందా నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 23న జహీరాబాద్‌లో మెగా జాబ్ మేళా



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 20)టీజీఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ మాజీ మంత్రివర్యులు మరియు మాజీ ఎమ్మెల్సీ దివంగత ముహమ్మద్ ఫరీదుద్దీన్ జ్ఞాపకార్థం ఒక గ్రాండ్ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని అన్నారు. జనవరి 23న జహీరాబాద్‌లో ఈ కార్యక్రమం గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టీజీఐడిసి మాజీ చైర్మన్ ముహమ్మద్ తన్వీర్ గారి ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని డెక్కన్ బ్లాస్టర్ సామాజిక కార్యకర్త ముహమ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ మనన్ ఖాన్ పర్యవేక్షిస్తారు ఇందులో 100 పైగా కంపెనీస్ పాల్గొంటాయి అన్ని రకాల కంపెనీలు ఎక్కువగా పాల్గొంటున్నాయి మరియు యువతకు కల్పిస్తున్నాయి బ్యాంకింగ్ ఫార్మ వ్యవసా యం అకౌంటెంట్ ఇంజనీరింగ్ ఉపాధ్యాయ ఉద్యోగాలు అమ్మకాల ఉద్యోగాలు ఫార్మసీ అన్ని ప్రొఫెషనల్ కోర్సులు లాజిస్టిక్స్ ఉద్యోగాలు కార్ డ్రైవర్ ఉద్యోగాలు ఎక్కువ కంపెనీలు ఆఫర్ లెటర్ తో పాల్గొనబో తున్నాయి

## తెలంగాణ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20 తెలంగాణ నాన్ గెజిటెడ్ ,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా డైరీక్యాలెండర్ ఆవిష్కరణ సోమవారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంత రావు గంగాధర్ అడిషనల్ కలెక్టర్,కృష్ణారెడ్డి ఆర్డిఓ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం యందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల,తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, నూతన 2025 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మందడి ఉపేందర్ రెడ్డి ఉద్యోగ జేఏసీ చైర్మన్,నాగిరెడ్డిగారు,టి జి ఓ ప్రెసిడెంట్ శ్రీ జగన్మోహన్ ప్రసాద్,ధరణికోట భగత్ టిఎన్జిఓ అధ్యక్షులు,మహమ్మద్ ఖదీర్ టిఎన్జిఓ సెక్రటరీ,కె. శ్రీకాంత్ కోశాధికారి ,పెండెం శ్రీనివాస్ ఉపాధ్యక్షులు,శశికాంత్ గౌడ్,శైలజ ఆనంద్,కటకం సిద్దేశ్వర్, ఆసిఫ్,మోహన్ కుమార్, శ్రావన్ కుమార్,చంద్రారెడ్డి సంఘం సభ్యులు,టిజిఓ, టిఎన్జీవో సభ్యులు పాల్గొన్నారు.

## పేదల వైద్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 20):సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి అన్నారు సోమవారం జహీరాబాద్ మండలం సత్వార్ గ్రామానికి చెందిన లబ్ధిదారుడు కె.గోవర్ధన్ గారికి రూ.60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలు డబ్బులు లేక కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు తీసుకోవడానికి ఉన్న ఇబ్బందులు తొలగించి వారిని ఆదుకు నేందుకు సీఎంఆర్ఎఫ్ తోడ్పాటు అందిస్తుందన్నారు. సోసైటి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి చిరాగ్ పల్లి మాజీ సర్పంచ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి 24వరకు గ్రామసభల నిర్వహణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ప్రజా పాలన గ్రామాల వారిగా గ్రామ సభ లు తేది21.01.2025 నుండి 24.01.2025 వరకు రేషన్ కార్డ్స్,రైతు భరోసా పథకము,ఇందిరమ్మ ఇండ్ల పథకము మరియు వ్యావసాయ కూలీలు (ఉపాధి హామీకార్డు కలిగినవారు భూమిలేని వ్యవసాయ కూలీలకు బరోసా పథకము నిర్వహించుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశించియున్నారు, ఇట్టి కార్యక్రమంలో సి.ఇ.ఓ యస్.వినోద్ మండల ప్రత్యేక అధికారి,యం పి డి ఓ బీమాజయ శీల, కె నారాయణ రెడ్డి మండల తాహసీల్దార్,యం పి ఓ శ్రీధర్ , కె ప్రణిత మండల వ్యవసాయ అధికారి,మండల రక్షకభట అధికారి బోయినిపల్లి, గ్రామాల ప్రజలు లబ్ధి దారులు మరియు గ్రామ పంచాయితీ కార్యదర్శి,లు పాల్గొనుచున్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



రాజన్న సిరిసిల్ల జిల్లా(తెలంగాణ పత్రిక, జనవరి, 20)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో ఈ రోజు సిరిసిల్ల 38 వార్డ్ లో సిఎంఆర్ఎఫ్ చెక్కును సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సహకారంతో పిట్టల శ్రీకాంత్, 38 వార్డ్ అధ్యక్షుని ఆధ్వర్యంలో మెరుగు భాగ్యలక్ష్మి, కి 20500 రూపాయలు గల చెక్కును అందివ్వడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో .వార్డు ఉపాధ్యక్షులు ఈగ రాజు, కార్యవర్గ సభ్యులు మెరుగు సుధాకర్, మేరుగు దేవేంద్రం మెరుగు సురేష్, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఏటీఎం పాయింటు ప్రారంభోత్సవం




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 20.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర ఏటీఎంను. కంపెనీ ఎంప్లాయిస్ గోదుమాల రాజశేఖర్ మరియు జర్కొని కిరణ్ సమక్షంలో. స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఏటీఎం అడ్వైజర్ మాట్లాడుతూ ఉచిత ఏటీఎం సేవలు అన్ని బ్యాంకు కార్డులపై. ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతుందని, ఏటీఎం ద్వారా, 100 రూపాయలు, 200 రూపాయల నోట్లు అందుబాటులో ఉన్నాయని. వలిగొండ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని. ఏమైనా కస్టమర్లకు ఇబ్బందులు ఉంటే. బ్రాంచ్ మెయింటెనెన్స్, ఐటిపాముల ప్రభాకర్ ను కలవాలని ఏదైనా సమస్య ఉంటే కంప్లైంట్ ఇవ్వవచ్చని మాట్లాడినారు. మండల నాయకులు వెంకట పాపిరెడ్డి వంగాల అశోకుగౌడ్ సాయిని యాదగిరి, కొండూరు భాస్కర్,బిక్షపతి బాలరాజు మల్లేశం రాజు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలం లో గ్రామ సభలు..

### వివిధ గ్రామాలలో నేటి నుంచి 24 వరకు.

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 20: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక,దరఖాస్తుల కోసం నేటి నుంచి(21-24) శుక్రవారం వరకు ప్రభుత్వం గ్రామసభలను నిర్వహిస్తోంది. 21న,కోమటిపల్లి,అయ్యగారి పల్లి,చిన్న ముప్పారం,లక్ష్మీపురం. 22న,తార్సింగ్ తండ,పాత తండ,పెద్దతండ సీఎం, మీట్య తండ.23న, ఇనుగుర్తి,చీన్య తండ, చిన్ననాగారం. 24న,లాలు తండ,రాము తండా లో సంబంధిత అధికారులు గ్రామ సభలు నిర్వహించనున్నారు. సద్వినియోగం చేసుకోవాలని సంబంధిత అధికారులు ఆయా గ్రామాల ప్రజలకు సూచిస్తున్నారు.

## బోయినిపల్లి మండల కేంద్రం లోని కార్యాలయాల్లో

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 20):మండల ప్రజా పరిషత్ కార్యాలయంరాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల ఎమ్మార్వో కే నారాయణ రెడ్డి, చేతుల మీదుగా సోమవారం రోజు తెలంగాణ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది ఎలాంటి సమస్యలు అయినా ప్రజల్లోకి తీసుకెళ్లే పాత్ర పాత్రికేయులదే అని ఎలాంటి ఇబ్బందులు ఉన్న వార్త సేకరణ లో ముందు ఉండి సేకరించిన వార్తలను నిర్భయంగా సమాజానికి తెలిసేలా చేసేది పాత్రికేయులేనని అన్నారు.

**ప్రజా పరిషత్ కార్యాలయం**

బోయినిపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో జి పి సి ఓ, ఎస్ వినోద్ కుమార్, ఎంపీడీవో జయశీల, ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఆవిష్కరణలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పత్రిక ప్రజాదరణ పొందుతూ తెలంగాణ పత్రిక మంచి విజయం సాధించాలని చెప్పడం జరిగింది.

**పోలీస్ స్టేషన్**

బోయినిపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్, ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ సమాజం లో జరిగే విషయాలను సేకరించి ప్రజలకు అందించడంలో, సొసైటీలోని ప్రజా సమస్యలు వెలికితీయడంలో పత్రికల పాత్ర చాలా గొప్పదని పేర్కొన్నారు. తెలంగాణ పత్రిక ప్రజాధరణ పొందాలని ఆకాంక్షించారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

బోయినిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

**కేడిసిసి బ్యాంకు**

బోయినిపల్లి మండల కేంద్రం లో కేడిసిసి బ్యాంకు మేనేజర్ అమితా రాణి,ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం లో అమితా రాణి, మాట్లాడుతూ,బోయినిపల్లి మండల సహకార కేంద్ర బ్యాంక్ లో డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ రేట్లను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోగలరని బ్యాంకుమేనేజర్ అమితా రాణి, కోరారు. మేనేజర్ సోమవారం బ్యాంక్ నూతన వడ్డీ వివరాలను వెల్లడించారు. కెడిసిసి బ్యాంకులో డిపాజిట్ చెయ్యండి. ఇతర బ్యాంకుల కంటే అత్యధికంగా వడ్డీ పొందండి అని ఆమె కోరారు. 7.82 శాతం డిపాజిట్లపై వడ్డీ చెల్లిస్తామని, సీనియర్ సిటిజన్లకు 8.35% వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. రూ. 5లక్షల డిపాజిట్ వరకు ఇన్సూరెన్స్ భద్రతా కలదని తెలిపారు. బంగారు ఆభరణంల హామీపై రుణములు ఇవ్వబడునని తెలిపారు. ప్రతి గ్రాముకు రూ.4,900 ల చొప్పున గరిష్టంగా రూ.20 లక్షల వరకు కేవలం 15 నిమిషాలలో ఒక్క సంవత్సరం కాలపరిమితి రుణము-ఓవర్ డ్రాఫ్ట్ మంజూరు చేయబడునున్నారు. ఈ బ్యాంకులో సేవింగ్ ఖాతా, కరెంటు ఖాతా తెరిచి,పలు ప్రయోజనాలు పొందవచ్చునని అన్నారు. నగదు డిపాజిట్ లపై ఎలాంటి హ్యాండ్లింగ్ చార్జెస్ విధించబడవని, ఉచిత అకౌంట్ స్టేట్మెంట్ సదుపాయం కలదని తెలిపారు. ఈ బ్యాంకులో లాకర్ సౌకర్యము కలదని తెలిపారు.

**సొసైటీ బ్యాంక్**

బోయినిపల్లి మండల కేంద్రంలోని సొసైటీ బ్యాంక్ సెక్రటరీ నరేష్, ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది సొసైటీ బ్యాంకు సెక్రటరీ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి ఒక ఖాతాదారులకు అందుబాటులో ఉంటూ ప్రతి డిపాజిటరుకు న్యాయం చేసే దిశగా ముందుకు వెళుతుందని చెప్పి మాట్లాడటం జరిగింది.సొసైటీ బ్యాంక్ స్టాపు అశోక్, పాల్గొన్నారు.

**యూనియన్ బ్యాంకు**

బోయినిపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ఏలాంటి సమస్య అయిన ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని










యూనియన్ బ్యాంక్ మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ పత్రిక సిరిసిల్ల జిల్లా స్టాపర్ గూడ రమేష్ రెడ్డి, కరీంనగర్ జిల్లా స్టాపర్ దూస సురేందర్,బోయినిపల్లి మండల రిపోర్టర్ మైలారం మహేష్, చందుర్తి మండల రిపోర్టర్ వంకాయల కార్తీక్, పాల్గొన్నారు.

## సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు

మునగాల - ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆరోపించారు.సోమవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు రు. 12 వెలు, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని, వాటిని అమలు చేయకుండా ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలోసర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26 వ తేదీన రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామ పంచాయతీ మున్సిపల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని దానితో పేర్లు లేని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన పడుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10



సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పెంచుతామని చెప్పిన పింఛన్ ను వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం



మండల ప్రత్యేక అధికారి కె శ్రీనివాస రావు, ఈడిఎస్ సి. కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మండల ప్రత్యేక అధికారి కే. శ్రీనివాసరావు ఈ డి ఎస్ సి కార్పొరేషన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లకు సంబంధించి గుర్తించిన అర్హులైన వారి యొక్క జాబితాలు, గ్రామసభలో వినిపించుటకై జనవరి 21 నుండి 24 వరకు ఏర్పాటుచేసిన గ్రామ సభలు, గ్రామ ప్రత్యేక అధికారులతో నిర్వహించుటకు గాను, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంపీ ఓ, డిప్యూటీ తహసిలార్, వ్యవసాయ అధికారులతో టీములు ఏర్పాటు చేసి, ఈ క్రింది విధంగా తెలియచేసినారు. 1. జాబితాలో లేకుండా ఉండి అర్హులైన వారి నుండి, నూతనంగా దరఖాస్తులు స్వీకరించబడును. కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చుకొనుటకు కూడా దరఖాస్తుల స్వీకరించబడును. 2. జాబితాలో లేని అర్హులైన ప్రతి ఒక్కరి నుండి, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి నూతనంగా మళ్ళీ దరఖాస్తులు స్వీకరించబడును. 3. రైతు భరోసా గురించి ఏమన్నా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు ద్వారా స్వీకరించబడును. 4. ఆత్మీయ భరోసా గురించి అర్హులై ఉండి, జాబితాలో పేరు లేని వారి నుండి కూడా దరఖాస్తులు స్వీకరించబడును. గ్రామ సభలు సక్రమంగా నిర్వహించి, ప్రజలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును తీసుకొని, పై అధికారులకు పంపబడును. గ్రామ సభలు సామరస్య పూర్వకంగా జరపాలని, ప్రత్యేక అధికారులను, పంచాయతీ కార్యదర్శులను, టీం లీడర్లకు మండల ప్రత్యేక అధికారి తెలియపరిచినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో, తహశీల్దార్, ఎంపీ ఓ, ఏవో, ఎంఈఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిప్యూటీ తాసిల్దార్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆడిటోరియం కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):తొర్రురు పట్టణ కేంద్రంలో ఆడిటోరియం నిర్మాణం కోసం స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి భూమిని పరిశీలించారు. ఈ ఆడిటోరియం నిర్మాణం టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ. 5.25 కోట్ల వ్యయంతో చేపట్టబడనుంది. ఈ సందర్భంగా వారు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులతో కలిసి నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆడిటోరియం పూర్తయిన తర్వాత పట్టణ ప్రజలకు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రజావసరాలు తీర్చడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు స్థానిక యువత మరియు ప్రజలకు బహుముఖ ప్రయోజనాలను అందించనుందని వారు తెలిపారు.భవన నిర్మాణానికి సంబంధించి సూచనలు అందించారు. నిర్మాణం వేగంగా పూర్తి కావడం కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలలో హర్షాతిరేకాలను కలిగించింది.ఈ ఆడిటోరియం నిర్మాణం పూర్తవడంతో పట్టణం అభివృద్ధిలో మరొక కీలక ముందడుగు పడనుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ మండల అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలి-జిల్లా కలెక్టర్





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణిలో అర్జీలను సమర్పించడం జరిగిందని, అట్టి దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు (118 ) సమర్పించారు. ఈ ప్రజావాణీలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగతంగా గిట్టని వాళ్లు నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు..

### మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య..

హుజురాబాద్ జనవరి 20 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండలంలోని కోరపెల్లి గ్రామానికి చెందిన ( వెంకటేశ్వర్ల పల్లి ) బోయిని సమ్మయ్య మాజీ సర్పంచ్ పై, కొందరు వ్యక్తులు, తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అసత్యపు ఆరోపణలతో, సదరు జమ్మికుంట ఎమ్మార్వో కి నాపై తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తులపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎమ్మార్వో కి ఫిర్యాదు చేయడం జరిగింది, అన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య మాట్లాడుతూ.. వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు, 18/1/2025 రోజున నాపై ఎమ్మార్వో ఆఫీస్ లో, తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. భూముల విషయంలో ఎలాంటి తగాదాలు వారికి నాకు లేవు అని తెలిపారు. కేవలం రాజకీయం మరియు వ్యక్తిగతంగా గిట్టని కొందరు వ్యక్తులు ఒక ముఠాగా ఏర్పడి, నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కాగా నాపై తప్పుడు ఆరోపణలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి నాకు న్యాయం చేయాలని, జమ్మికుంట మండల తాసిల్దార్, కి మరియు, జిల్లా కలెక్టర్ కి, అలాగే రెవెన్యూ డివిజన్ అధికారికి, ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.





# టీచర్లు అంటేనే విద్య వెత్తలు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉంది

## . జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20 : టీచర్లు అంటేనే విద్య వెత్తలు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉంది. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం. విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దడమే ఉపాధ్యాయుల ముఖ్య లక్ష్యంగా ముందుకు వెళ్ళాలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు.సోమవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో డాక్టర్ సర్వే పల్లి రాధ కృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం, గురు పూజోత్సవం 2024 ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు 11 మందిని, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తన్ రెడ్డి, నగర మేయర్ నీతూ కిరణ్, నూడ చైర్మన్ కేశ వేణు విచ్చేశారు. ముందుగా డాక్టర్ సర్వే పల్లి రాధ కృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్తుల భవిష్యత్ తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కోసం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయంలో విద్యను పట్టించుకోలేదని, 6 శాతం కూడా విద్యా అభివృద్ధికి నిధులు కేటాయించలేదని, పాఠశాలకు కావలసిన ఇన్ఫ్రా స్టక్చర్ అందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 శాతం నిధులు కేటాయించడంతో పాటు, విద్యా శాఖ అభివృద్ధి రూ. 1200 కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు అన్ని తెలుసని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్, పి అర్ సి విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఉపాధ్యాయులు నాలుగు గోడల మధ్య పాఠాలు బోధించమే కాకుండా ప్రాక్టికల్ గా చూపించినపుడు విద్యార్థికి తొందరగా అర్థం అవుతుందన్నారు.పాఠశాలలో చదివే కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులను ఎదిగేలా చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉన్నతికై చిత్త శుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందని, 25 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ.పాఠశాలలో ఉంటే 30 లక్షల మంది ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు అన్నారు. ఒక్కొక్క విద్యార్థికి కోసం ప్రభుత్వం 90 వేల రూపాయలు ఖర్చు చేస్తుందని, నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. అంగన్ వాడి లకు అనుసంధానం చేస్తూ, ప్రైవేట్ కు వెళ్లకుండ ప్రైమరీ పాఠశాలకు లింక్ చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, ఉపాధ్యాయుడు తలుచుకుంటే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడవచ్చున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉపాధ్యాయులు సమాజంలో గౌరవించబడుతున్నారన్నారు. పెండింగ్ బిల్లులు విషయంలో,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉన్నదన్నారు. ఈ సందర్భంగా నగరం మేయర్ నీతు కిరణ్ మాట్లాడుతూ.. అలుపెరుగని కృషిని అందిస్తూ, విద్యార్థుల శ్రేయస్సుకు అనునిత్యం సేవలు అందిస్తుంది ఉపాధ్యాయులన్నారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు గ్రామ గ్రామానికి వెళ్లి విద్యను అందించడం కోసం రెండు మూడు బస్సులు ఎక్కుతూ దిగుతూ నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. వారి సేవలు అమోఘమని, ఏ రంగంలోనైనా రాణించాలంటే అది ఉపాధ్యాయుల అందించిన విద్య వల్లనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి సీతయ్య, బీసీటి యు అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, పి అర్ టి యు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఘణపురం దేవేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్




పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సోమవారం రోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలు పోస్టర్ల ఆవిష్కరించారు. అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం అధికార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతూ ప్రజలను గత 11 సంవత్సరాలు గా దేశంలో స్వార్థ రాజకీయాలు చేస్తుంది దీనివల్ల ప్రజలకు ఎలాంటి లాభం లేకుండా పోతుందని దేశంలో ఇల్లు లేకుండా కనీసం పూట గడవని పరిస్థితిలో ప్రజలు జీవిస్తున్నారు అని పట్టించుకోకుండా ప్రధానమంత్రి కేవలం అధికారం కోసమే తాతాలాడుతున్నారని దీనికి ఉదాహరణగా బిజెపి మతోన్మాద మణిపూర్ ఘటన చెప్పుకోవచ్చని చెప్పారు ఇటువంటి వాటిని మనం తిప్పి వి కొట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి రాబోయే కాలంలో బిజెపికి మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి యాకోబ్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, దొనక దుర్గయ్య, బోర స్వామి, వెంకట్ రెడ్డి, నాగరాజు వెంకన్న శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

## -ఇబ్రహీంపట్నం ప్రజావాణిలో అర్జీ -జర్నలిస్ట్ యూనియన్ నాయకులు లక్ష్మయ్య



ఇబ్రహీంపట్నం జనవరి 20 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని జర్నలిస్ట్ సంఘం నాయకులు లక్ష్మయ్య సోమవారం ప్రజావాణిలో ఆర్డిఓ.అనంతరెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంద్రమ్మ ఇళ్ల కేటాయింపులో జర్నలిస్టులకు చోటు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నో సంవత్సరాల నుండి నిరుపేదలుగా ఉంటూ జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రతి రిపోర్టర్ కు ఇందిరమ్మ బిల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చి అట్టి స్థలాలలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# హిందూ స్మశాన వాటికలో వస్తువులు ఏర్పాటు చేయాలి

## - చైర్ పర్సన్ కు వినతిపత్రం ఇచ్చిన పట్టణ అభివృద్ధి సంఘం నాయకులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20.కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హిందూ స్మశానావటికల్లో వసతుల ఏర్పాటుకై సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేసినట్లు కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్, పెద్ద చెరువు వద్ద గల రెండు హిందూ స్మశాన వాటికల్లో ముండ్ల పొదలు పేరుకుపోయాయనీ, నీటి సౌకర్యం, బాత్రూం వసతులు లేవు, లైటింగ్ వ్యవస్థ లేక పట్టణనికి సంబదించిన వారు ఏవరైనా మరణిస్తే వారి అంతిమయాత్రలో పాల్గొన్న పట్టణ ప్రజలు పైన తెలిపిన వసతులు లేక చాలా ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. దయచేసిపైన తెలిపిన వసతులు యుద్ధ ప్రాతిప దికన కల్పించాలని 2 వైకుంఠరథలుమున్సిపల్ తరపున సమకూర్చా లని కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి కి, మున్సిపల్ కమిషనర్ స్పందన లకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు.కామారెడ్డి పట్టణ అభివృద్ధి సదరు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20.ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్లను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి కేంద్రంగా నాలుగు రోజులపాటు జరగనున్నాయని వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకూ సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృంద కారత్, బంగారం బి వి రాఘవులు హాజరు అవుతారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆ మహాసభల్లో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేసి పోరాటాల రూపొందిస్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వాటిపై చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామని కావున మహాసభల విజయవంతం కోసం కామారెడ్డి జిల్లా ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ,నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయకులు ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్న సిఐ శ్రీనివాస్ నాయక్ వెల్లడి




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. (తెలంగాణ పత్రిక) జనవరి 20:తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రజలతో సోమవారం రోజున సిఐ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మీ పిల్లలకు వాహనాలు ఇచ్చేముందు 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు మాత్రమే వాహనాలు ఇవ్వగలరని లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతదని తెలియజేశారు. అనంతరం విలేకరుల సమక్షంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనా దారుడు హెల్మెట్ ధరించాలని ప్రతి ఒక్క విద్యార్థి కూడా వాహనాలు నడిపే ముందుపలు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన చట్టానికి అనుకూలంగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న వారు మాత్రమే వాహనాలు నడపాలని లేనియెడల చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించా రు. ఈ కార్యక్రమంలో సీఐ డి.శ్రీనివాస్, ఎస్సై రుద్ర. క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, పోలీస్ సతీష్, హోంగార్డు రవి, పోలీస్ సిబ్బంది రవి, గ్రామ ప్రజలు పలు గ్రామాల ప్రజ లు, విద్యార్థులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు

# కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

## - సరఫరాలో రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదు

## -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 20:- సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరా పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క మిల్లరు సిఎంఆర్ సరఫరాలో వేగం పెంచాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్దేశిన సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుడు సుంకే నరేష్ తల్లి సుంకే సత్తమ్మమృతి

## అంత్యక్రియలో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



కొడిమ్యాల జనవరి 20. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం లోని కొండాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు సుంకే నరేష్ తల్లి సుంకే సత్తమ్మ (50) అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం రోజున చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కొండాపూర్ గ్రామంలో మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలు కార్యక్రమాలు అయ్యేంతవరకు వరకు ఉండి వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని మృతికి గల కారణాలు తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతి తెలిపి మనో ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్ పట్టణ అద్యక్షులు కొత్తూరి స్వామి,మండల ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రభుదాస్, మాజీ ఉపసర్పంచ్ కోలాపురం రమేష్. రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలుంటాయి-కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 20:- నూతన ప్రభుత్వ పథకాల అమలుకై రేపటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రేపటి నుంచి ఈ నెల 24 వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా గ్రామ సభల నిర్వహణకు ప్రత్యేకాధికారులను నియమించి, అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామ సభల్లో అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో వివిధ పథకాలకు దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్షణాల్లో వెళ్లి-క్షణికావేషాలతో చేసే పనులను ఆపుతాం-నిర్మల్ పోలీస్

# 100 కాల్ తో నిండు కుటుంబాన్ని కాపాడిన భైంసా బ్లూ కోల్ట్ సిబ్బంది.



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 20:- భైంసా పట్టణంలో సాయంత్రం 4:36 గంటల సమయంలో ఒక కుటుంబం కొన్ని కుటుంబ కలహాలతో బాధపడుతూ గడ్డెన్న వాగు వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా దగ్గర నుండి చూసిన వసంత్ అనే వ్యక్తి 100 కి కాల్ చేసి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన భైంసా పట్టణ బ్లూ కోర్ట్ సిబ్బంది అయిన కానిస్టేబుల్ సాయి తేజ మరియు అరవింద్ అదే ప్రాంతంలో ఉన్న పెట్రోల్ కార్ సిబ్బందికి సమాచారం అందించడంతో పెట్రోల్ కార్ ఇన్చార్జి ఏ.ఎస్ఐ సుదర్శన్ తో పాటు నితీష్ కుమార్ మరియు విజయ్ కుమార్ కానిస్టేబుల్ లతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని సూసైడ్ చేసుకునే కుటుంబాన్ని కాపాడారు. అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి కుటుంబ పెద్దలకు అప్పజెప్పటం జరిగింది. 100 డైల్ కాల్ తో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఒక కుటుంబాన్ని ఆత్మహత్య చేసుకోకుండా ఆపిన పోలీస్ సిబ్బందిని నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల ప్రశంసించారు.

# బండారి ప్రసాద్ ముదిరాజ్ కు ఘన సన్మానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్(కానిస్టేబుల్) తెలంగాణ స్టేట్ ముదిరాజ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనను ఆలేరు పెద్దమ్మ తల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వసన్మానించారు. ఈ కార్యక్రమాన్నిఉద్దేశించిప్రసాద్ముదిరాజ్మాట్లాడుతూ.. ముదిరాజులసమస్యలను, ఉద్యోగుల సమస్యలను, ఉద్యోగాలలో, రాజకీయంలో జరుగుతున్న అన్యాయాలను తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం మా మొదటి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పొన్నం బాలయ్య ముదిరాజ్ ఉపాధ్యక్షులు నీల మధుసూదన్ ముదిరాజ్ప్రధాన కార్యదర్శి నీల నరేష్ ముదిరాజ్ కోశాధికారి పుర్మ ఉపేందర్ ముదిరాజ్ సహాయ కార్యదర్శి కుంచం ఆంజనేయులు ముదిరాజ్, మాటూరి సంతోష్ సలహాదారులు అంకర్ల



యాదగిరియాట కృష్ణ, గోపరాజు కొండల్, దాసరి కరుణాకర్, పూల హుస్సేన్, పూల అశోక్, దండు కుమార్, సౌడాల క్రాంతి, చందం బాలకృష్ణ, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జనవరి 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 14 వార్డు లో 60 లక్షలతో, 15 వ వార్డు లో 20 లక్షలతో, 31 వార్డులలో 20 లక్షల నిధులతో మొత్తంగా 1 కోటి రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, 14 వ వార్డులో ఎస్సి కమ్యూనిటీ హాల్ నూతన భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ లు కూతురు పద్మ ,తోట మల్లీకార్జున్, ఆజార్, బాలే శంకర్, %ూజు% శరణ్, కౌన్సిలర్ లు నాయకులు, ఆయా వార్డు ప్రజలు, మున్సిపల్



అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నర్సాగౌడ్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం బరిగలగూడెం కాలనీలో గ్యార నరేష్ భార్య పద్మ ఇటీవల మరణించడం జరిగింది ఆమెకు ఇద్దరు పిల్లలు ఇప్పుడు వారు తల్లి లేని పిల్లలుగా మారడం జరిగింది కడుపేదరికంలో ఉన్న కుటుంబం ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ ఉంది సంవత్సర క్రితం కాలంలో నరేష్ ప్రమాదానికి గురై అప్పుల పాలు కావడం జరిగింది పెద్ద కుమారుడు పుట్టు మూగా చెవుడు చిన్న కుమారుడు ఐదు నెలల పసిగుడ్డు చిన్నబాబుకు గుండెకు రంధ్రం తో బాధ పడుతున్నాడు ఆర్థికంగా కుటుంబం మరింత చితికి పోవడంతో మా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు మాజీ జడ్పీటీసీ మల్లుగారి నరసయ్య గౌడ్ గారు నరేష్ కుటంబాన్ని పరామర్శించి క్వింటాల్ బియ్యం మరియు కిరాణా సామాను వితరణగా ఇచ్చి కుటుంబానికి ధైర్యాన్ని నింపడం జరిగింది పరామర్శించిన వారిలో స్థానిక నాయకులు గ్యార దేవరాజు ఎర్రోళ్ల శంకర్ సుందరగిరి బాలరాజు శిల కుమార్ గ్యార చిన్న దేవరాజు తదితరులు ఉన్నారు



# మౌలిక సదుపాయాల కోసం ఎమ్మెల్సీకి వినతి పత్రం

జనవరి20(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల అర్బన్ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు వారికి డబల్ రూంలో విద్యుత్ మరియు నీటి సమస్య ఉంది అని మాకు మౌళిక సదుపాయాలు కల్పించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారుసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి .అధికారులతో మాట్లాడి డబల్ బెడ్ రూం నివాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు ఎర్త్ కనేక్షన్ ఇచ్చి మీటర్ కనెక్షన్ ఇవ్వాలని నీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.



# జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో అమానవీయ ఘటన

జనవరి20(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణంజగిత్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానలో అమానవీయ సంఘటన చోటు చేసుకుంది. ప్రాణం పోయాల్సిన వైద్యులే పట్టనట్లుగా వ్యవహరించారు. బెడ్ పై నుంచి కిందపడి ఓ రోగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నా ఎంతమందిని పిలిచినా ఎవరు స్పందించలేదు. గంటకు పైగా భూమయ్య బెడ్ కిందే పడిపోయి నరకయాతన అనుభవించాడు. నేను చచ్చిపోతున్న పట్టించుకోవాలని రోదించినా దవాఖాన సిబ్బందిలోని ఏ ఒక్కరి హృదయాన్ని కదిలించలేక పోయింది. ఆయన ఆర్తనాదం అరణ్య రోదనగానే మిగిలిపోయింది. గత ప్రభుత్వ హయాంలో ఓ వెలుగు వెలిగిన ప్రభుత్వ దవాఖానలు నేడు పట్టించుకునే నాథుడే లేడని ప్రజలు చర్చించుకుంటున్నారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యంపై



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్యాయత్నం...

**-వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పిన డాక్టర్ సంఘమిత్ర**

తెలంగాణ పత్రిక:జనవరి 20 ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వజ్జ సిద్ధూ, తండ్రి లక్ష్మయ్య (21)సంవత్సరాల యువకుడు మిర్చి మందు కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని చూసిన కుటుంబ సభ్యులు వెంటనే ఆళ్లపల్లి ప్రభుత్వ హాస్పటల్ తరలించడం జరిగిందని తెలిపారు అక్కడున్న ఆళ్లపల్లి ప్రభుత్వ హాస్పటల్ డాక్టర్ సంఘమిత్ర, సిబ్బంది పురుగులు మందు తాగిన యువకుడికి ట్రీట్మెంట్ అందించి మెరుగైన వైద్యం కొరకు 108 ద్వారా కొత్తగూడెం ప్రభుత్వ హాస్పిటల్ కి రిఫర్ చేశామని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు.



# గంజాయి, మత్తుపదార్థాలను తరిమి కొట్టడంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి





**-పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి**

**-మెడిటేషన్, యోగ వంటివి అలవర్చుకోవలి.**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,**

సిరిసిల్ల, జనవరి 20, (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం పద్మనాయక ఫంక్షన్ హాల్లో విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలపై ,గంజాయి లాంటి మత్తు పదార్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేయడంతో పాటు విద్యార్థులకు వాలీబాల్స్ అందజేషి, తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో అధికారులతో కలసి %బాోా్ చీూ ూా ఙ=ఖ+ూా% కి సంబంధించిన పోస్టర్స్ ఆవిష్కరించిన ఎస్పీ . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని, మాధకద్రవ్యాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని అందులో భాగంగా జిల్లాలో విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యం తో యాంటీ డ్రగ్ క్లబ్స్ ఏర్పటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలో, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నన్నారు. ప్రతి విద్యార్థి యాంటీ డ్రగ్ సైనికుడిగా ఉంటూ జిల్లాలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. గంజాయి కి సంబంధించిన సమాచారం కోసం తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో నెంబర్ 8712671111 లేదా జిల్లా టాస్కోర్స్ సి.ఐ 87126 56392 నంబర్లుకు పోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన అస్త్రం అని, కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో, ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక సారి చేసిన తప్పును మళ్లీ చేయకుండ ఆ తప్పులు నుండి నేర్చుకొని విజయాలు సాధించాలని, విద్యార్థులు ఎప్పుడు తమకు తామే పోటీ అనుకోవాలే తప్ప ఇతరులతో తమను తాము దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు. పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చినా వారంతా అవ్యరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్, బుక్స్ చదవడం లాంటివి అలవర్చుకోవలన్నారు. విద్యార్థిని విద్యార్థుల "మీడియా(ఫేసుబుక్, ఇంస్టాగ్రామ్)కుదూరంగాఉండాలని, ప్రస్తుతంమహిళలపైవేధింపులుఅఘాయిత్యాలు, సోషల్ మీడియా వేధింపులు ఆన్లైన్ వేధింపులు సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని, మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425 సమాచారం ఇవ్వగలరని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి , నార్కోటక్ బ్యూరో డిఎస్పీ ఉపేందర్, సి.ఐ కృష్ణ, సిబ్బంది, పాటశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా





(తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి20) ఆదివారం రోజు సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి లక్డారం గ్రామ శివారులో ఉన్న క్వారిలలో నడిచే టిప్పర్ ఓనర్లు మరియు డ్రైవర్లకు పటాన్ చెరు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి పలు అంశాలపై అవగాహన కల్పించినారు. అతి వేగంగా టిప్పర్ లను నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు, ఓవర్ లోడ్ ను తీసుకెళ్ళరాదు, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు, లోడ్ లారీల మీద గ్రీన్ మ్యాట్ కచ్చితంగా వేయాలి, సంబంధిత పత్రాలు కలిగి ఉండాలి(లైసెన్సు, ఇన్సూరెన్స్) తో పాటు రోడ్డు ప్రమాదాల వలన కలిగే ప్రాణ నష్టాలు, మరియు తదనంతర పర్యవసానాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చేరు పోలీసు స్టేషన్ సిబ్బంది మరియు ఓనర్లు, డ్రైవర్లు కలిపి 250 మంది, సుమారు 150 వరకు టిప్పర్ల డ్రైవర్ లు పాల్గొనడం జరిగింది.

# రోగులకు గుడ్డు అడిగితే కోడి చచ్చిపోయింది అంటూ సమాధానం

వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 20రోగుల కడుపు కొడుతున్న సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి డైట్ సప్లై చేసే సిబ్బంది రోగోలకు ఇవ్వవలసిన డైట్ ప్రకారం భోజనాన్ని అందించకుండా వారి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు రోగులకు ఇవ్వవలసిన గుడ్లని మరియు అరటి పల్లని రోగులకు ఇవ్వాల్సిన పాలు మరియు బ్రెడ్ విషయంలో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు మా ఇష్టం ఉంటే ఇస్తాం లేదంటే లేదు అంటూ వ్యవహరిస్తున్నారు తెలంగాణ పత్రిక ప్రతినిధి వెళ్లి ప్రశ్నించగా ఫోన్ చాటేస్తూ సమాధానం చెప్పలేకపోయారు ఏంటి మీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు పేషంట్లకు ఇవ్వవలసిన డైట్ ని ఎందుకు ఇవ్వలేదు అని అడిగితే నేను ఇచ్చాము అని పొంతనల్ని సమాధానం చెబుతున్నారు అక్కడే ఉన్న రోగుల్ని అడగ్గా మాకు గుడ్లు గాని అరటి పండు గాని ఇలాంటివి కూడా ఇవ్వలేదు అని రోగులు వాపోతున్నారు ఇలాంటి వ్యక్తులపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి వీళ్ళ కాంటాక్ట్ ని రద్దు చేయాలని రోగులు కోరుతున్నారు ప్రైవేట్ ఆస్పత్రిలకు పోయే స్తోమత లేకనే గవర్నమెంట్ హాస్పిటల్లోకి రోగులు వస్తుంటారు అలాంటి రోగుల భోజనాన్ని కుంభకర్ణుల కాంట్రాక్ట్ సిబ్బంది





సొమ్ము చేసుకుంటున్నారువివరణ:-సంగారెడ్డి జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ ని వివరణ కోరగా అలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకుంటాను అని చెప్పుకొచ్చారు మీరు ఇచ్చిన కంప్లైంట్ ని ఇప్పుడే రిజిస్టర్ చేస్తున్నట్టు తక్షణమే వారిపై చర్య తీసుకుంటానని గవర్నమెంట్ హాస్పిటల్ సంగారెడ్డి సూపర్డెంట్ అనిల్ కుమార్ చెప్పారు ఇలాంటి విషయాలు మళ్లీ రిపీట్ కాకుండా చేసుకుంటానని చెప్పుకొచ్చారు

# ముస్తఫానగర్ లో చిరుత పులి సంచారం

**-చిరుత దాడి గేదె మృతి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని ముస్తఫానగర్ గ్రామానికి చెందిన రసమల్ల రాజు బట్టల చెరువు శివారులో వ్యవసాయ భూమి కలదు ఎప్పటిలాగే తన పశువులను అక్కడ కట్టేసి సాయంత్రం పూట ఇంటికి వచ్చాడు తిరిగి తెల్లవారుజామున వెళ్లే వరకు గేదె దూడ పులి దాడిలో మృతి చెంది ఉండడంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు అటవీ ఆధికారులు రమేష్ లింగం పశు వైద్య సేవకులు దేవయ్య ఘటన స్థలానికి చేరుకొని చిరుత దాడి చేసిన గేదెను సంచరించిన ప్రదేశాలను పరిశీలించి బాధితున్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు చిరుత దాడిలో గేదె మృతి చెందడంతో గ్రామ ప్రజలు రైతులు ఆందోళన చెందుతున్నారు



# యువకుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం క్రీడా పోటీలు

(తెలంగాణ పత్రిక సదాశివపేట రిపోర్టర్ జనవరి 20)యువకులు దేశ అభివృద్ధి కోసం భాగస్వాములు కావాలి.క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన వారికి బహుమతులు అందజేతసిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ యువత బాగా చదువుకొని దేశ అభివృద్ధి కోసం భాగస్వాములు కావాలని, సమాజం సమాజ అవసరాల కోసం కూడా యువత ఆలోచించాలని, డ్రగ్స్ ఇతర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి %జ% ప్రవీణ్ కుమార్ అన్నారు.సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని అన్నారు . చదువులలో రాణిస్తూ మంచి స్థాయికి ఎదగాలని అన్నారు. శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండడం కోసం క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు . చెడు అలవాట్లకు డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలని మంచి ఆలోచనలు సమాజం కోసం ఉపయోగపడే పనులు చేయాలని అన్నారు దేశంలో రాజకీయాలు భ్రష్టు పడుతున్న కాలంలో మంచి రాజకీయాల కోసం యువత ముందుకు రావాలని అన్నారు. రాజకీయాల్లో కూడా స్వార్థం పెరిగిపోయి దేశ అభివృద్ధి ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించే నాయకత్వం లేదు అన్నారు.



సిపిఎం పార్టీ నాయకత్వం నీతిగా నిజాయితీగా దేశ అభివృద్ధి సమాజ అభివృద్ధి కోసం పని చేస్తుంది అన్నారు పుచ్చలపల్లి సుందరయ్య గారి యొక్క వారసత్వాన్ని ముందుకు తీసుకపోవడంలో సిపిఎం ఎల్లవేళలా కృషి చేస్తుంది. సమ సమాజ స్థాపన కోసం జరిగే పోరాట కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని ఆయన అన్నారు ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు టి అనిల్ మల్లేశం ప్రవీణ్ రమేష్ గౌడ్ శ్రీశైలం ఏసోబు క్రీడాకారులు పాల్గొన్నారు

# ఆగపల్లిలో ఎస్ ఆర్ గ్రూప్ అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోండి

తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీ(ణ్రప్రజావాణి లో కలెక్టర్ కి ఫిర్యాదుమంచాల జనవరి 20 (తెలంగాణ పత్రిక):–ఆగపల్లిలో ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ గ్రూప్ అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలి అని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షులు గోడుకొండ్ల ప్రవీణ్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గోడుకొండ్ల ప్రవీణ్ మట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆగపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 191 లో గల 2.22 గుంటల ప్రభుత్వ భూమి,సర్వే నెంబర్ 187 లో గల 33.10 గుంటల భూముల్లో కొంత భాగం ఎస్సార్ గ్రూప్ వెంచర్ వాళ్ళు కబ్జా చేసి పార్కు కోసం కేటాయించారని గతంలోనే ఎన్నోసార్లు అధికారుల దృష్టికి,కలెక్టర్ దృష్టికి తెచ్చిన రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి ప్రభుత్వ భూమిగా వెంచర్లో కొంత భాగం కబ్జా చేసినట్టు తేల్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని సూచిస్తూ రెవెన్యు అధికారులు హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేశారు అని అన్నారు.కాలక్రమేణ వెంచర్ యజమానులు బోర్డుని తొలగించి రోడ్డు పనులను కొనసాగించారని అధికారుల సూచనలను బేఖాతారు చేసి ప్లాట్లు అమ్మడానికి వెంచర్ పనులు వేగవంతం చేస్తున్నారని దీంతో అధికారుల కనుసనల్లోనే ఈ నిర్వాకం జరుగుతోందని ఆరోపించారు.దీనికి ప్రధాన కారణం అందేల శ్రీరాములు బినామీ సామంత రెడ్డి 4.20 ఎకరాల అసైన్డ్ భూమిని కబ్జా చేసి ఫ్లాట్లుగా విక్రయిస్తున్నారని దీంతో అధికారుల అలసత్వం





స్పష్టంగా కనిపిస్తుందని 20 రోజుల్లో మళ్లీ సర్వే చేసి ప్రభుత్వ భూమి హద్దులు ఏర్పాటు చేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గోడుకొండ్ల ప్రవీణ్,కమిటీ సభ్యులు దూసరి లక్ష్మణ్ లు సోమవారం కలెక్టర్ కి ప్రజావాణి ద్వారా మరోసారి విజ్ఞప్తిగా వినతిపత్రం అందజేశారు.

# మతోన్మాద శక్తుల దాడిపై నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

పాలకుర్తి,జనవరి 20(తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జిహెచ్ఎం కంబాలపల్లి రాములు పై మతోన్మాద శక్తుల దాడిని నిరసిస్తూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక ,ఉపాధ్యాయులు. అలాగే సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానో పాధ్యాయులు పైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయ జేఏసీ పిలుపు మేరకు పాలకుర్తి మండలం లోని అన్నీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ పాలకుర్తి మండల శాఖ ప్రధాన కార్యదర్శి దేవగిరి సూర్యప్రకాష్,టిపిటిఎఫ్ పాలకుర్తి మండల శాఖ ప్రధాన కార్యదర్శి పోగు వెంకట్ నర్సయ్య రెండు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు




వేకటేశం, సుధాకర్ , ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాపయ్య, శ్రీనివాసరావు, ఉప్పలయ్య, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన

తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి20)సంగారెడ్డి విద్యానగర్ లో సగర ఉప్పర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ మహెూత్సవం. ... ముఖ్య అధితిగా హాజరై క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ %ా%ముందుగా సగర ఉప్పర సంఘం మహిళలు, సభ్యులు, ఎమ్మెల్యే ను పుష్ప గుచ్ఛంతో సత్కారించి, శాలువాతో సన్మానించారు...ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ. .సగర ఉప్పర సంఘానికి నా పూర్తి మద్దతు ఉంటుంది... మీకు ఎలాంటి సమస్య ఉన్న నేను మీకు తోడుగా ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. .సగర ఉప్పర సంఘా జిల్లా భావనానికి కృషి చేస్తా.గత ప్రభుత్వంలో స్థలం కోసం అప్లికేషన్ పెట్టుకున్నాం. ..ప్రభుత్వం మారింది... అయిన కూడా సంఘ భావనానికి స్థలం కేటాయించడానికి నా కృషి ఉంటుంది.మీ తరుపున పోటానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది... గతంలో వార్డులో పర్యటించి సమస్యలను తెలుసుకొని సాధ్యమైనంత వరకు పరిష్కరించడం జరిగింది..రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకం ప్రవేశ పెట్టి తాగు నీటి సమస్య నుంచి విముక్తి కల్పించంగత ప్రభుత్వంలో మంజురైనా పనులను ప్రస్తుత ప్రభుత్వం క్యాన్సల్




చేసింది గతంలో మంజురైనా పనులు మళ్ళీ ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తా.రానున్న ఎన్నికల్లో మావెంట ఉండి మాకు తోడుగా ఉండాలి మన మంచిని మనం గెలిపించుకుంటే కచ్చితంగా మన సమస్యలు పరిష్కరించుకుంటాం. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సగర ఉప్పర సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మురలీ కృష్ణ, కౌన్సిలర్ రామప్ప, ఉప అధ్యక్షులు రవి, వెంకటయ్య, ఆంజనేయులు, సగరమల్లేశం సగర, గోనే ప్రవీణ్ సగర, శ్రీనివాస్ సగర, పాండు సగర, సాయి కుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఓపెన్ చదరంగం పోటీలో సత్తా చాటిన ఎలిగేడు మండల వాసి - తాటిపెల్లి విశాల్

ఎలిగేడు, జనవరి20, (తెలంగాణ పత్రిక) – ఎలిగేడు మండలానికి చెందిన తాటి పెల్లి విశాల్ ఓపెన్ చదరంగం పోటీలో ప్రతిభ చూపినందుకు మెడల్ బహూకరించారు. ఈనెల 19వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ లోని కర్నూలు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ నిర్వహించిన ఇండియన్ ఓపెన్ చదరంగం పోటీలో ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన తాటి పెల్లి విశాల్ ఓపెన్ ఈ భాగంలో 7 రౌండ్లకు గాను 5 రౌండ్లు గెలిచి ప్రతిభ చాటారు. ప్రతిభ చూపించిన విశాలకు ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ అధ్యక్షులు అయిన సత్యనారాయణ రావు చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మరియు మెడల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ నందకిషోర్, వెంకటగిరి, సీనియర్ కోచ్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ యుటిఎఫ్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ..

పాలకుర్తి జనవరి 20(తెలంగాణ పత్రిక):తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాలకుర్తి శాఖ. సోమవారం రోజు టీఎస్ యుటిఎఫ్ పాలకుర్తి శాఖ ఆధ్వర్యంలో డైరీ నూతన సంవత్సర క్యాలెండర్ను ఎం ఆర్ సి పాలకుర్తి యందు ఎంఈఓ పోతుగంటి నరసయ్య అతిథిగా ఆవిష్కరించడం జరిగింది. మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య మాట్లాడుతూ పెండింగ్ డీఏలను , పాత బకాయిలన్నింటిని మంజూరు చేయాలని ,పిఆర్సి తొందరగా ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరమల్ల బాబయ్య ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, డాక్టర్



వెంకటేశం ప్రధానోపాధ్యాయులు , మధు, బలరాం ,ఉపేందర్, ప్రసాద్ ,సరస్వతి, శౌరీలు ,మంజుల, భాస్కర్ ,రాజశేఖర్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుపైదాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

జగిత్యాల జనవరి 20(తెలంగాణ ప్రతిక):మతోన్మాదంతో ఇటీవల తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై జరిగిన దాడిని ఖండిస్తూ రాయికల్ మండలంలోని, మైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కు చెందిన ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయునిపై దాడి చేసిన ఆగంతకులపై కేసు నమోదు చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు వేముల మధు, కలువకోట కార్తీక్, వేముగంటి గిరిధర్, రాపర్తి నర్సయ్య, సిద్దె గంగరాజం, కొండూరి రజనికాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బోయినిపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ సమక్షంలో "తెలంగాణ పత్రిక" క్యాలండర్ ఆవిష్కరణ

బోయినిపెల్లి. తెలంగాణ పత్రిక. జనవరి 20.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో సోమవారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహేందర్ సమక్షంలో తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ, సమాజంలో ఏలాంటి సమస్య అయిన ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని యూనియన్ బ్యాంక్ మేనేజర్ అన్నారు. ఈ కార్యక్రమం లో సిరిసిల్ల జిల్లా స్టాపర్ రమేష్ రెడ్డి,కరీంనగర్ జిల్లా స్టాపర్ దూస సురేందర్, బోయినిపల్లి మండల రిపోర్టర్ మైలారం మహేష్, చందుర్తి మండల రిపోర్టర్ వంకాయల కార్తీక్ పాల్గొన్నారు.



# స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటిన 'సరస్వతి' విద్యార్థి

రామడుగు జనవరి 20 (తెలంగాణ పత్రిక) : రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న బి.అక్షిత్ స్టేట్ లెవల్ హ్యాండ్ బాల్ పోటీల్లో సత్తాచాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను కరీంనగర్ జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించగా కరీంనగర్ జట్టు తరఫున ప్రాతినిథ్యం వహించిన అక్షిత్ మెరుగైన ఆటతీరుతో జట్టు గెలుపునకు దోహదపడ్డాడు. రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటిన అక్షిత్ ను స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, పీఈటీ సాయికృష్ణ, టీచర్స్ అభినందించారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు...

సిరిసిల్ల, జనవరి 20,(తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర క్రీడా అధికార సంస్థ వారి ఆదేశాముల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆనుమతితో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ ఉద్యోగులకు , భారత ప్రభుత్వం 2024-25 సంవత్సరంనకు గాను అఖిల భారత సివిల్ సర్వీసెస్ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నది. ఇట్టి పోటీలలో పాల్గొనుటకు కేవలం ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే అర్హులు. కావున రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు, సిఫారసు చేయుటకు తేది: 21-01-2025 వ తారీఖు సాయంత్రం 5.00 గంటల వరకు ఈ క్రింద తెలుపబడిన ఆటలలో జిల్లా స్థాయిలో నైపుణ్యత గల ఉత్సాహవంతులైన ప్రభుత్వ ఉద్యోగ క్రీడాకారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 1.అథ్లెటిక్స్(పు/స్త్రీ),2.క్రికెట్(పు),3.చెస్(పు/స్త్రీ),4.క్యారమ్స్(పు/స్త్రీ),5.హాకీ(పు/స్త్రీ), 6.పవర్ లిఫ్టింగ్(పు/స్త్రీ), 7.స్విమ్మింగ్(పు/స్త్రీ), 8.టేబుల్ టెన్నిస్(పు/స్త్రీ), 9.వాలి బాల్(పు/స్త్రీ), 10.వెయిట్ లిఫ్టింగ్(పు/స్త్రీ),11. రెజ్లింగ్ %ఆ% గ్రీకో రోమన్ (పు),12. బెస్ట్ ఫిజిక్ (పు). 13.ఖో %-% ఖో (పు), మరియు 14.యోగ (పు).కావున ఆసక్తి గల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అభ్యర్థులు తేది:21-01-2025 రోజున సాయంత్రం 5.00 గం%××%ల లోపు జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి కార్యాలయములో తమ తమ పేర్లు నమోదు చేసుకోవలసినదిగా కోరనైనది. మరియు ఇట్టి ఎంపికలకు హాజరు అయ్యే వారికీ ఎలాంటి %టా% మరియు %ణా% లు చెల్లించబడవు అని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎ.రాందాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### -ప్రజావాణికి 202 దరఖాస్తుల రాక
### -స్వీకరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



సిరిసిల్ల, జనవరి20,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ప్రజల నుండి స్వీకరించే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు.ఆయా శాఖలకు వచ్చిన అర్జీలు.. రెవెన్యూ శాఖా-89ఎస్.డి.సి. %-% 6ఎంపిడివో ,బొయిన్ పల్లి -1ఎంప్లాయ్ మెంట్ - 7ఎంపిడివో, కోనరావుపేట్ %-% 2మునిసిపల్కమీషనర్,సిరిసిల్ల19ఎంపిడివో,ఎల్లారెడ్డిపేట్2హ్యాండ్లూమ్స్1ఎంపిడివో,తంగళ్ళపల్లి6ఎంపిడివో,వేములవాడ -2ఎడ్యుకేషన్ %-%3ఎస్పిఆఫీస్ %-% 12ఎస్టి కార్పొరేషన్ %-% 5డిఆర్డిఏ %-% 5డిడబ్ల్యూఓ %-% 15మెడికల్ %-% 5మైన్స్ %-% 1అగ్రికల్చర్ %-% 7సివిల్ సప్లై %-% 3 ఎస్సి డెవలప్మెంట్ %-% 1ఎంపిడివో,ముస్తాబాద్ %-% 1సెస్స్ %-% 1ఎంపిడివో,చందుర్తి %-% 1సబ్ రిజిస్టర్ , సిరిసిల్ల %-% 1మునిసిపల్ కమీషనర్, వేములవాడ %-% 1మిషన్ భగిరథ, ఇంట్ర %-%1ఫిషరీస్ %-% 1ప్రొహిబిషన్ %-% 1కో ఆపరేటివ్ %-% 1ఎంపిడివో, ఇల్లంతకుంట -1 మొత్తం %-% 202ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి లో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్..



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో "కాటేపల్లి ప్రీమియర్ లీగ్ "ఆధ్వర్యంలో సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు.12 రోజులు జరిగిన ఈ టోర్నమెంట్ లో వివిధ గ్రామాలనుండి 52 జట్టులు పాల్గొన్నాయి. ఈ పోటీలలో సంగోజీపేట్ గ్రామానికి చెందిన జట్టు మొదటి స్థానం లో నిలిచింది.వీరికి 22వేల 222రూపాయలు ప్రైజ్ మనీ ,కప్ ను నిర్వాహకులు అందజేశారు.అలాగే కాటేపల్లి గ్రామానికి చెందిన జట్టు రెండవస్థానంలో నిలిచింది.ఈ జట్టుకు ద్వితీయ బహుమతి గా 11వేల 111రూపాయలు ప్రైజ్ మనీ,కప్ ను నిర్వాహకులు అందజేశారు. ఈ టోర్నమెంట్ లో మ్యాన్ ఆఫ్ ద సిరీస్ గా బర్ధావల్ కిషన్ నిలిచారు.ఈయనకు నిర్వాహకులు కప్ ను అందించి అభినందించారు. కాటేపల్లి ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్ కు కాటే పల్లి గ్రామస్తులు పెద్ద యెత్తున సహకరించారు.12 రోజుల పాటు ప్రతి జట్టుకు మల్లప్ప పటేల్ స్నాక్స్ అందించారు.అలాగే పనుగంటి బస్వరాజ్ మినరల్ వాటర్ అందించారు.రామాగౌడ్ ఆటగాళ్లకు జర్సిలు ఇప్పించారు.చివరిరోజు కొందరు దాతలు భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం 2025వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 20) ఖమ్మం : మహాత్మ జ్యోతిరావు - సావిత్రిబాయి పులే ప్రాంగణంలో బీసీ సంక్షేమ సంఘం 2025వ సంవత్సర క్యాలెండర్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి క్రిష్ణమాచారి ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరగబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో 56% ఉన్న బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని , రాష్ట్రంలో భర్తీ చేయబోవు నామినేటడ్ పదవులలో బీసీలకు ఎక్కువ అవకాశం ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షుడు గద్దె వెంకటరామయ్య , జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సుగుణ , మహాత్మ జ్యోతిబా పూలే సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళూరి విజయ కుమార్ , గౌరవ అధ్యక్షురాలు రాచమళ్ళ ఉమాయాదవ్ , మహిళా అధ్యక్షురాలు రెడ్డెబోయిన వరలక్ష్మి , గౌడ సంఘం జిల్లా నాయకులు సుదగాని ఉపేందర్ , దొంతగాని వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గున్నారు .

# గొల్లగూడెం లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



తెలంగాణ పత్రిక సదాశివపేట రిపోర్టర్ జనవరి 20) సదాశివపేట మండలంలోని గొల్లగూడెం, నంది కంది గ్రామంలో గొల్లగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాటకాల జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొల్లగూడెం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, సదాశివపేట సీఐ మహేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి డి సి చైర్మన్ రామ్ రెడ్డి బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం సీఐ మహేష్ గౌడుతో కలిసి ఆయన మాట్లాడుతూ%ూ% యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు తీయాలని , భవిష్యత్తులో ఇలా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి సంగారెడ్డి ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి. ఓడిపోయినా ఓటమి వజయానికి నాందిగా భావించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్,నంది కంది గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింటూ గౌడ్, మాజీ సర్పంచులు ఆసిరెడ్డి నాయకులు సునీల్,కొల్కూరి రాజు, గొల్లగూడెం,నంది కంది గ్రామ యువత పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి నిత్యవసర వస్తువులు 50 కిలోల బియ్యం అందజేత

### -ముదిరాజ్ ఆదర్శ యూత్ అధ్యక్షులు తూడి సతీష్



కొడిమ్యాల జనవరి 20. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామానికి చెందిన నమిల కొండ పోచయ్య ఇటీవల మృతి చెందగా, మృతుడి ఇంటి వద్ద ముదిరాజ్ ఆదర్శ యూత్ నల్లగొండ ఆధ్వర్యంలో ముదిరాజ్ యూత్ సభ్యులు, నాయకులు సోమవారం 50 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచయ్య చాలా మంచివారని, ఆయన మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరం ఉన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఆదర్శ యూత్ నల్లగొండ అధ్యక్షులు తూడి సతీష్ ఉపాధ్యక్షుడు రేగుల పరుశురాములు కడకుంట్ల శోభన్ రేగుల తిరుపతి కూన శ్రీనివాస్ ఇండ్ల సతీష్ పిల్లి కొమురయ్య కూన నరేష్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పులు సన్నాక సమావేశంలో భాగంగా




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంతెలంగాణ పత్రిక జనవరి 20మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామం లో డప్పుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో రాచర్ల గొల్లపల్లి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులందరూమాదిగ డప్పు కళా నేతలు పాల్గొన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా డప్పు కళా నేతలు దరువు రమేష్ బరుకుటి విజయ్ అందె సామ్యూల్ మరియు ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది.జనవరి 24 రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేల గొంతులు లక్ష డప్పులు సన్నాక సమావేశానికి సభకు ముఖ్యఅతిథిగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ వస్తున్నారు. కాబట్టి రాజన్న సిరిసిల్ల జిల్లా నలుమూలల ఉన్న మాదిగలు పాల్గొని విజయవంతం చేయగలరని కానాపురం లక్ష్మణ్ మాట్లాడడం జరిగింది. దరువు రమేష్ అట పాటలతో దద్దరిల్లింది. ప్రతి ఒక్కరూ మాదిగ సోదరులు డప్పులు చేత పట్టుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాకు రావలసిందిగా కోరుచున్నాము చర్చించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ విజయవంతం చేయాలని మాట్లాడుకోవడం జరిగింది జై మందకృష్ణ జై మాదిగ ఎమ్మార్పీఎస్ జిందాబాద్ అని నినాదాలు ఇచ్చుకుంటూ కుల పెద్దల సమక్షంలో మాట్లాడడం జరిగింది

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే జిల్లా ఎస్పీ



జనవరి 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదు పై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తామని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దానిలో భాగంగా నేడు 13 ఫిర్యాదులు వచ్చినట్లు మీడియాకు తెలిపారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలు..

### -పాటించవలసిన నియమాలు
### -గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,20) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశానుసారం వెంకట్రావుపల్లి గ్రామం లోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించనైనది ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేయాలని ఆకతాయిలు వేధిస్తే షీ టీం వారికి కంప్లైంట్ చేయాలని అవగాహన కల్పించడం జరిగింది.అలాగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈరోజు బోయినిపల్లి ఆనంద్ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులచే రోడ్డు పై వెళ్లేటప్పుడు పాటించవలసిన నియమాల గురించి అవగాహన కల్పిస్తూ ఆనంద్ విద్యానికేతన్ స్కూల్ నుండి బోయినిపల్లి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఐ పృథ్వీదర్,ఎ ఎస్ ఐ మోతీరామ్, హెడ్ కానిస్టేబుల్ గంగారం, ఉమెన్ పోలీస్, డబ్ల్యూ పి సి పింకీల్ యాదవ్ పోలీస్ సిబ్బంది మరియు ఆనంద్ స్కూల్ విద్యార్థులు స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.

# అన్నదాత ల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

### -సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 20ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎల్లారెడ్డిపేట సంఘ కార్యాలయం నందు అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి గారి చేతుల మీదిగా దీర్ఘకాళిక రుణాలకు సంబందించిన 5గురు రైతులకు గాను 22,00,000/- లక్షల రూపాయలను, నారాయణపూర్, బొప్పాపూర్, సింగారం, చెందిన రైతులకు చెక్కులను అందజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి పరచడం కొరకు దీర్ఘకాళిక రుణాలు పెద్ద ఎత్తున ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా పంపిణి చేయటం జరుగుతుంది అని ఈ సందర్భంగా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి తెలియజేసారురైతులు ఆర్థిక స్వావలంబన సాదించాలంటే వ్యవసాయం తో పాటు దాని అనుబంద రుణాలు అయిన డైరీ,గొర్రెలు ,పట్టు పురుగులు,కోళ్ళపెంపకం,బోరు మోటార్ పైప్ లైన్, ల్యాండ్ డేవలప్మెంట్, కర్శకమిత్ర, ట్రాక్టర్,హీర్వేస్టర్ లకు సహకార సంఘాలకు ఇచ్చే ధీర్గకాళిక రుణాలు వాడుకొని ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమములోసంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లుకోనేటి ఎల్లయ్య, నెవూరి వెంకట నరసింహారెడ్డి, కస్తూరి రామచంద్ర రెడ్డి, ల్యాగల సతీష్, గోగురి ప్రభాకర్ రెడ్డి, గండ్ర ప్రభాకర్ రావు, కనకట్ల సుధాకర్, రైతులు సంఘ సెక్రటరీకిషోర్ కుమార్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామ్మూర్తి చేసి వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలి..

### -తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్మాలు
### -నిర్వహిస్తామని సాయిలు మాదిగ డిమాండ్ చేశారు




(తెలంగాణ పత్రికసంగారెడ్డి 20 జనవరి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సాయిలు మాదిగ అన్నారు వర్గీకరణకు మద్దతు ఇచ్చే వారిని రాష్ట్రం నుంచి ఎలా బహిష్కరిస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు మాలల్లో ఉండబడే కొందరు స్వార్థ పరులే ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణకు అడ్డుపడుతున్నారని వర్గీకరణ న్యాయబద్ధమైనదే దానిని ఎవరు అడ్డుపడ్డ సాధించి తీరుతా మాలల్లో ఉండబడే కొందరు వారి స్వార్థ రాజకీయాల కోసం అమాయకమైన మాల సోదరుల పైన రుద్దడం ఇది సరికాదని ఆయన అన్నారు మందకృష్ణ మాదిగ ని కొట్టి చంపే ధైర్యం ఎవరికి లేదని ఇలాంటి విమర్శలను మానుకోవాలని ఆయన కోరారు అదేవిధంగా ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమంలో భాగంగా ఈనెల 26 తారీకున మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మాదిగ కళాకారులు కవులు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు

# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం ప్రమాదాలు నివారిద్దాం






**-గంభీరావుపేట ఎస్ఐ ఎల్ శ్రీకాంత్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం రోజున కేజీ టు పీజీ స్కూల్ నుండి ప్రధాన రహదారి లో అంబేద్కర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కలిగించినట్లయితే వారి తల్లిదండ్రుల తోపాటు రాబోవు రోజులలో రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటారని భద్రతలోని కొన్ని విషయాలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని ఉండాలని కొన్ని సూచనలు చేశారు అందులో తలకు రక్షణ కవచం హెల్మెట్ అని చెప్పారు ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు తల భాగం కు దెబ్బలు తగిలి మృతి చెందిన సంఘటన నిత్యము జరుగుతుంది అని తెలిపారు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి హెల్మెట్ ధరించాలి వాహన సంబంధించిన అన్ని కాగితాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని మైనర్ పిల్లలకు డ్రైవింగ్ ఇవ్వరాదు మద్యం తాగి వాహనాలు నడపవద్దని రోడ్డు భద్రతలు పాటించాలని ఇంటి నుండి బయటకు ఎలా వెళ్లారో అలాగే ఇంటికి క్షేమంగా చేరడం కోసమే పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రతి ఒక్కరూ తూచ తప్పకుండా వీటిని పాటించాలని ఎస్సై ఎల్ శ్రీకాంత్ అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్ఐ శ్రీకాంత్ ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా సంక్షేమ పథకాల సర్వే...





**-జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20ఈనెల 26వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాల సర్వే పూర్తి పారదర్శకంగా చేపట్టడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం రోజు మోటకొండూర్ మండలం లో ని మాటూరు గ్రామంలో రైతు భరోసా,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఇప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఎంపిక కూడా అంతే ముఖ్యమన్నారు.భూభారతి (ధరణి ) పోర్టల్ నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు.రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ శాంతి లాల్,ఎంపీడీవో ఇందిరా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కెనాల్ బౌండ్రీ అక్రమదారులపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలి

**-అఖిలపక్ష నాయకులు డిమాండ్.**



కోటగిరి (తెలంగాణా పత్రిక) జనవరి 20.కోటగిరి మండల కేంద్రంలో నిజం సాగర్ కెనాల్ బౌండ్రి స్థలాలు పై హద్దులను ఏర్పాటు చేస్తూ కబ్జాదారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం పై ధర్నా నిర్వహించారు. అనంతరం ఇరిగేషన్ అధికారి జూనియర్ అసిస్టెంట్ మోహన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా సందర్బంగా సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ ....ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి సర్వే చేసి కెనాల్ బౌండ్రి ఆక్రమించుకున్న వ్యక్తులపై చట్టరీత్య చర్య తీసుకొని షెడ్లను తొలగించి స్థలాలను కాపాడాలని అఖిలపక్షంగా ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. అఖిలపక్షం నాయకులు కాంగ్రెస్ పార్టీ బీఎస్పీ ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం ఆయకట్టు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఆనంద్ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షులు ఇందూర్ సాయిలు పాల గంగారాం ఎమ్మార్పీఎస్ నాయకులు పోచీరం సిపిఐ నాయకులు నల్లగంగధర్ గుడాల రాములు, రాజు ఆయకట్ట రైతులు ఉమాకాంత్ దేశాయ్ లింగ లింగారాం నాగరాజు కాయిపల్లి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





**-బోలగాని జయరాములు.**
**-కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20 యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లాలో పెండింగ్ ల్లో ఉన్న ఎక్స్ గ్రేషియాలకు నిధులు కేటాయించి బాధితులకు అందించాలని,జిల్లాలో వృత్తి చేస్తున్న ప్రతిగీత కార్మికుడికి సేఫ్టీ మోకులను అందించాలని కోరుతూ సోమవారం రోజున జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన మహా ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు పాల్గొని మాట్లాడుతూ..చేతి చేతివృత్తులలో అతి ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని అట్టివృత్తిని గీత కార్మికులు తమ జీవన ఉపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో మన జిల్లాలో 18 వేలకు పైగా గీత కార్మికులు వృత్తి చేస్తున్నారని,ఈ వృత్తి చేస్తున్న క్రమంలో ఈ సంవత్సర కాలంలో జిల్లాలో రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా 80 మందికి పైగా వృత్తిలో ప్రమాదానికి గురయ్యారని వారందరికీ ఎక్స్ గ్రేషియాలు మంజూరు అయినవి కాని ప్రభుత్వము వాటికి నిధులు కేటాయించకపోవడంతో అట్టి కుటుంబాలు చాలా దీన అవస్థ పరిస్థితులలో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం నిధులు కేటాయించి బాధిత కుటుంబాలకు అందించాలన్నారు.భువనగిరి మండలం నందనం గ్రామంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో శంకుస్థాపన చేసిన తాటి ఈత ఉత్పత్తుల శిక్షణ,నీరా కేంద్రం ఇప్పటివరకు ప్రారంభించకపోవడం చాలా బాధాకరం అని,గత ప్రభుత్వం శిక్షణ కేంద్రానికి కావాల్సిన బిల్డింగు,యంత్రాల ఏర్పాటుకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసిందని ఇప్పుడైనా నీర కేంద్రాన్ని వెంటనే ఈ ప్రభుత్వం ప్రారంభించి గీత కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచాలని కోరుతున్నాము.అదేవిధంగా జిల్లాలో వృత్తి చేస్తున్న 18 వేలకు పైగా గీత కార్మికులకు వృత్తిలో ప్రమాదాల నివారణ కోసం ఇస్తున్న సేఫ్టీ మోకులను అందించాలని.వృత్తి చేస్తున్న ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా మోటార్ సైకిల్ ఇవ్వాలని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలు గా ఇవ్వాలని.వృత్తి చేస్తున్న గీత కార్మికుడు సహజ మరణం పొందిన ఐదు లక్షల రూపాయలు వారి కుటుంబానికి వచ్చేలా గీతన్న బీమా పథకం వర్తింపజేయాలని.ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి.ఈత చెట్ల పెంపకానికి కావలసిన నీటి సదుపాయం ప్రభుత్వమే కల్పించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అన్నింటిని వెంటనే అమలు చేయాలని ఆయాన తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్,గాజుల ఆంజనేయులు,నమిలే మహేందర్,అంతటి అశోక్, జిల్లా నాయకులు మారగోని శ్రీరామ మూర్తి,కొక్కొండ లింగయ్య ,పండాల మైసయ్య, రంగ కొండల్,కొండ అశోక్, బావండ్ల పల్లి బాలరాజు,పులి భిక్షం,ఎర్ర రవీందర్,సీసా కృష్ణ,ఎరుకల బిక్షపతి, చెరుకు బాలరాజు,మారగోని అశోక్,నిడిగొండ బాలరాజు, కుర్మిండ్ల ఈశ్వర్,మిట్ట శంకరయ్య,పబ్బతి మల్లయ్య, బత్తిని సత్యనారాయణ, బీసు సత్తయ్య, పంజాల నరసయ్య చెరుకు మల్లేష్, పరకాల అంజయ్య.పూజారి కుమార స్వామి, పంజాల సైదులు.సూదగాని సత్య రాజయ్య, ఎరుకలి పాపయ్య .బుడిగె బిక్షపతి, బైరి మహేందర్, కూనూరు మహబూబ్ పేట మాజీ సర్పంచులు అబ్బగాని వెంకట్ .గాజుల మల్లేష్,మా టూరు కృష్ణమూర్తి,సూదగాని పర్శరాములు,గడ్డమీది రామచందర్ బాధితులు,తోట ఆంజనేయులు,బొల్లెపల్లి సత్తయ్య,రమేష్, పొన్న గాని సుప్రజ జిల్లా లోని అన్ని మండలాల మండల అధ్యక్షులు కార్యదర్శులు వివిధ సొసైటీ అధ్యక్షులు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుక్కుగూడ హెచ్ఎం రాములపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి20)పాఠశాలల్లో ఉపాధ్యాయుల రక్షణ చర్యలు చేపట్టాలివివిధ పాఠశాలల్లో టీచర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనరంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని, పాఠశాలల్లో ఉపాధ్యాయులకు రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బడ్జీలు ధరించి నిరసన తెలియచేశారు. ఇందులో భాగంగా చేర్యాల పాఠశాలల్లో రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలలో జిల్లా అధ్యక్షులు సోమ శేఖర్, మండల అధ్యక్షులు .రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు యాదగిరి, మీనాక్షి, జనార్దన్, సంగమేశ్వర, కవిత, భవాని, శ్రీలక్ష్మి, నాగేందర్, శోభ, విజయలక్ష్మి,ధనలక్ష్మి తదితరులు నల్ల బాడ్జీలతో నిరసన తెలియచేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు .సోమ శేఖర్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులపై అనుచిత దాడిని ఉపాధ్యాయ లోకం తీవ్రంగా ఖండిస్తుందని. ఉపాధ్యాయుల రక్షణ కొరకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని దాడి చేసిన వారిని చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కంది మండలం

# నేటి నుండి మండలంలో గ్రామ సభలు..



మఠంపల్లి, జనవరి20,(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డుల గురించి గ్రామ సభలు నిర్వహించుచున్నట్లు మండల అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్ తెలిపారు. కావున ప్రజలు గ్రామ సభలకు హాజరు కావాలని కోరారు.

# బస్సు కోసం వినతిపత్రం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20 సిరిసిల్ల జిల్లా బస్సు డిపో మేనేజర్ ప్రకాష్ రావు కి సిరిసిల్ల నుండి గంభీరావుపేట మీదుగా రామాయంపేట వరకు నడుస్తున్న బస్సును నాగంపేట మీదుగా నడపాలని డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు వినతిపత్రం అందించిన వారిలో నాగంపేట మాజీ ఎంపీటీసీ మేర్గు నాగభూషణం రాజన్న కాంగ్రెస్ నాయకులు యెల్లె బాలకృష్ణ నాగంపేట నాయకులు గద్దల గణేష్ బిట్ల దేవరాజు తదితరులు ఉన్నారు

# ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవాలి



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక జనవరి 20మండలంలోని గ్రామంలో రాచర్ల బొప్పాపూర్ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు షేక్ సాబేరా బేగం గౌస్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ యొక్క సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం గుండారం గ్రామంలో వ్యవసాయ ఉత్పత్తులు తడవకుండా భద్రపరచుకోవడానికి గోదాం నిర్మాణం చేయుటకు స్థలం కేటాయింపు కోసం మరియు అలాగే మండలంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసుకోవాలని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేసినారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట్ సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు పొన్నాల తిరుపతిరెడ్డి, దారవత్ గణపతి ,గుల్లపల్లి లక్ష్మారెడ్డి, గంట చిన్న లక్ష్మి, మర్రి నారాయణరెడ్డి, చిట్టి బాలయ్య, మేడిపల్లి రవీందర్, కొంగరి కృష్ణారెడ్డి, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, సుడిది రాజేందర్, మరియు మార్కెట్ కమిటీ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు

# రాజీవ్ స్వగృహ ఇళ్లను కాపాడండి అర్హులైన పేదలకు ఇవ్వండి..

**- సిపిఐ**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 20) రాజీవ్ స్వగృహను కావాలని నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వ ఆస్తులను ధనాన్ని వృధ చేస్తున్నారని ఎంతో మంది పేదలకు తలదాచుకోవటం కోసం గత %ఎం% రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం పేదల కళను సాకారం చేయటం కోసం కట్టుబడి చేసిన రాజీవ్ స్వగృహను నిర్లక్ష్యంతో శిదిలఅవస్థకు చేరినప్పటికి కనీసం పాలకులు పట్టించుకోవటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగ విమర్శించారు. ఈ రోజు సిపిఐ ప్రతినిధి బృందం రాజీవ్స్వగృహ ఇళ్ళను సందర్శించింది ఈ సందర్బంగా సలాం మాట్లాడుతూ భవనలు కట్టి 20సంవత్సరాలు కావస్తున్న నిధులు విడుదల చేయకుండ గత ప్రభుత్వం అడ్డుకుందని పేదలకు ఇళ్ళ కూడ ఇవ్వలేదని సిపిఐ పార్టీ అనేక సార్లు అధికారులకు పాలకుల దృష్టికి తీసుకెల్లాట%శీ% జరిగిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చేసి రాజీవ్ గృహ కల్ప పనులను పూర్తి చేసి తక్షణమే పేదలకు ఇవ్వాలని వేల మంది కుటుంబలు తలదచుకొనే అవకాశం ఉంటుందని ఇప్పటికే ఇళ్ళ కోసం ఇళ్ళ స్థలాలు కోసం అనేక మంది దరఖాస్తు చేసుకున్నారని వీరిలో అర్వలను గుర్తించి పేదలకు ఇవ్వాలని లేకపోతె సిపిఐ పార్టీ రాజీవ్స్వగృహ ఇళ్ళను పేదలకు పంచుతామని హేచ్చరించారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించింది కాబట్టి ఇప్పుడు ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రోజు ముఖ్యమంత్రి %ఎం% రాజశేఖర్రెడ్డి ఆశయాలను సాధించటం కోసం జిల్లా మంత్రులు కృషి చెయ్యలని ప్రభుత్వ ఆస్తులను కాపాడుతూ పేదలకు తలదచుకునే అవకాశం ఇవ్వాలని సాంబాశివారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, త్రి టౌన్ ఏరియా కార్యదర్శి నూనెశేశిధర్, జాలా నర్సింహారావ్, ఎండీ రెహమాన్, %స% శేఖర్నాయక్, %ఎ% చానా, మొహమ్మద్ రఫీ, ఎండీ అదిల్, ఎండీ అతిక్ తదితరులు పాల్గున్నారు..

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ శిక్ష...

గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ 20 సోమవారం గోపాల్పేట మండల కేంద్రంలో ఈరోజు పోలీసు శాఖ వారు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష చేయగా ఇద్దరికీ నేరం రుజువైన కారణంగా శిక్ష వేయడం జరిగింది1.చింతకాయల మౌలాలి తండ్రి పేరు గాలెన్న వయసు 42 సంవత్సరాలు కులం మాదిగ గ్రామం యెదుట్ల,2.బంకల వెంకటేష్ తండ్రి పేరు కొములయ్య నివాసం కేశంపేట గ్రామం రేవల్లి మండలం అను ఇద్దరు గోపాల్పేట పోలీస్ స్టేషన్

## నేర రహిత సమాజానికి పత్రికల పాత్ర
# చాలా కీలకమైనది ఎస్సై సందీప్



కొడిమ్యాలజనవరి 20.తెలంగాణ పత్రిక: కొడిమ్యాల పట్టణ కేంద్రంలో సోమవారంరోజున ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఎస్సై సందీప్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేసేటివిసమాజంలో ఎలాంటి సమస్య అయినా ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని ఎలాంటి రాజకీయ పార్టీకి కొమ్ముకాయకుండా నిజాలను నిర్భయంగా రాస్తూ అతీత కాలంలోనే అనేక మంది పాఠకులను సొంతం చేసుకుందన్నారు. పాఠకుల నుండి విశిష్ట ఆదరణ పొందుతున్న తెలంగాణ పత్రికకు తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తెలంగాణ పత్రిక కొడిమ్యాల రిపోర్టర్ చెన్న దేవేందర్ మార్గం అశోక్. తెలంగాణ పత్రిక తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్. జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్. పాత్రికేయులు టి యు డబ్ల్యు జే.ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపల్లి జలంధర్. కంచర్ల గంగా చారి. కొండూరి ప్రవీణ్ కుమార్. కట్టే కోల రాజేంద్రప్రసాద్. బల్ల చిన్న అంజయ్య .మిత్రులు అంకం మహేందర్ పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలపై అవగాహన కల్పించడంలో
# పత్రికల పాత్ర చాలా ముఖ్యమైనది
### జగిత్యాల డిఎస్పి రఘు చందర్




జగిత్యాల్ డిఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రఘు చందర్ చేతుల మీదుగా తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత, సైబర్ నేరాల పట్ల ప్రజలను చైతన్యవంతులు చేయవలసిన బాధ్యత పత్రికలకు ఎంతో ఉంది. వాహనాలు నడుపుతున్న సమయంలో చేసే తప్పిదాల వలన ప్రాణ నష్టం తో పాటు బాధిత కుటుంబాలకు తీరని బాధను మిగులుస్తాయి.నేర రహిత సమాజానికి పత్రికల పాత్ర చాలా కీలకమైనది అని తెలిపారు.



ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కామిని శ్రీనివాస్, స్టేట్ బ్యూరో పురాణం సురేష్,జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్, జిల్లా బ్యూరో సురేష్, జగిత్యాల నియోజకవర్గం రిపోర్టర్ భూమేష్, జగిత్యాల పట్టా రిపోర్టర్ శేఖర్, కొడిమ్యాల్ మండల్ రిపోర్టర్లు చిన్న దేవేందర్, మార్గం అశోక్, మనోహర్ పాల్గొన్నారు.

# ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష

**(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి20:** కేరళలో సంచలనం సృష్టించిన షారన్ రాజ్ హత్య కేసులో నిందితురాలు గ్రీష్మకు కేరళ కోర్టు మరణశిక్ష విధించింది. 2022 అక్టోబర్‌లో ప్రియుడు షరోన్ రాజ్‌కు విషమిచ్చి హత్య చేసినందుకు దోషిగా తేలిన గ్రీష్మకు మరణశిక్ష విధించింది. అంతేగాకుండా సాక్ష్యాలను నాశనం చేసినందుకు ఆమె మామ నిర్మల్ కుమార్ కు మూడేళ్ల జైలు శిక్ష విధించింది.అయితే ఆమె తల్లి సింధును నెయ్యట్టింకర కోర్టు నిర్దోషిగా ప్రకటించింది.ఇది అరుదైన కేసని,అందువల్ల ఆమె వయసును పరిగణలోకి తీసుకోలేమని చెబుతూ మరణశిక్ష విధించింది. జనవరి 17న గ్రీష్మను దోషిగా నిర్ధారించిన తిరువనంతపురం అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్ట్ వాదోప వాదనలు విన్న తర్వాత కోర్టు 2025 జనవరి 20న గ్రీష్మకు ఆమె మేనమామకు శిక్ష విధించింది. తల్లిని నిర్దోషిగా పరిగణిస్తూ తీర్పునిచ్చింది.



# కోల్‌కతా డాక్టర్ హత్యాచార కేసులో నిందితుడికి జీవితఖైదు

**( తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి20:** ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను కోల్‌కతా కోర్టు దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. తాజాగా అతడికి శిక్ష విధించింది. 31 ఏళ్ల వైద్యురాలి మృతదేహాన్ని గత ఏడాది ఆగస్టు 10న ఆసుపత్రి సమావేశ గదిలో గుర్తించిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన 162 రోజుల తర్వాత కోర్టు నిందితుడ్ని దోషిగా నిర్ధారిస్తూ తీర్పు ఇచ్చింది. దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు జనవరి 18, శనివారం తీర్పు వెలువరించింది. నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. తాజాగా జనవరి 20, సోమవారం అతడికి శిక్ష ఖరారు చేసింది.
నిందితుడికి జీవితఖైదు(మరణించే వరకు జైల్లోనే) విధించింది. 50,000 జరిమానా కూడా వేస్తూ సీల్దా కోర్టు తీర్పునిచ్చింది. ఇక బాధితురాలి కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం ఇవ్వాలని.. పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సీల్దా కోర్టు ఆదేశించింది.



# నారీ నారీ నడుమ మురారి



హీరోశర్వానంద్ నటిస్తున్న తాజా చిత్రానికి 'నారీ నారీ నడుమ మురారి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. శర్వానంద్ నటిస్తున్న 37వ చిత్రమిది. సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను అగ్ర నటులు బాలకృష్ణ, రామ్‌చరణ్ విడుదల చేశారు. 'ముక్కోణపు ప్రేమకథా చిత్రమిది. ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది. శర్వానంద్ పాత్ర గత చిత్రాలకు భిన్నంగా ఉంటుంది. అత్యున్నతసాంకేతిక ప్రమాణాలతోతెరకెక్కించబోతున్నాం' అని మేకర్స్ తెలిపారు. సాక్షి వైద్య, సంయుక్త కథానాయికలుగా నటిస్తున్న ఈచిత్రానికి సినిమాటోగ్రఫీ: జ్ఞానశేఖర్, కథ: భానుభోగవరపు,సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణ సంస్థలు:ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు.

## మౌలిక వసతులు కల్పించాలని
# ఎమ్మెల్యే,ఎమ్మెల్సీకి వినతి




**తెలంగాణ పత్రిక జనవరి 20, జగిత్యాల జిల్లా ప్రతినిధి:** జగిత్యాల పట్టణ పేదలకు నూక పల్లి శివారులో జగిత్యాల అర్బన్ కాలనీ పేరట గత ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలని డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సోమవారం వినతిపత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి అరకొర వసతులతో సుమారు 200 కుటుంబాల వరకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు
మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్సీజీవన్ రెడ్డి తో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో తమ బాధలను చెప్పుకున్నారు కరెంటుకు సంబంధించి ప్యానెల్ బోర్డు కూడా బిగించడం జరిగిందని కొందరు మీటర్లకు కూడా అప్లై చేసుకున్నామని ఇళ్లల్లో మీటర్లు బిగించడానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విన్రత పత్రంలో పేర్కొన్నారు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బొల్లారపు స్వామి. ఎండి ఖలీల్ జంగిల్ గంగాధర్. రాజేష్ సుశీల శివాజీ కిషోర్ విజయ సంతోష్ చందు ఆక్మల్ రాజేష్ వున్నారు,

# ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్

అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతోపాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిది ద్దుతున్నారు'అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన-దర్శకత్వం: మారుతి.



# వరుస దాడులతో బెంబేలెత్తుతున్న నటులు
## బాంద్రా ప్రాంత సురక్షితంపై అనుమానాలు



బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు.
శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.
అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం అతడు ఉంటున్న బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అని ఇప్పుడు సందేహాలు వస్తున్నాయి. ఎందుకంటే ఇప్పటికే ఈ ప్రాంతంలో నివసిస్తున్న బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్ ఖాన్‌పై లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ దాడి జరగడమే కాకుండా.. అతడి మిత్రుడు మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని ఇటీవలే కాల్చి చంపింది. అయితే ఈఘటనలతో ఇప్పటికే బాంద్రా ఏరియా హై అలర్ట్ అవ్వగా.. తాజా ఘటన షాక్‌కి గురిచేసింది.
ముంబైలోని బాంద్రా ఏరియా బాలీవుడ్ సెలబ్రిటీలతో పాటు ప్రముఖుల నివాసాలకు ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సల్మాన్ ఖాన్, సైఫ్ అలీఖాన్‌తో పాటు షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్, రణబీర్ కపూర్, సంజయ్ దత్, రేఖ, జీనత్ అమన్, అనన్య పాండే, ఫర్హాన్ అక్తర్ తదితరులు ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. అయితే లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్‌పై బెదిరింపులతో పాటు ఇప్పుడు సైఫ్‌పై జరిగిన ఘటనలు చూస్తుంటే.. బాంద్రా ప్రాంతం సురక్షితమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ఈ ఘటనలు సీరియస్‌గా తీసుకోకపోతే..భవిష్యత్తులో మరిన్ని సంఘటనలు జరుగనున్నట్లు సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి.

# మిగిలిన వారు సేఫ్‌గా ఉన్నారు : కరీనాకపూర్

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో నటుడి ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాడి ఘటనపై సైఫ్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ టీమ్ స్పందించింది. 'నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో చోరీకి యత్నం జరిగింది. ఓ దుండగుడు సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో సైఫ్ చేతికి గాయం అయ్యింది. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కుటుంబంలోని మిగిలినవారు అంతా సేఫ్‌గానే ఉన్నారు' అని పేర్కొంది. ఈ మేరకు స్టేట్‌మెంట్ విడుదల చేసింది. సైఫ్ అలీఖాన్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన ముంబై క్రైమ్‌బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పరారైన దొంగ కోసం గాలిస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి సీతక్క...



ఏటూరునాగారం(ములుగు) జనవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:సోమవారం ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శభరిష్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావులతో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరంటెండెంట్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్, డి పి ఓ దేవ్ రాజ్, ఎపిడి బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు రాజేందర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లు మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేత...



పోతంగల్ (తెలంగాణ పత్రిక) జనవరి 20. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు రూ, 18 వేలు వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ, జనవరి 21న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల పాదయాత్ర చేపట్టనున్నామని పాదయాత్రకు సంబంధించిన వినతి పత్రం సోమవారం పోతంగల్ పీహెచ్ సీలో మెడికల్ ఆఫీసర్ కు ఆశా కార్యకర్తలు అందజేశారు. వినతి పత్రం అందజేసిన అనంతరం యూనియన్ కార్యదర్శి రేష్మ మాట్లాడుతూ.... ఆశా కార్యకర్తలు అందరూ ఉదయం 10 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకోవాలని ఆశా కార్యకర్తలందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ గౌరవాధ్యక్షుడు నన్నేసాబ్, స్రవంతి, పుష్పలత, నాగమణి, కళావతి, లింగమణి, లత, అనిత, శాంతా, రుక్మిణి, పోశవ్వ తదితరులు పాల్గొన్నారు

# ప్రవేటు హాస్పిటల్ లలో సరైన వసతులు లేవని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



భీమారం జనవరి 20(తెలంగాణ పత్రిక ): మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు జిల్లాలోని ప్రయివేటు ఆసుపత్రులలో జరుగుతున్న అక్రమ వైద్యం,అధిక ఫీజుల వసూళ్లు,కనీస సౌకర్యాలు కూడా లేవని వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కనీస వసతులు కల్పించకుండా ప్రభుత్వం ద్వారా అనుమతులు పొంది ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా కేవలం పేపరు మీద తప్ప ఎలాంటి ఉపయోగం లేకుండా కేవలం డబ్బుల కోసమే ఆసుపత్రు లు నడుపుతూ ప్రజల ప్రాణాల తో ఆడుకుంటున్నారని ప్రజల ఆరోగ్యం గురించి పాటించుకొని హాస్పిటల్ లకు అనుమతులు రద్దు చెయ్యాలని ఫిజుల నియంత్రణ లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నక్క గంగారాం, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గుగ్లోత్ బాలాజీ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి నాగరాజ గాడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రాజశేఖర్,జిల్లా కో ఆర్డినేటర్ బల్ల శ్రీనివాస్,చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్షులు కొమ్ము కుమారస్వామి, కమిటీ సభ్యులు కేషవేని అనిల్ కుమార్,డి. అరుణ్ కుమార్ గతదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇల్లు లిస్టులో గందరగోళం....

- ధనవంతులకు మంజూరి అంటూ ప్రచారాలు ?
- కోట్ల రూపాయల భూములుకలిగిన వారికే మంజూరా ?
- భవనాలు ప్రభుత్వ ఉద్యోగాలు కలిగిన వారికి మంజూరేనా !
- గ్రామాలలో లబ్ధిదారులు లిస్టులు సోషల్ మీడియాలో ప్రచారాలు
- కాంగ్రెస్ కార్యకర్తలకి ఇందిరమ్మ ఇల్లు అంటూ విమర్శలు
- కేవలం 46 మంది ఓటు వేస్తే కాంగ్రెస్ గెలిచిందా !... గ్రామస్తులు
- అసలైన నిరుపేదలకు మంజూరు కానీ ఇందిరమ్మ ఇల్లు
- పంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ కు ఓటు వేయమంటూ తీర్మానాలు
- పంచాయితీ ఆశా వర్కర్లకు సైతం మంజూరంటూ ప్రచారం





అశ్వారావుపేట జనవరి 20 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని మొదటి విడతగా భూమి భవనాలు లేని నిరుపేదలకు స్థలాలు కలిగిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలను అమలు చేసినప్పటికీ కొందరు నాయకులు వారికి నచ్చిన తీరులో వ్యవహరిస్తూ ఆదేశాలను సైతం తొంగోలో తొక్కుతున్నారు నిజానికి గ్రామాలలో నివసిస్తున్న కటిక నిరుపేద కలిగిన వారికి ఐదు లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నామని తెలిపిన విషయం అందరికీ తెలిసిందే కానీ కొందరు కార్యకర్తలు గ్రామాలలోని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను నియమించి వారి ద్వారా నిరుపేదలను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శి మరియు ఆయా గ్రామాల పై స్థాయి అధికారి స్పెషల్ అధికారి మరియు కమిటీ సభ్యుల తుది నిర్ణయాలతో ఎంపిక చేసి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళటం వంటి కార్యక్రమాలు కొనసాగించాలి దీనికి ఆయా శాఖకు సంబంధించిన అధికారుల సైతం సహకరించే విధంగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను ప్రారంభించడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని పేరాయిగూడెం పంచాయతీలోని కొందరు బడా బాబులకు మరియు భవనాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాయంటూ ఒక ప్రకటన సోషల్ మీడియాలో హల్చల్ చేయటంతో అసలైన బాధితులు కాంగ్రెస్ పార్టీ గెలవటానికి అన్ని ప్రయత్నాలు చేశామని కేవలం మొదటి విడతలోని కోట్ల రూపాయల భూములు కలిగిన వారికి మరియు భవనాలు కలిగిన వారికి మంజూరు చేయటం కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు చేయటం వల్లనే ఇలాంటి తప్పుదాలు జరిగాయని కొందరు బాధ్యతలు ఇప్పటికే విమర్శించడం కొనసాగిస్తున్నారు నిజానికి నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రివర్యులు పొంగలేటి శ్రీనివాసరావు పలు కార్యక్రమాల్లో పలకడం జరిగిందని ఇటువంటిది ఒక అశ్వరావుపేట మండలానికి 3500 ఇళ్లను మంజూరు చేపిస్తామని స్థానిక ఎమ్మెల్యే జారీ ఆదినారాయణ ఓ ప్రకటనలో చెప్పినప్పటికీ మొదటి విడతలో బడా బాబులకి మంజూరు చేయటం ఏమిటా అని అసలైన కాంగ్రెస్ కార్యకర్తలు విమర్శించే స్థాయికి చేరుకుంటుంది నిజానికి అశ్వరావుపేట పట్టణంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇల్లు 20 కట్టడం జరిగిందని వీటిలో ఒకటి రెండు ఇప్పటికే కొందరు బాధితులకు అప్పటి ఎమ్మెల్యే మాజీ తాటి వెంకటేశ్వరరావు మంజూరు చేపిస్తామని హామీ ఇవ్వడం మిగిలిన 18 ఇందిరమ్మ ఇల్లు కోసం వందల్లో దరఖాస్తులు రావడం అధికారులకు తలనొప్పిగా జరిగిందని పేరాయి గూడెం డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు కాక ఎందరో నిరహస్తులు ఎదురుచూస్తున్నారని ఇప్పుడు కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు వారికి అనుకూలంగా ఉన్నవారికి ఇల్లు మంజూరు చేయటం దురదృష్టకరంగా ఉందని రేపు రాబోయే పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే పరిస్థితి కూడా లేదంటూ కొందరు బాధితులు ఆయా ప్రాంతాలలో తీర్మానాలు సైతం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం ఏది ఏమైనా కొందరు కాంగ్రెస్ కార్యకర్తల వల్ల రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఎదురుదెబ్బే తగిలే పరిస్థితి కనిపిస్తుందని ఇప్పటికైనా నాయకులు గ్రహించి ఇటువంటి సోషల్ మీడియాలో వస్తున్న డబల్ బెడ్ రూమ్ లిస్టులపే స్పందించాలని వెంటనే దీనిపై ఖండన తెలిపితే కొందర బాధితులకు ఊరట నిస్తుందని మండల ప్రజలు కోరుకుంటున్నారు

### మోదుగు.దేవి
### పేరాయి గూడెం గ్రామం



**గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు గాని ఎటువంటి ఇందిరమ్మ ఇల్లు గాని వచ్చిన సందర్భం లేదు నా భర్త అయినా( మోదుగ రామస్వామి లేటు) మరణించి సుమారు 30 సంవత్సరాలు అయింది నాకు సంతానం ముగ్గురు కుమార్తెలు ఇందరమ్మ రాజ్యంలో ఇందరమ్మ కాలనీ వస్తుందని ఎంతో సంతోషించాను నేటికీ నా పేరు రాకపోవడం దురదృష్టకరం పేరాయి గూడెం గ్రామంలో కోట్ల రూపాయలు భూమి కలిగిన వారికి భవంతులు కలిగిన వారికి ప్రభుత్వ కాలనీ ఇల్లు రావడం ఏమిటో విడ్డూరంగా ఉంది దీనికి స్పెషల్ అధికారి అయిన తాసిల్దార్ గారు మా సమస్యలను పరిష్కరించాలని ఎన్నో మార్లు తిరిగి అలసిపోయి ఉన్నాను ఇప్పటికైనా కాలనీ ఇల్లు వచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని ఎదురుచూస్తున్నాను**

### బొక్క రమాదేవి
### పేరాయి గూడెం గ్రామం



నేను పేరాయి గూడెం గ్రామానికి చెందిన బొక్క వెంకటేశ్వరరావు( లేటు) దుర్గమ్మ కుమారుడైన బొక్క రాంబాబుని వివాహం చేసుకొని సుమారు 11 సంవత్సరాలు కావస్తుంది అప్పటినుండి మేము తాటాకులు ఇంటిలోనే నివాసం ఉంటున్నాము గతంలోనే ఇందిరమ్మ కాలనీ వస్తుందని ఎంతో ఆశగా ఎదురు చూశాము కానీ పేరాయి గూడెం గ్రామంలో ఓ సోషల్ మీడియాలో కాలనీలు మంజూరయ్యాయని పోస్టులు హల్చల్ చేయటం జరిగింది కానీ అటువంటి వాటిలో ఎక్కడా మా పేరు నమోదైన సందర్భంగా కనిపించలేదు భవనాలు కలిగిన వ్యక్తులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని గ్రామంలో భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది ఇటువంటి విషయంపై అధికారులు దృష్టి పెట్టాలి

**ఇట్టి విషయంపై స్థానిక రెవెన్యూ అధికారి ఎమ్మార్వో కృష్ణ ప్రసాద్ చరవాణి ద్వారా వివరణ ప్రయత్నించగా ప్రభుత్వం ఆదేశాల మేరకు సర్వే పూర్తి కాలేదని ఇటువంటి సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు ప్రజలు నమ్మొద్దని ఇటువంటి వాటిలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు**




# పారదర్శకంగా సర్వే చేపట్టాలి: అనితా రామచంద్రన్...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా పారదర్శకంగా సర్వే చేపట్టాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ అన్నారు.సోమవారం రోజు బీబీనగర్ మండలం లోని మహాదేవ్ పూర్, మక్త అనంతారం లో రైతు భరోసా,రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలసి నిశితంగా పరిశీలించారు.మక్త అనంతారంలో నీటి తో చెరువు మునిగి ఉన్న భూములకు రైతు భరోసా వర్తింపజేయడం జరగకూడదన్నారు.వ్యవసాయానికి యోగ్యం కాని భూములను పరిశీలించారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి మార్గదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.సర్వే నంబర్లు లోని రైతులకు సంబంధించిన పట్టా భూములను,అసైన్డ్ భూముల వివరాల నమోదు స్వయంగా పరిశీలించారు. రైతు భరోసాలు అనర్హులు పేర్లు జాబితాలో ఉండకూడదని రాళ్లు,గుట్టలు ఇండ్ల వెంచర్లు,లేఅవుట్ లు,నాలా భూముల వంటివి జాబితా నుండి తొలగించాలన్నారు.వ్యవసాయ



యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని,వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించడానికి నియమించిన టీంలు వ్యవసాయ యోగం కానీ భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించిన ప్రతి విషయాన్ని రిజిస్టర్ స్పష్టంగా నమోదు చేయాలన్నారు,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని తెలిపారు.రేషన్ కార్డు దారిద్రరేఖకు దిగువన ఉన్న పేద కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ



ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల తహసీల్దార్ శ్రీధర్,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,సివిల్ సప్లై అధికారి వనజాత,మండల ప్రత్యేక అధికారి సుహాసిని సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరు పట్టణంలో పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలి

### - కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 20సోమవారం రోజున సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ సమావేశము మొరిగాడి రమేష్ అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ..ఆలేరు పట్టణంలో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారని ఒకే ఇంటిలో రెండు లేదా మూడు కుటుంబాలు ఉండి అవస్థలు పడుతున్నారని,ప్రభుత్వాలు పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని,ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి ఆలేరు పట్టణంలోని పేదలకు మొదటి విడతలో వెయ్యి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఆలేరు పట్టణానికి వివిధ కారణాల రీత్యా అనేక ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి స్థిర నివాసం ఏర్పరచుకున్నారని దశాబ్దాలుగా ఇక్కడ అద్దె ఇళ్లలో నివాసం ఉండి జీవనం సాగిస్తున్నారని ఆలేరు పట్టణం లో దశాబ్దాలు గడిచినప్పటికీ సెంటు భూమి కొనుక్కోలేని పరిస్థితులలో అనేక పేద కుటుంబాలు ఉన్నాయని ఇండ్ల నిర్మాణం కోసం స్థలం లేని పేదలకు వెంటనే ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అయన డిమాండ్ చేశారు.ప్రభుత్వాలు ప్రతి సంక్షేమ పథకానికి అర్హత కోసం తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా చెప్తున్నప్పటికీ గత 15 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేశారని దీనివల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజా పాలన దరఖాస్తులు చేసుకోవడానికి సైతం రేషన్ కార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అరులైన




పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ పట్టణ నాయకులు వడ్డేమాన్ బాలరాజు బొప్పిడి యాదగిరి కాసుల నరేష్ ఘనగాని మల్లేష్ గొడుగు దాస్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించిన జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ



జనవరి 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం నిబంధనలను పాటిస్తూ, వాహనం నడపాలని జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై మల్లేశం సూచించారు.పట్టణం లోని యావర్‌రోడ్ పార్క్ సమీపంలో ట్రాలీ ఆటో డ్రైవర్లకు ఆదివారం జాతీ య రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా యూనిఫాం ధరించాలని, వాహన సంబంధ ధృవపత్రాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని సూచించారు. ప్రమాదాల నివారణలో తమవంతు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోస్టర్ రిలీజ్ చేసి డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శంకర్, హెూంగార్డులు లక్ష్మణ్, సంతోష్, పాషాతో పాటు ట్రాలీ ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

## కృష్ణను పరామర్శించిన ప్రతాప రామకృష్ణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున బిజెపి జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ వాళ్ళ తండ్రి జనార్ధన్ చనిపోయినందున ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ జిల్లా నాయకులు అన్నల్ దస్ వేణు పరామర్శించి ఓదార్చారు వారితో పాటు మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు మద్దుల రాజిరెడ్డి తదితరులు ఉన్నారు

## మానవత్వం పరిమళించే మంచి మనసులకు అభినందనలు



**-ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, 2వేల నగదు సాయం**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 20హుజుర్ నగర్ పట్టణ పరిధిలోనీ చైతన్య కాలనిలో అద్దె గదిలో జీవిస్తున్న కాసార్ల సత్యనారాయణ వృత్తి రీత్యా ఆటో కార్మికుడు రెక్కడితే కానీ డొక్కాడని పరిస్థితిలో జీవితం కొనసాగిస్తున్న తనకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగి సర్జరీ కావడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిన విషయం తెలుసుకున్నా వైస్ చైర్మన్ సంపత్ రేడ్డి తన ట్రస్ట్ సభ్యుల ద్వారా సత్యనారాయణ కుటుంబానికి సోమవారం 50 కేజీల బియ్యం, 2వేల రూపాయల నగదు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడం, సాటి మనిషికి సాయం చేయడంలో ఎప్పుడు ముందు ఉండే వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి అడుగు జాడల్లో మేము నడుస్తూ చేయుతనందిస్తున్నామని, ఈదే విదంగా ప్రతి ఒక్కరు అవకాశం ఉన్నంత వరకు నలుగురికి సహాయం చెయ్యడానికి ముందుకు రావాలి అన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్వీ చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు సులువ చంద్రశేఖర్, పిల్లి శివశంకర్, పారా సాయి, దగ్గుపాటి బాబురావు , రెడపంగు రాము, కస్తాల రవీందర్, కస్తాల సైదులు, పగిడి నాగేంద్రబాబు, ఉ%శీ%డేటి కిషోర్, నాగన్న, నవీన్, , ఇంజమురి జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేస్తాం...

**- మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) జనవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, మహిళా సంఘాల సభ్యులు అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్ సంపత్ రావులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ మహిళా క్యాంటీలను ఏర్పాటు చేస్తున్నామని, మహిళలు అన్ని రంగాలలో ఎదగడానికి ప్రత్యేక చోరువ తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో భాగంగా కార్పొరేట్ కంపెనీల సహాయంతో 8 గ్రామాలను దత్తత తీసుకొని రెండున్నర కోట్ల రూపాయలతో ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగాకొనసాగుతున్నాయని జిల్లాలోని అన్ని గ్రామాలలో రోడ్డు డ్రైనేజీ పనులను చేపట్టి సంవత్సర కాలంలో పూర్తి చేస్తామని అన్నారు. జిల్లా ప్రజలు అనేక సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జిల్లా కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణ పనులు ఐదు కోట్ల 11 లక్షల రూపాయలతో హైటెక్ తరహాలో నిర్మించడంతో పాటు ఏటూర్ నాగారంలో బస్ డిపో ఏర్పాటు కోసం ఏడు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ నాణ్యత తొ పూర్తి చేయాలని సూచించారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతం అభివృద్ధి చెందుతున్నదని యోనిస్కో గుర్తింపు పొందిన రామప్ప తో పాటు లక్నవరం, సమ్మక్క సారలమ్మ జాతర, బొగత జలపాతం పర్యాటకులను ఆకట్టుకునే విధంగా దట్టమైన అటవీ ప్రాంతంలో బ్లాక్ బెర్రీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలోని నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు పొందడానికి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని త్వరలోనేప్రారంభించబోతున్నామని, ఈ శిక్షణ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే ప్రభుత్వ పథకాలు అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు మంచి మనసుతో పనిచేస్తూ ప్రజలలో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ జగదీష్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్లాల్, డిపిఓ దేవరాజ్, ఏపీడి బాలస్వామి, కిసాన్ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:నేటి నుండి 24 వరకు గ్రామ సభలనిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు గాను ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర స్థాయి దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని, 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా ప్రజలు సహకరించాలని జిల్లా తెలిపారు.రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభలో అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని అన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా



గ్రామాల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎం పి డి ఓ లను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన మంత్రి సీతక్క...

ఏటూరునాగారం(ములుగు) జనవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఎల్బీనగర్ గ్రామంలో ఓపెన్ బోర్ వెల్ ప్రారంభం.కార్పొరేట్ సంస్థలు అన్ని మారుమూల గ్రామాలను దత్తత తీసుకోవాలిగత ఐదు నెలల నుండి స్వచ్ఛంద సంస్థలను ములుగు నియోజకవర్గానికి ఆహ్వానించడం జరిగింది..కొన్ని స్వచ్ఛంధ సంస్థలు గ్రామాల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు.ప్రతి గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలిమా ములుగు జిల్లా వెనుకబడిన ప్రాంతం కావున ప్రతి స్వచ్ఛంద సంస్థ సామాజిక బాధ్యతగా మా జిల్లాలోని గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్ళాలి.నిర్మాణ స్వచ్ఛంద సంస్థ 6 లక్షల రూపాయల విలువ గల 130 సైకిళ్లను మారుమూల గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు అందించారు..నిర్మాణ స్వచ్ఛంద సంస్థ వారు ఇప్పటికే ఆరు గ్రామాలను దత్తత తీసుకున్నారు.లి అందరూ మా ములుగు నియోజకవర్గం వైపు చూసి అభివృద్ధి చేయండి అని కోరారు.తేది: 20.01.2025 సోమవారం అనగా ఈరోజున గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సింక్రొని, ఓపెన్ టెక్స్ట్ సంస్థల సహాయ, సహకారాలతో నిర్మాణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క విచ్చేసి విద్యార్థులకు 130 సైకిళ్ళు పంపిణీ చేశారు. అలాగే ఎల్బీనగర్ గ్రామంలో బోర్ వెల్ ప్రారంభించారు.అనంతరం సీతక్క మాట్లాడుతూ సింక్రోని, ఓపెన్



టెక్స్ట్ సంస్థలను సహాయ సహకారాలను అలాగే నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ సేవలను కొనియాడారు. అలాగే ములుగు జిల్లా మారుమూల వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం అని, ఇట్టి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గత కొన్ని నెలల నుండి స్వచ్ఛంద సంస్థలను పిలవడం జరిగిందని అందులో భాగంగా గత రెండు నెలల క్రితం వచ్చి మన ములుగు నియోజకవర్గంలో ఆరు గ్రామాలను దత్తత తీసుకుని, గ్రామాల్లో వెనుకబడిన ప్రజల సమస్యలను అవగాహన చేసుకుంటూ ముఖ్యంగా మారుమూల ప్రాంతాల ప్రజలకు, బస్ సౌకర్యం లేని పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేయడానికి ఎనలేని కృషి చేసిన నిర్మాణ స్వచ్ఛంధ సంస్థ యొక్క సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. అలాగే ములుగు జిల్లాలో కనీస బస్ సౌకర్యం లేని గ్రామాలు, ఆర్థికంగా, నాగరికతకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలను పెద్ద వ్యాపార వేత్తలు, సినీ ప్రముఖులు, కార్పొరేట్ కంపెనీలు అందరూ కూడా దత్తత తీసుకొని గ్రామాలను



అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ములుగు జిల్లాలో విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతుందని గ్రహించిన ప్రతి నెలకోసారి హైదరాబాద్ నందు గల ప్రైవేట్ కంపెనీలతో ఏజెన్సీ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని, అలాగే సరైన అవగాహన లేక వైద్యం అందుబాటులో లేని గ్రామాల్లో మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికీ అయిన అభివృద్ధి చెందిన ప్రముఖులు అందరూ మాములుగునియోజకవర్గంలోని వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, నిర్మాణ స్వచ్ఛంద సంస్థ సభ్యులు మయూర్, ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

సిరిసిల్ల జనవరి20,(తెలంగాణ పత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని జనవరి 26 న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించుటకు, గ్రౌండ్ ను, డయాస్ ను పోలిస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని అన్నారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు ప్రోటోకాల్ ప్రకారం చేయాలని సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారిని, సిరిసిల్ల తహాశీల్దార్ ను ఆదేశించారు.వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్ల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు.వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి,విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, మున్సిపల్ అధికారులను, ఈ వేడుకల్లో జాతీయ భావం పెంపోందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డి.ఈ.ఓ. ఆదేశించారు.జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రసంశ పత్రాలను ప్రధానం చేయుటకు ఇంతవరకు ప్రశంస పత్రములు పొందని ఉత్తమ సేవలందించిన ఉద్యోగులను ఎంపిక చేసి జనవరి 24 లోగా ప్రతిపాదనలు పంపించాలని



అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పి చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డిఓ వెంకటరెడ్డి, డి.పి.ఆర్.ఓ.వి. శ్రీధర్, కమిషనర్ లావణ్య, డీఈవో జగన్మోహన్ రెడ్డి సిరిసిల్ల తహసిల్దార్ ఉమారాణి, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, ఏ.డి. హ్యాండ్లూమ్స్ %ు% టెక్స్టైల్ సాగర్, ఏఆర్.ఆర్.ఐ.లు మధుకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు
# విస్తృత ఏర్పాట్లు :కలెక్టర్





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20:గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రతా (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి శకటాలను ప్రదర్శించాలని కలెక్టర్ సూచించారు. వీటితో పాటు గృహజ్యోతి, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణ మాఫీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ప్రాధాన్యతను చాటేలా శకటాలను ప్రదర్శించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణా భివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, ఫిషరీస్, ఇరిగేషన్ తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ, ఈ నెల 22వ తేదీ లోగా పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. దేశభక్తిని చాటేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఖేలో భారత్ క్రీడోత్సవాలను ప్రారంభించిన మండల విద్యాధికారి

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20.ఎబివిపి కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో 'ఖేలో భారత్' క్రీడోత్సవాలు సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడోత్సవాలకు మండల విద్యాధికారి ఎల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల విద్యాధికారి ఎల్లయ్య, జిల్లా ప్రముఖ్ బి. యన్. గిరి మాట్లాడుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి క్రీడలు విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా వారిలో శారీరక దృఢత్వాన్ని ఏర్పరుస్తాయని, తద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి కలుగుతుందని అన్నారు. ఏబీవీపీ విద్యార్థులలో దేశభక్తిని, సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తుందని, వ్యక్తి నిర్మాణం ద్వారా జాతి పునర్నిర్మాణం జరుగుతుందన్నారు. జ్ఞానం శీలం ఏకత ఆధారంగా వివేకానంద చూపిన మార్గంలో ఏబీవీపీ పని చేస్తుందన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి క్రీడలు మరిన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.




ఈ కార్యక్రమంలో విభగ్ వ్యవస్థ ప్రముఖ్ స్వామి రెడ్డి, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ ప్రత్యూష, మానస, అల్తాఫ్, వందన, సంజన, అర్చన, శివ, శశి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు- పాటించవలసిన నియమాలు
## గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,20): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదేశానుసారం వెంకట్రావుపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు పోలీస్ అక్క ప్రోగ్రాం నిర్వహించనైనది ఇట్టి ప్రోగ్రాంలో విద్యార్థినిలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేయాలని ఆకతాయిలు వేధిస్తే షీ టీం వారికి కంప్లైంట్ చేయాలని అవగాహన కల్పించడం జరిగింది. అలాగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈరోజు బోయినిపల్లి ఆనంద్ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులచే రోడ్డు పై వెళ్లేటప్పుడు పాటించవలసిన నియమాల గురించి అవగాహన కల్పిస్తూ ఆనంద్ విద్యా నికేతన్ స్కూల్ నుండి బోయినిపల్లి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఎస్ ఐ పృథ్వీదర్,ఎ ఎస్ ఐ మోతీరామ్, హెడ్ కానిస్టేబుల్ గంగారం, ఉమెన్ పోలీస్, డబ్ల్యూ పి సి పింకీల్ యాదవ్ పోలీస్ సిబ్బంది మరియు ఆనంద్ స్కూల్ విద్యార్థులు స్కూలు యాజమాన్యం పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు షేర్ ఎన్జీవో కార్యాచరణ సమావేశం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ లో బాల్యవివాహ నిర్మూలనకు షేర్ ఎన్జీవో, జిల్లా స్థాయి శాఖలతో కలిసి కార్యాచరణ. సమాజ ఆరోగ్య అవగాహన, గ్రామీణ వెలుగుదల సంస్థ ( షేర్ ఎన్జీవో) మహబూబాబాద్ జిల్లాను, బాల్యవివాహ రహితంగా మార్చేందుకు నీతి ఆయోగ్, అసోసియేషన్ ఫర్, వాలంటరీ ఆక్షన్ ( ఏవి ఏ) భాగస్వామ్యంలో, జిల్లా స్థాయి సంబంధిత శాఖలతో కలిసి కార్యాచరణ చేపట్టనుంది. ఇందులో అభ్యుదయ మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, పోలీస్ డిపార్ట్మెంట్, ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్ శాఖ వంటి విభాగాలు ముఖ్య పాత్ర పోషించనున్నాయి. ప్రత్యేకంగా బాల సురక్షిత గ్రామాలు ఏర్పాటు చేసి, బాల్యవివాహాలు, పిల్లల అక్రమ రవాణా, శారీరక, మానసిక వేధింపుల నిర్మూలనపై దృష్టి సారించనున్నా రు. స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ స్థాయి బాల రక్షణ కమిటీలతో కలిసి పిల్లలకు




విద్య, నైపుణ్యాభివృద్ధి, రక్షణ అవకాశాలు అందించనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా జిల్లాలోని పిల్లల భద్రత, అభివృద్ధి, బాల్యవివాహ నిర్మూలనకు షేర్ ఎన్జీవో కీలక చర్యలు తీసుకోనుంది.

## ప్రతి ఒక్కరికి ట్రాఫిక్, రోడ్డు నిబంధనపై అవగాహన అవసరం

### - మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం- గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక): ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ రోడ్డు నిబంధనలపై అవగాహన అవసరమని, మైనర్లు వాహనాలను నడపడం అత్యంత ప్రమాదకరమని, మైనర్ డ్రైవింగ్ ను వెంటనే మాన్పించేందుకు వారి తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం గజ్వేల్ ట్రాఫిక్ ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బందితో కలిసి గజ్వేల్ పట్టణంలోని ఇందిరా పార్క్ టీ జంక్షన్ వద్ద యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం



నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 20 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యచందన , సీఈఓ నాగలక్ష్మి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు , మున్సిపల్ కమిషనర్, లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటి లోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్ లో నమోదు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరి కి దరఖాస్తులనుస్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు.

## కవితమ్మ బాహుబలి డైలాగులు మానుకో
# లిక్కర్ మీద ఉన్న శ్రద్ధ పసుపు బోర్డు మీద లేకపాయే

### - పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను గోస పెట్టారు.
### - ఎమ్మెల్సీ కవితపై బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి ఘాటు వ్యాఖ్యలు.




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20:పసుపు బోర్డు ఏర్పాటు పై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఫ్లోర్ లీడర్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. బాహుబలి సినిమా డైలాగులు మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బిజెపి ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీ జే పీ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. త్రిముఖ వ్యూహం పోరాటాలు అంటూ బాహుబలి సినిమా డైలాగులు కొట్టడం ఇకనైనా మానుకోవాలన్నారు. మీకు లిక్కర్ మీద ఉన్న శ్రద్ధ ఏ నాడైనా పసుపు బోర్డు మీద ఉందా అని ఆమె ప్రశ్నించారు. పసుపు రైతుల కోసం పోరాడి తీహార్ జైలుకు వెళ్లినట్టున్నది మీ డైలాగులు చూస్తుంటే నని స్రవంతి రెడ్డి ఎద్దేవా చేశారు. నీవు ఎంపీగా ఉన్న కాలం లో పసుపు రైతుల సంక్షేమానికి ఏ విధంగా పాటు పడ్డారో సమా ధానం చెప్పాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలను గోసపెట్టారని విమర్శించారు.

అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ఆస్తులు కూడ పెట్టుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంట్రాక్టర్లను, వైద్యులను, వ్యాపారవేత్తలను, చివరకు ఆధ్యాత్మిక యోగ గురువు రాందేవ్ బాబాను కమిషన్ల కోసం వేధించిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రతిరోజు పసుపు బోర్డు గురించి ఆలోచించే ఎంపీ అరవింద్ గురించి కవిత మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. మీ తండ్రి కే సీ ఆర్ గురువైన డి. శ్రీనివాస్ కుమారుడు అరవింద్ కు రాజకీయాలు తెలియవనడం సిగ్గుచేటు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ లు ఎర్రం సుధీర్, ఆకుల హేమలత శ్రీనివాస్, మధు, మమత, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

### కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు-సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 20 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 300 మంది స్థానికులు పాల్గొన్నారు. ముందుగా ఎస్పీ గారు మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు. అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి,ట్రాఫిక్ సిగ్నల్స్ యొక్క నిరంతర పనితీరు మరియు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ



సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు. కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పా టుకు నిధులు సమకూరుస్తామని అన్నారు. వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు మరియు పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలని అన్నారు. అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

## యాదగిరిగుట్ట టు వలిగొండ మరియు వెంకటాపురం వేములకొండ నుండి మచ్చ గురి గుట్ట వైపు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 20.: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి పాలు పూల .రాములు గౌడ్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. యాదగిరిగుట్ట టు వలిగొండ నుండి మత్స్యగిరి గుట్టకు వయా వెంకటాపురం వేములకొండ గ్రామాలకు నుండి యాదగిరిగుట్ట కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వెంకటాపురం మరియు వేములకొండ గ్రామస్తులు కోరినారు..



## ఏజెన్సీలో ఆదివాసీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

### ఐదు వందల మంది ఆదివాసులతో భారీ ర్యాలీ



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి. 20 : ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఆదివాసుల ఆరాధ్య దైవం కొమరం భీం విగ్రహానికి జిల్లా కన్వీనర్ పర్షిక సతీష్, డివిజన్ అధ్యక్షులు టింగ బుచ్చయ్య కలిసి పూలమాలవేసి అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ జండా ఊపి ర్యాలీ నిర్వహించారు. ఐ.టి.డి.ఏ ఏటూరు నాగారం వరకు 500 ఆదివాసులతో ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఐటీడీఏ లో ధర్నా నిర్ణయించడం జరిగింది. ఆదివారం సమస్యల పరిష్కారానికై ఆది వాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో షెడ్యూల్ ఏరియాలో జీ.ఓ ఎం.ఎస్ నెం.3 తో 29 శాఖల పై మినీ అసెంబ్లీ అయినటువంటి ట్రైబల్ అడ్వైజర్ కమిటీలో మరియు అసెంబ్లీ తీర్మానం చేసి చట్టంగా మార్చాలని ఐ.టి.డి.ఏ పి.ఓకి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనేం శ్రీనివాస్, ఉయిక శంకర్ , దనసరి రాజేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపుందించారు. అయినప్పటికీ ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫ్లమయ్యాయి అని వాపోయారు. 5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టం అమల్లో ఉన్నప్పుడు ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల అభివృద్ధి చేసే క్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదివాసుల పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించమని అడిగితే ఫారెస్ట్ అధికారులతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దౌర్జన్యంగా దుర్మార్గంగా వ్యవహరించి పోడు భూములను నుంచి గెంటివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసులు సాగు చేస్తున్న పోడుపోములకు పట్టాలివ్వాలని కోరారు. నీటి సౌకర్యం లేని ఆదివాస భూములకు పంట బోర్లు త్రీఫేస్ కరెంటు సౌకర్యం కల్పించాలని అన్నారు. గిరిజన సొసైటీలకు క్యూబిక్ మీటర్ కు 220 రూపాయల నుంచి 450 రూపాయలు పెంచాలని కోరారు. ఇసుక గిరిజన సొసైటీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి. ఏజెన్సీ ప్రాంతంలో గవర్నమెంట్ డిపార్ట్ మెంటు ఉన్న ప్రభుత్వం ఉద్యోగాలన్నీ ఆదివాసి యువతీ యువకులతో భర్తీ చేయాలని మరియు ఆదివాసి హక్కులు చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్శ కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,ఏటూరు నాగారం మండల అధ్యక్షులు పాయం భారతి, వాజేడు మండల అధ్యక్షులు లోడిగే నరసింహారావు, మంగపేట మండల అధ్యక్షులు కురుసం శివ శంకర్,ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోదే బోయిన సురేష్, గోపి, మీడియం అర్జున్, తుర్స చంటి, సుధాకర్, మయుబాద్ మహబూబాద్ జిల్లా నాయకులు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం మార్చి నుంచి నైని బ్లాక్ నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తాం

### - గత సంవత్సరం జూలై 24న జరిగిన చర్చలు ఫలించాయి
### - ఒరిస్సా సీఎం మోహన్ చరణ్ మాంజితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 20 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం : నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర సీఎం మోహన్ చరణ్ మాంజీ తో డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ఓ లేఖను ఆయనకు అందజేశారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా సీఎం కార్యాలయం నుంచి అద్భుతమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన ప్రగాఢ కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. గత సంవత్సరం జూలై 24న మీతో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయాలి. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోంది, దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ ఈ పి ఎస్ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది. 1.5.2024 న ఎం ఓ సి కార్యదర్శి రాసిన లేక ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉంది. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ హండప్ప/బని నాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్లచేసేందుకుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు. ఈ విజ్ఞాపన మీద సానుకూలంగా స్పందించిన ఒడిశా సీఎం పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## నియోజకవర్గంలో సీసీ రోడ్డు లేని పల్లెలుగా తీర్చి దిద్దడమే నా లక్ష్యం

### - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట, జనవరి20(తెలంగాణ పత్రిక):తొగుట మండలంలో ఎన్ఆర్ ఈజీఎస్ 67లక్షల నిధులతో పలు గ్రామాలలో సోమవారం సీసి రోడ్ల పనులకు కొబ్బరికాయకొట్టి ప్రారంభించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తోగుటలో ఉన్న చందాపూర్ 10 లక్షలు, ఎల్లారెడ్డిపేట10 లక్షలు, పెద్ద మాసాన్ పల్లి 15 లక్షలు, బండారుపల్లి 10 లక్షలు, ఘనపూర్ 10 లక్షలు, జెప్తిలింగారెడ్డిపల్లి 12 లక్షలు మంజూరు అయినయన్నారు. నియోజవర్గలోని సీసీ రోడ్డు లేని పల్లెలుగా తీర్చి దిదడమే లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్ ఎస్యుఐ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న జరిగే "హలో మాదిగ చలో హైదరాబాద్ "ను జయప్రదం చేయండి

### మాదిగ సంక్షేమ సంఘం, రామవరం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 20 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం గా ఆగస్టు 01, 2024 నా ఎస్సీవర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునిచ్చింది.కానీ ఎస్సీ వర్గీకరణ అమలు విషయంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తున్నందున. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుటకు ఫిబ్రవరి 7 తారీఖున జరుగు సంస్కృతిక .ప్రదర్శన వెయ్యి గొంతులు– లక్ష డప్పుల కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు . ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాదుకు కదిలి రావాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం మాదిగ సంక్షేమ సంఘం ఆఫీస్(రామవరం) నందు ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు మాదిగల గుండె చప్పుడు అయిన డబ్బులతో రామవరం సెంటర్లో దండోరా వేస్తూ ప్రచారం చేయుటకు ప్రతి మాదిగ బిడ్డ సకాలంలో హాజరై మాదిగ జాతి రుణం తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము."హలో మాదిగ చలో హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ప్రచారం చేయుటకు త్వరలో అందరితో చర్చించి కార్యక్రమాన్ని ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, కూరగాయల శ్రీనివాస్,డప్పు కుమార్, తిప్పారపు ఎల్లయ్య, మన్నెంపెల్లి మోహన్, ఇల్లందుల పోచయ్య, పెరిక కిరణ్, జంగం కృష్ణ, చాట్ల రామకృష్ణ, నమిల్ల శేఖర్, రామచందర్, మద్దికుంట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తొగుట మండలంలోని ఆరు గ్రామాలకు 67 లక్షల నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం

### - దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొగుట, జనవరి 20, (తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం తొగుట మండలంలోని ఆరు గ్రామాలలో 67 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చందాపూర్ గ్రామా నికి 10 లక్షలు, ఎల్లారెడ్డిపేటకు 10 లక్షలు, పెద్ద మాసాన్ పల్లికి 15 లక్షలు, బండారుపల్లికి 10 లక్షలు, ఘనపూర్ కు 10 లక్షలు, జెప్తిలిం గారెడ్డిపల్లి కి 12 లక్షలు నిధులతో పనులు ప్రారంభించామని, నియోజ వర్గలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేస్తానని, పల్లెలలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యం పని చేస్తానని తెలిపారు. గత పదేళ్ల కాలంలో దుబ్బాక నియోజకవరాన్ని పూర్తిగా వెనుకబాటుకు గిరిచేశారని, దుబ్బాక కు వచ్చే నిధులఎన్నిటిని సిద్దిపేట, గజ్వేల్, సిరిసిల్లకు తరలించి దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధికి నోచుకోకుండా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో నే దుబ్బాక నియోజకవర్గానికి సుమారు 40 కోట్ల నిధులు మంజూరు చేయించుకొని దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశామని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్ ఇన్చార్జి మంత్రి కొండా సురేఖల సహకారంతో రాబోయే రోజుల్లో దుబ్బాక నియోజకవర్గానికి మరిన్ని నిధులు మంజూరు చేయించుకొని నియోజ కవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రక టించిన ఆరు గారెంటీలలో ఇప్పటికే కొన్ని అమలు చేశామని ఈ నెల 26 నుండి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి నిరుపేదలకు ఉపయోగపడే పథకాలను ప్రారంభిస్తామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, చిలివేరి రాం రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాలమల్లు, గంటా రవీందర్, యెన్నం భూపాల్ రెడ్డి, కుంబాల శ్రీనివాస్, చందా సత్తయ్య. కుంభం బాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లింగాల కృష్ణ, సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శి వివేకానందుడు!



కొండపాక, జనవరి19, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి, కొండపాక శ్రీ సత్య ప్రశాంత్ నికేతన్ జూనియర్ కాలేజీలో స్వామి వివేకానంద జయంతి, సాయి ప్రశాంత్ నికేతన్ ఉత్సవాలు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కాలేజీ చైర్పర్సన్ పూర్ణిమఅధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త సిద్దురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరానికి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత అనేక మంచి కార్యక్రమాలు చేసి సమాజానికి దిక్చూచిగా నిలవాలని తెలియజేశారు. నేడు యువత సమాజంలో అనేకమైనటువంటి మాదకద్రవ్యాలకి, డ్రగ్స్ కి, చెడు వ్యసనాలకి అలవాటు పడి వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అలా కాకుండా మన మీద ఆశలు పెట్టుకొని ఉన్న తల్లిదండ్రులకి తోడుగా నీడగా ఉండాలని తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్ర అడ్వైజర్ చంటి మాట్లాడుతూ యువత చదువుకునే వయసులోనే చదువుపై ధ్యాస ఉంచకుండా ఇతర మైనటువంటి వాటిపై శ్రద్ధ చూపించడం వలన వారి భవిష్యత్తు అంధకారమవుతుందని, తెలియని ఆడవారితో మగవారితో పరిచయాలు పెంచుకుంటూ చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఫోన్ల ద్వారా ఎక్కువ సమయాన్ని వృధా చేస్తున్నారని, ఫోన్లో పై పెట్టే సమయాన్ని చదువుపై పెట్టి బంగారు భవిష్యత్తుని సంపాదించుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శాసనసభ సినిమా హీరో ఇంద్రసేన, డైస్ ఫిలిం డైరెక్టర్ హర్ష, శ్రీనిత, యువ కేంద్ర కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి, అకౌంటెంట్ కిరణ్ సునైన, రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, అనురాధ, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.

### సీఎం. రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం– జనవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం కు చెందిన, సుంచ వెంకటేశ్వర్లు కు, తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి సహాయ నిధి 70 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య , లావణ్య వెంకన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బొల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్, దేస్య మండల నాయకులు, తోలం అనంత రావు లు చెక్కును మూకుమ్మడిగా అందజేశారు.

## ఆ ఉద్యోగాలు చట్టభద్ధమేనా..!?

- తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగ నిర్వహణ..!?
- ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నమా..!?
- మైనారిటీ వర్గాల్లో చర్చకు దారి తీసిన ఉద్యోగాల వ్యవహారం..!?
- ఉద్యోగులకు వేటు పడనుందా..!?
- సంచలనం సృష్టించబోతున్న తెలంగాణ పత్రిక కథనం..!



కుకునూరుపల్లి, జనవరి 20,(తెలంగాణ పత్రిక): ఈ రోజులలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం మామూలు విషయం కాదు. తీవ్రమైన పోటీ ఉన్న ఈ రోజులలో ఉద్యోగ సాధన అనేది కత్తి మీద సాముచేయడం లాంటిదే. ఇలాంటి పరిస్థితులలో ఉమ్మడి కొండపాక మండలంలో కొంతమంది తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం గమనార్హం. ముస్లిం మైనారిటీ వర్గంలో కొందరు వ్యక్తులు విద్యాశాఖ, పోలీస్ శాఖల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగాలు సాధించారు. ముస్లిం మైనారిటీల్లో దూదేకుల, షేక్, లబ్బన్, సయ్యద్ ఇలా కొన్ని వర్గాలు ఉంటాయి. అందులో కొంతమంది ఉద్యోగాలు సంపాదించే క్రమంలో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు సాధించారని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. సయ్యద్ అనే ముస్లిం మైనారిటీ వర్గం ఓసీ కేటగిరికి చెందుతుందని, ప్రభుత్వం గతంలో చాలా మందికి ఓసీ కేటగిరి కింద కుల ధ్రువీకరణ పత్రాలు జారిచేసింది. పాఠశాలలో చదువుకున్నంతవరకు వారు ఓసీలుగా ఉన్నట్టు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వచ్చేటప్పటికి వారికి ఆశ పెరిగి ఓసీలుగా ఉన్నటువంటి వారు తాము షేక్ బీసీ, లబ్బాన్ బీసీలము అని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని, ప్రభుత్వ ఉద్యోగం పొందాల్సిన అసలైన నిరుద్యోగులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పదేళ్ల నుండి ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని జీత భత్యాలు, ఇతరత్ర ప్రభుత్వం నుండి పొందాల్సిన అన్ని లాభాలు పొందారు. ఈ తతంగంపై ఒక వ్యక్తి ప్రభుత్వ శాఖలకు సమాచారం చేసుకున్నట్లు, అక్రమ ప్రభుత్వ ఉద్యోగాలు అని నిరూపించే అన్ని ఆధారాలు సేకరించినట్లు మైనారిటీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతుంది. ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడంతో పాటు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి ప్రభుత్వ ఉద్యోగం పొందడం చట్ట రీత్యా నేరమని కొంతమంది బహిరంగంగానే చర్చించు కుంటున్నారు. అలా ఉద్యోగం పొందిన కుకునూరుపల్లి మండలం లో ఉండడం గమనార్హం. సేకరించిన వ్యక్తి త్వరలో ప్రభుత్వ ఉన్నత్తాధికా రులకు అన్ని ఆధారాలతో నివేదిక సమర్పించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకవేళ ప్రభుత్వానికి నివేదిక అందితే, ఆధారాలు లభిస్తే ప్రభుత్వం వారిపై చర్యలు తీస్కొని ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారిని జైలుకు పంపే అవకాశం లేకపోలేదు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగం సంపాదించుకున్న వ్యక్తులు జైలు ఊచలు లెక్కపెట్టడం కూడా తప్పదనే వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తుంది. అలా తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారు ఎవరో తెలియాలంటే సమాచారం సేకరించిన వ్యక్తి మీడియా ముందుకు వచ్చే రోజు కోసం అందరం వేచి చూడవల్సిందే. చూడాలి మరి ఏమి జరగనుందో.

### దమ్మన్నపేటలో పోలీస్ అక్క ప్రోగ్రాం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 20:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో గంభీరావుపేట పోలీసు వారి ఆధ్వర్యంలో"పోలీస్ అక్క" ప్రోగ్రాం నిర్వహిచారు ఇందులో భాగంగా సైబర్ క్రైమ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పొఖ్సో ఆక్ట్, షి టీమ్, గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి.:.మల్చలం లింగమయ్య.



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 20, తెలంగాణ పత్రిక.: ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామ సీనియర్ నాయకుడు మల్చలం లింగమయ్య తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని నేడు చౌదర్ గూడా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అప్లికేషన్లు పెట్టుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్లు ఆహార భద్రతా కార్డుల స్వీకరణ అభ్యంతరము కొరకు తేదీ 21/1/2025 (నేడు ) చౌదర్ గూడా గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించనున్న గ్రామసభలో రేషన్ కార్డు లేని వాళ్ళ ఇందిరమ్మ ఇండ్ల గురించి అప్లికేషన్ పెట్టుకునే వాళ్ళు ఉదయం 10 గంటల నుంచి స్వీకరణ ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది ఎంపీడీవో స్వరూప



కొడిమ్యాల జనవరి 20. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం రోజున ఎంపీడీవో స్వరూప ఆధ్వర్యం లో తెలంగాణ దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో నిత్యం పాలుపంచుకుంటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది అని తెలిపారు. తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సూపరింటెంట్ కే సురేందర్ సీనియర్ సహాయకులు బింగి సురేష్ జూనియర్ సహాయకులు శివకృష్ణ, టైపిస్ట్ మధుసూదన్ సిబ్బంది, తెలంగాణ పత్రిక కొడిమ్యాల రిపోర్టర్ చెన్న దేవేందర్ మార్గం అశోక్.తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్. జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్. పాత్రికేయులు టి యు డబ్ల్యు జే ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపల్లి జలంధర్,కంచర్ల గంగాచారి, కొండూరి ప్రవీణ్ కుమార్,కట్టె కోల రాజేంద్రప్రసాద్,బల్ల చిన్న అంజయ్య పాల్గొన్నారు.

## కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి (ములుగు), జనవరి 20, (తెలంగాణ పత్రిక):అక్రమంగా కబేళాలకు తరలిస్తున్న 34 గోవులను భజరంగ్ దళ్ శ్రేణులు ములుగులో పట్టుకున్నారు. సోమవారం తెల్లవారుజామున రాజీవ్ రహదారిపై ములుగు వద్ద సిద్దిపేట వైపు నుండి హైదారాబాద్ లోని కబేళాలకు గోవులను తరలిస్తుండగా భజరంగ్ దళ్ శ్రేణులు పట్టుకున్నారు. ఈ గోవులను పోలీస్ స్టేషన్ కి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఈ 34 గోవులను గోశాలకు తరలించినున్నట్లుగా భజరంగ్ నేతలు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీగా చట్టాల అమలుతో గోవద నిర్మూలనకు కృషి చేస్తుండగా అక్రమార్కులు మాత్రం అవేవి పట్టించుకోకుండా యధేచ్ఛగా తరలిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం ఈ తరలింపుకు అడ్డుకట్టవేసేలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ గోవులను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బజరంగ్ దళ్ శ్రేణులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ సీనియర్ పాత్రికేయులు వి సత్యనారాయణను సోమవారం గజ్వేల్ కాంగ్రెస్ నేతలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఊడెం శ్రీనివాసరెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జంగం రమేష్ గౌడ్, మహమ్మద్ అజ్గర్, బైరం రమేష్, డప్పు గణేష్, పూజారి శ్రవణ్ తదితరులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.



### నిర్వాసితులకు ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని

# కలెక్టర్ కార్యాలయం ముందు డిబిఎఫ్ ధర్నా

**- నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు.- తుర్కబంజెరు పల్లివడ్డెరుల ప్లాట్ లకు పొజిషన్ చూపించాలి- డిబిఎఫ్ జాతీయకార్యదర్శి పి.శంకర్**

దుబ్బాక ప్రతినిధి, జనవరి20(తెలంగాణ పత్రిక):మల్లన్న సాగర్ భూ నిర్వాసితు లకు ఇందిరమ్మ అత్మీయ భరొసా పథకాన్ని వర్తింప చేయాలని నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్)జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు.మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఉపాధి హమి పథకం, అర్ అండ్ ప్యాకెజిని పూర్తి స్థాయి లో అమలు చేయాలని డిమాండ్ చెస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో సోమవారం సిద్దిపేట జిల్లా కార్యాలయం ముందు నిర్వాసితులు ధర్నా నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎఓ కు వినతిపత్రం సమర్పించి చర్చించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితు లకు గత నాలుగు సంవత్స రాలుగా ఉపాధి హమి పనులు కల్పించకుండా ఉపాధి హమి చట్టాన్ని ఉల్లంఘించారన్నారు. ఉపాధి హమి పనులు కల్పించకపొవడం వల్ల ప్రస్తుతం ప్రభుత్వం కూలీలకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులు కాకుండా పొయార న్నారు.ఇటీవల మున్సిపాలిటీ లలో కలిపిన గ్రామాలకు ప్రత్యేక పరిస్థితులలో అమలు చెస్తున్నట్లే మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్, కొండపొచమ్మ సాగర్ తదితర ప్రాజెక్ట్ ల భూ నిర్వాసితులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాల న్నారు.ప్రభుత్వమే భూమిని స్వాధీనం చెసుకున్నందున నిర్వాసితులు భూమి లేని కూలీలుగా మారారన్నారు. భూ సేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం అర్అండ్అర్ ప్యాకెజిని వేముల ఘాట్ పరిధిలోని తుర్క బంజెరెపల్లి కి చెందిన 44 మంది వడ్డెర కులస్తులకు ప్లాట్ లను రిజిస్ట్రేషన్ చెసి మూడు సంవత్సరాలు



దాటిన నేటికి పొజిషన్ చూపించలేదన్నారు. 16 వందల మంది మల్లన్న సాగర్ నిర్వాసితులకు ప్లాట్ లను చూపించలేదన్నారు. దాదాపు600 మందికి అర్ అండ్ ప్యాకేజీ అమలు చెయలేదన్నారు.దాదాపు 800 మంది ఒంటరి మహిళలకు అర్అండ్అర్ ప్యాకెజి అమలు చేయకుండా గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. 400 ఎకరాలకు నష్టపరిహారం నేటికి అందించలేదన్నారు. ఒంటరి మహిళలకు, 18 సంవత్సరాలు నిండిన కొంత మంది వయోజనులకు సైతం అర్అండ్అర్ ప్యాకెజిని అమలుచేయలేదన్నారు.జాబ్ కార్డులు మా వద్ద మా పనులు ఎక్కడ.పనులు కల్పించాలని,ఇందిరమ్మ అమృత భరోసా పథకం కింద నిర్వాసితులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలని,అర్ అండ్ ప్యాకేజి అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ ధర్నాలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి బ్యాగరి వేణు ,హైకొర్టు న్యాయవాది దివాకర్ నిర్వాసితులు నర్సింలు, కనకయ్య, రుక్కయ్య, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

### నాపై నమ్మకముంచి గెలిపించిన నియోజకవర్గ

# ప్రజలకోసం అహర్నిశలు పనిచేస్తా

**సారంగాపూర్ మండలంలో పలు పనులకు శంఖుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 20:– సోమవారం సారంగాపూర్ మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు జాం నుండి బీరవెల్లి వయా గోడిసెర కి.మీ 5/900 వద్ద రూ. 1.85 కోట్ల పిఎంజీఎస్వై నిధుల ద్వారా బ్రిడ్జి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం 850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తనను ఆశీర్వదించిన నియోజకవర్గ ప్రజలు కోసం అహర్నిశలు శ్రమిస్తానన్ని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి నియోజకవర్గానికి రావాల్సిన వాటా తెస్తామన్నారు. నియోజక వర్గంలో ప్రతీ మారుమూల గ్రామాలకు రోడ్డు, త్రాగునీరు కనీస సౌకర్యాల కల్పన కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి, సిద్దగురు ఆశ్రమ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఆలూరు గ్రామంలో ఇప్పటివరకు రూ. 7కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అనంతరం సారంగాపూర్ మండలం బోరిగాం గ్రామంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. మండలంలోని మలక్ చించోలి గ్రామంలో రూ. 25 లక్షల కేంద్రప్రభుత్వ ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులకి సైతం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో



జిల్లా బీజేపీ నాయకులు మెడిసెమ్మ రాజు, రాం శంకర్ రెడ్డి, విలాస్, సాగర్ రెడ్డి, ఎల్లయ్య, మధు, విజయ్, రాజేశ్వర్, చారి, రాజ రెడ్డి , పోతన్న, భోజన్న, చిన్నయ్య, నర్సయ్య, విజయ్, రాజేశ్వర్, తో పాటు కార్యకర్తలు, ఆయాగ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శి వివేకానందుడు!



కొండపాక, జనవరి19, (తెలంగాణ పత్రిక):కొండపాక మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి, కొండపాక శ్రీ సత్య ప్రశాంత్ నికేతన్ జూనియర్ కాలేజీలో స్వామి వివేకానంద జయంతి, సాయి ప్రశాంత్ నికేతన్ ఉత్సవాలు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో కాలేజీ చైర్పర్సన్ పూర్ణిమఅధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త సిద్దురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరానికి స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత అనేక మంచి కార్యక్రమాలు చేసి సమాజానికి దిక్సూచిగా నిలవాలని తెలియజేశారు. నేడు యువత సమాజంలో అనేకమైనటువంటి మాదకద్రవ్యాలకి, డ్రగ్స్ కి, చెడు వ్యసనాలకి అలవాటు పడి వారి ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, అలా కాకుండా మన మీద ఆశలు పెట్టుకొని ఉన్న తల్లిదండ్రులకి తోడుగా నీడగా ఉండాలని తెలియజేశారు. రోటరీ క్లబ్ తెలంగాణ జాయింట్ సెక్రెటరీ వైద్యనాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే యువత ప్రధాన పాత్ర పోషించాలని, విద్యా వైద్యం ప్రభుత్వ పథకాల మీద కూడా అవగాహన కల్పించడానికి ప్రభుత్వాలకి యువత సహకరించాలని తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్ర అడ్వైజర్ చంటి మాట్లాడుతూ యువత చదువుకునే వయసులోనే చదువుపై ధ్యాస ఉంచకుండా ఇతర మైనటువంటి వాటిపై శ్రద్ధ చూపించడం వలన వారి భవిష్యత్తు అంధకారమవుతుందని, తెలియని ఆడవారితో మగవారితో పరిచయాలు పెంచుకుంటూ చాలామంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఫోన్ల ద్వారా ఎక్కువ సమయాన్ని వృధా చేస్తున్నారని, ఫోన్లో పై పెట్టే సమయాన్ని చదువుపై పెట్టి బంగారు భవిష్యత్తుని సంపాదించుకోవాలని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శాసనసభ సినిమా హీరో ఇంద్రసేన, డైస్ ఫిలిం డైరెక్టర్ హర్ష, శ్రీనిత, యువ కేంద్ర కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి, అకౌంటెంట్ కిరణ్ సునైన, రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, అనురాధ, ఉపాధ్యాయినిలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.

## ఫీల్డ్ వెరిఫికేషన్ వివరాలు తనిఖీ చేసిన కలెక్టర్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, రూపొందించిన వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. చందూర్, అక్బర్ నగర్, రుద్రూర్ గ్రామాలను కలెక్టర్ సోమవారం సందర్శించారు. స్థానిక అధికారులతో భేటీ అయ్యి, ఆహార భద్రత (రేషన్) కార్డులు, రైతు భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించిన వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్ ద్వారా వారి పేర్లు ఎక్కడైనా రేషన్ కార్డులో ఉన్నాయా లేవా అన్నది నిర్ధారించుకోవాలని సూచించారు. అక్బర్ నగర్ శివారులోని భూములతో పాటు, రుద్రూర్ బస్టాండ్ వెనుక భాగాన 897 నుండి 957 వరకు గల సర్వే నెంబర్లలోని భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి పంటలు సాగు చేయకుండా వ్యవసాయేతర అవసరాలకు భూములను వినియోగిస్తుండడాన్ని, లే అవుట్ చేసి ప్లాట్లుగా మార్చడాన్ని గమనించిన కలెక్టర్, అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ యోగ్యంలో లేని భూములను పక్కాగా గుర్తించాలని, క్రాప్ బుకింగ్, భువన్ యాప్ ల సహాయంతో వెరిఫికేషన్ చేయాలన్నారు.అధికారులు సేకరించిన క్షేత్రస్థాయి వివరాలతో కూడిన రిజిస్టర్లను తనిఖీ చేసి, గ్రామ సభల నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా పకడ్బందీగా గ్రామ సభలు నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, చందూర్ ఎంపీడీఓ నీలావతి, తహసీల్దార్ శాంతా, ఇతర అధికారులు ఉన్నారు.

## లక్ష డబ్బుల 1000 గొంతులతో ఎమ్మార్పీఎస్ మహా ధర్నాను విజయవంతం చేయండి

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డి రాము**



తెలంగాణ పత్రిక:జనవరి 20: ఆళ్లపల్లి మండలం: హైదరాబాదులో జరగబోయే ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ మహాధర్ణకు మద్దతుగా ఆళ్లపల్లి మండలం నుంచి ఎస్సీ మాదిగలు చలో హైదరాబాద్ ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దొడ్డి రాము మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చినా మాదిగలను చిన్నచూపు చూస్తున్నాయని ఎస్సీ వర్గీకరణ గురించి ఎన్నోసార్లు ధర్నాలు చేసిన మా మాదిగలకు అన్యాయమే జరుగుతుందని అన్నారు 30 సంవత్సరాల నుంచి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసిన మా గోడు వినిపించట్లేదని తెలిపారు ప్రతి ఒక్కరాజకీయ పార్టీ మాకు అన్యాయమే చేస్తుందని పేరుకు మాదిగలకు ఏదో ఒక పదవి పడేసి ఎస్సీ వర్గీకరణను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు హైదరాబాదులో జరగబోయే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఫిబ్రవరి 7న తలపెట్టిన ఎమ్మార్పీఎస్ మహా ధర్నాకు మద్దతుగా ఆళ్లపల్లి మండలంలోని ఎస్సీ మాదిగలు అధిక సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.ఎమ్మార్పీఎస్ మండల నాయకులు.కేసరి శివ, కంచర్ల ప్రసాద్,కేసరి సంతోష్ కే కన్నయ్య,డి శ్రీను,డి రమేష్,కే కోటేష్,డి సత్యం,బి నాగయ్య,కే రాజు,కే సమ్మయ్య,కే సమ్మయ్య,కే చక్రి,డి చరణ్,కే కిరణ్,బి పెద్దముత్యం,ఎస్సీ మాదిగలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**- ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం**

**- గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక):అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డును మంజూరు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచాక స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉన్న సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై అధికారంలో ఉన్నాం కాబట్టి ఎన్నికలలో ఓడిపోతే ప్రజలలో చులకన అయిపోతామని, అవహేళన అయిపోతామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 తేదీతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసం మరొక్కసారి ప్రజలను మోసం చేయడానికి ఊరికి 20 రేషన్ కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుంటామంటే ఊరుకోబోమని ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డు కోసం 12 లక్షల మంది ప్రజా పాలనలో అప్లికేషన్ పెట్టుకుంటే ఆ అప్లికేషన్లను ఎం దుకు పరిశీలించడం లేదని ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించారు, కేవలం లక్ష మందికి మాత్రమే రేషన్ కార్డుల ఇచ్చి చేతులు దులుపుకునే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు. 28వ తేదీ నుండి గ్రామసభల్లో రేషన్ కార్డుల కోసం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రజలను కోరారు. అంతేకాకుండా వృద్ధులకు వితంతువులకు, 6000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల మంది కొత్త పెన్షన్ల కోసం అప్లికేషన్స్ పెట్టుకోగా ఇప్పటివరకు ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇచ్చిన దాఖలాలు లేవని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. అంతేకాకుండా రుణమాఫీ కానీ రైతులు ప్రతి గ్రామంలో 150 మందికి పైగా ఉన్నారని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో 100 శాతం రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, గజ్వేల్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, మర్కుక్ ఎంపీపీ పాండు గౌడ్, గజ్వేల్ కో ఆప్షన్ మెంబర్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడిని అవమానపర్చిన
# నిందితులను కఠినంగా శిక్షించాలి

### - హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్

దుబ్బాక ప్రతినిధి, జనవరి20(తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం మండలం పహాడిషరీఫ్ పోలీస్ స్టేషను పరిధిలోని తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు దళితుడైన రాములు పై దాడి చెసి కాళ్ళు మొక్కించుకొని ఆవమాన పరిచిన నిందితులపై కఠిన చర్యలు తీసుకొవాలని దళిత బహుజన అంబేద్కర్ విద్యారి సంఘం నేత, హైకొర్టు న్యాయవాది ఎద్దు దివాకర్ డిమాండ్ చేశారు. దళిత ప్రధానొపాధ్యాయుడు రాములు పై దాడి చెసి అవమాన పర్చిన అయ్యప్ప స్వాములను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయు లు చేసిన నిరసనకు సంఘిబావంగా సొమవారం డిబిఎఫ్ అధ్వర్యంలో సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్ లో ప్రదర్శన చేశారు.భారత్ నగర్ లో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా దివాకర్ మాట్లాడుతు పాఠశాలలలో మత విశ్వాస కార్యక్రమాలు నిర్వహించకుండా ఎపి ప్రభుత్వం లాగా తెలంగాణ ప్రభుత్వం సైతం జిఒ తీసుకరావాలన్నారు. గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దళితుడైన రాములు సార్ పై మతోన్మాద మూకలు అయ్యప్ప స్వాముల ముసుగులో పథకం ప్రకారం ఉద్దేశపూర్వకం గా దాడి చెసి బెదిరింపులకు పాల్పడి అయ్యప్ప స్వాముల కాళ్ళను టిచర్ తో మొక్కించుకొని, క్షమాపణ చేప్పించి అవమాన పరిచిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ 2024 డిసెంబర్ 21న విద్యార్థులను లెక్కలు అప్పచెప్పాలని అడిగిన పాపానికి, సరిగా లెక్కలు చెప్పనందుకు, విద్యార్థిని పక్కకు నిలబెట్టిన%శీ%దుకు ప్రతిగా, కాలితో అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని తన్నాడనే దుష్ప్రచారం చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి డిసెంబరు 23 వతేదీ వరకు ఒక మురాను సమీకరించి, పథకం ప్రకారం ప్రధానోపాధ్యాయుడి పై దాడి చేసి, క్షమాపణ చెప్పినా వినకుండా, అక్కడున్న మాలను ధరించిన విద్యార్థి, ఇతర స్వాములు అనబడే వారి కాళ్లకు మొక్కించడం అత్యంత హేయమైన చర్య అన్నారు.ఆ పాఠశాలలో వందలాది మంది విద్యార్థులు ఉండగా ఈ సంఘటన జరగడం ఉపాధ్యాయుల యొక్క మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీస్తుందన్నారు.అంతేకాకుండా ఈ సంఘటన జరిగినప్పుడు విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, లేకుండా హిందుత్వ సంఘాలు, స్వాములు అనే వాళ్ళు ఈ విషయా న్ని పూర్తిగా తమ పరిధిలోకి తీసుకొని , కొట్టడం, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, భయభ్రాంతు లకు గురి చేయడం, చట్ట వ్యతిరేక మైనదని అవమానవీయమైన దన్నారు.విద్యార్థులు తమ కాళ్ళ మీద తాము నిలబడాలని, సమాజంలోని ఎలాంటి మూడ విశ్వాసాలకు బానిసగా మారి, శిరస్సు వంచడం, కాళ్ళను మొక్కడం వంటి మూఢ నమ్మకాల తదితర పనులు చేయకూడదని చెప్పే ఉపాధ్యాయుల చేతనే విద్యార్థుల కాళ్లు మొక్కించడం, దాని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేయడం, కుట్రపూరితంగా పథకం ప్రకారం దాడిగా పరిగణించాలన్నారు. దాడిలో పాల్గొన్న నిందితులపై నమోదైన (ఎఫ్ఐఆర్ నెంబర్ 682/2024,తేది 29-12-2024) కేసులో నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.పాఠశాలలు శాస్త్రీయ భావన లను పెంపొందించాలని, ప్రధానంగా విద్యార్థులలో, సమాజంలో, శాస్త్రీయ భావనలని, ఆలోచన పెంపొందించాలి.పాఠశాలలొ ఎలాంటి మత విశ్వాస కార్య కలాపాలు చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జివొ ను తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతన జిఓ తీసుకవచ్చి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలొ మత విశ్వాస, విద్వేష కార్యక్రమాలను ఆరికట్టాలన్నారు.ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్ర మంలో డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా నేతలు భీమ్ శేఖర్, బ్యాగరి వేణు, ముంద్రాయి సంజీవ్, పొతరాజు శంకర్, బెజ్జంకి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

### -రాజగోపాల్ పేట ఎస్సై ఆసిఫ్ -రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నంగునూరులో ర్యాలీ





నంగునూరు, జనవరి 20 (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, సిబ్బందితో కలిసి సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. అంతకు ముందు నంగునూరు వీధుల గుండా హెల్మెట్ ధరించాలి, సీట్ బెల్ట్ పెట్టుకోవాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఐ ఆసిఫ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. రోడ్డుపై ఎడమవైపు నడవాలని, మైనర్ లు డ్రైవింగ్ చేయవద్దని తెలిపారు. ప్రతి వాహన దారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ పెట్టుకోవాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందన్నారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఒక రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, తేరుకోలేని క్షోభకు గురి చేస్తుందన్నారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, వై. రామ గోపాల్ రెడ్డి, నగేశ్, గందె రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# టీఎంఎం ముంబై 2025లో సిద్దిపేట రన్నర్స్ ప్రాబల్యం



నంగునూరు/ సిద్దిపేట, జనవరి 20 (తెలంగాణ పత్రిక):ప్రఖ్యాతి చెందిన టాటా ముంబై మారథాన్ (టీఎంఎం) 2025 పూర్తి మారథాన్ (42.195 కి.మీ.ల) రేసును సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ కు చెందిన పది మంది సభ్యులు ఆదివారం విజయవంతంగా పూర్తి చేశారని సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కత్తుల బాపు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు ఎన్.రాజు, జి.అశోక్,హరి, రమేశ్, గోపాల్, జీవన్ రెడ్డి, శ్రవణ్ రెడ్డి, లింగారెడ్డి, మల్లేశం,శ్రీనివాస్ లు భారతదేశంలోని ప్రతిష్టాత్మక రన్నింగ్ ఈవెంట్లలో ఒకటైన టాటా ముంబై మారథాన్ లో పాల్గొనడం సిద్దిపేటకు గర్వకారణమని తెలిపారు. టాటా ముంబై మారథాన్ ప్రపంచం నలుమూలల నుండి దిగ్గజ అథ్లెట్లను, రన్నింగ్ అభిమానులను ఆకర్షిస్తుందని తెలిపారు. ఈ మారథాన్ బాంద్రా-వోర్లి సీ లింక్, మరైన్ డ్రైవ్ వంటి ముంబై లోని ప్రసిద్ధ చిహ్నాలను కవర్ చేస్తుందన్నారు. కఠినమైన కోర్సుతో అందరికీ శారీరక సహన పరీక్షగా ఈ మారథాన్ నిలుస్తుంది అని తెలియజేశారు. అంతేకాక ఈ ఈవెంట్ ఏకతను ప్రోత్సహించి, ఫిట్‌నెస్‌ను పెద్ద స్థాయిలో ప్రదర్శిస్తుందని చెప్పారు. ఈ మారథాన్ లో భాగస్వామ్యం పాల్గొనే వారి వ్యక్తిగత విజయాలను మాత్రమే కాకుండా, సమాజంలోని అనేక మందిని ఆరోగ్యకరమైన, చురుకైన జీవనశైలిని అవలంబించడానికి ప్రేరేపిస్తుందని వివరించారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ ప్రఖ్యాత కార్యక్రమానికి సిద్ధం కావడానికి గొప్ప అంకిత భావాన్ని, క్రమశిక్షణను చూపారని తెలిపారు. సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ తన సభ్యులకు మద్దతు ఇవ్వడంలో సిద్దిపేటలో రన్నింగ్ సంస్కృతిని ప్రోత్సహించడంలో అంకిత భావంతో పనిచేస్తుందని తెలిపారు. టాటా ముంబై మారథాన్ (టీఎంఎం) 2025 పూర్తి మారథాన్ (42.195 కిమీ) రేసులో పాల్గొన్న రన్నర్లకు అభినందనలు తెలియజేశారు. రాబోయే ఈవెంట్లలో వారు మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# పెద్ద తూప్రాలో బిఆర్ఎస్ నూతన కమిటీ ఏర్పాటు
## .... కార్యక్రమంలో పాల్గొన్న దిద్యాల శ్రీనివాస్



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 20,తెలంగాణ పత్రిక.. నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం పెద్దతూప్ర గ్రామములో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దిద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యములో పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. పెద్దతూప్ర నూతన కమిటీ ఏర్పటులో బగంగా బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గా మైల విద్యాచరణ్ ని ఉపాధ్యక్షుడు గా జాజిమొగ్గల రాజు, కేతావత్ శ్రీనాథ్ ని, కోశాధికారి గా దిద్యాల శ్యామ్ ని ప్రధాన కార్యదర్శి గా అంకం శ్రీశైలం యాదవ్, ఎస్.సి సెల్ అధ్యక్షుడు గా నల్లోల్ల మహేష్, ఉపాధ్యక్షుడు గా మోడీ కరుణాకర్, యువత అధ్యక్షుడు గా అంగోత్ మహేందర్ ని ఉపాధ్యక్షుడు గా దిద్యాల సురేష్,అంకం రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి గా బొగ్గుల విజయ్ గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి వెంకటయ్య రాజు, సి దాసు, డి నరసింహ, అంకం కుమార్,డి నరేష్, డి శశికాంత్, అంకం రవి, ఎన్ చెన్నకేశవ్,ఎన్ కృష్ణ, ఎం.డి ఆజం, సయ్యద్ కథీర్, మోడీ రాములు, కె అరవింద్ తధితరులు పాల్గొన్నారు.

## అపరిచితుల మాటలు నమ్మి మోసపోయి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు
# - సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై కళాశాల విద్యార్థినులకు అవగాహన



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గర్ల్స్ విద్యార్థినిలకు సోమవారం మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం బృందం సభ్యులు ఏఎస్ఐ శ్రీరాములు, కానిస్టేబుల్ మహేష్ లు మాట్లాడుతూ ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాద్యతాని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, కానిస్టేబుల్ మహేష్, కాలేజ్ ప్రిన్సిపల్ అనిత, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందికి 17 వేల జరిమానా

### గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందికి 17 వేల రూపాయల జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 30 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 30 మందికి 17 వేల రూపాయల జరిమాన విధించారని తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# వ్యవసాయ రంగ అభివృద్ధిలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది మండల వ్యవసాయ అధికారి పర్ల పెల్లి జ్యోతి.



కొడిమ్యాల జనవరి 20. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సోమవారం రోజున మండల వ్యవసాయ అధికారి పర్ల పెల్లి జ్యోతి ఆధ్వర్యంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ అగ్రికల్చర్ అధికారి అధునాతన వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతన్నలకు అవగాహన కల్పించే అక్షరమాలలు పత్రికలు మండల వ్యవసాయ అధికారి పర్ల పెల్లి జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో నిత్యం పాలుపంచుకుంటు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయటంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనది అని తెలిపారు.తెలంగాణ పత్రిక పాఠకులకు యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యవసాయ కార్యాలయ సిబ్బంది తెలంగాణ పత్రిక కొడిమ్యాల రిపోర్టర్ చెన్న దేవేందర్ మార్గం అశోక్.తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ కాముని శ్రీనివాస్. జిల్లా స్టాపర్ కళ్లెం శ్రీనివాస్. పాత్రికేయులు టి యు డబ్ల్యు జే ఐ జేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పర్లపల్లి జలంధర్,కంచర్ల గంగాచారి, కొండూరి ప్రవీణ్ కుమార్,కట్టే కోల రాజేంద్రప్రసాద్,బల్ల చిన్న అంజయ్య పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...

### బి జె పి మండల పార్టీ అధ్యక్షులు రమేష్



కేసముద్రం ప్రతినిధి, జనవరి 20( తెలంగాణ పత్రిక)సోమవారం కేసముద్రం మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన పునూతల రమేష్ ఎన్నికైన సందర్భంగా మండల సర్వసభ్య సమావేశం స్థానిక గణపతి మినీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన ఉప్పునూతల రమేష్ కు మండల పార్టీ బాధ్యతలు అప్పజెప్పినారు. అనం తరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన బూత్ అధ్యక్షులు మండల కార్యవర్గ సభ్యులు జిల్లా నాయకులు భారతీయ జనతా పార్టీ గతంలో కన్నా మరింత మెరుగుపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో వార్డు స్థాయి నుండి సర్పంచు, మరియు ఎంపీటీసీ, జడ్పిటిసి, నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కౌన్సిలర్లు అధిక సంఖ్యలో గెలిపించుకుంటామని వారు అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ యువతను మరియు సీనియర్లను అందరిని గౌరవిస్తూ ఏకతాటిపై తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పజెప్పినందుకు తూచా తప్పకుండా న్యాయం చేస్తానని అన్నారు. అనంతరం రమేష్ కు పార్టీ శ్రేణులు శాలువాలతో సత్కారం చేసి మిఠాయిలు పంచినారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మాధవ పెద్ది శశివర్ధన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వల్లప్ప వెంకటేశ్వర్లు ,జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రడం వెంకన్న, అసెంబ్లీ కన్వీనర్ వేముల కొమ్మాల్ రెడ్డి, ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వర చారి , బోనగిరి ఉపేందర్, లంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, జమ్ముల గోపాల్ రెడ్డి, ఎల్లబోయిన కరుణాకర్ ,మల్యాల రాములు, దేవి రెడ్డి, కాట వెంక రెడ్డి, ప్రేమ్ కుమార్, వెలుపుల ఐలయ్య, బెజ్జం సురేష్, వీరభద్రా చారి, బొల్లోజు వీరాచారి, బండి వెంకన్న ,భానోత్ సంపత్, చంద్రకళ, సింగంశెట్టి మధుకర్, కొండపల్లి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా వచ్చిన డబుల్ బెడ్ రూమ్ లకు వెంటనే పట్టాలు ఇవ్వాలి

### గజ్వేల్ ఐఓసీ కార్యాలయం వద్ద డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల నిరసన



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 20, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ పట్టణంలో గల (ఐఓసీ) ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కార్యాలయం వద్ద సోమవారం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం మహతి ఆడిటోరియంలో లాటరీ పద్ధతి ద్వారా డబుల్ బెడ్ రూమ్ వచ్చినవారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేస్తూ ఐఓసీ కార్యాలయం వద్ద బైఠాయించారు. నాలుగు గంటల పాటు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల నినాదాలతో ఐఓసీ కార్యాలయ ఆవరణ మార్మోగింది. పరిస్థితిని గమనించిన అధికారులు సమస్యను పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోత్ సైదా లబ్ధిదారులతో సంప్రదింపులు జరిపి మాట్లాడారు. సమస్యకు పరిష్కారం జరిగే హామీ లభించేంతవరకు ఆందోళన విరమించేది లేదని లబ్ధిదారులు బేస్ నుంచి కూర్చున్నారు. ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని నచ్చచెప్పి గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు వందలాదిగా పాల్గొన్నారు.

## మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రాజు.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20 ఆర్మూర్ పట్టణంలోని మునిసిపాల్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సోమవారం మున్సిపల్ కమిషనర్ రాజు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 24 వరకు జరిగే ప్రతి వార్డుల్లో సమావేశంలో అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## అధైర్య పడొద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు.: అజ్మత్ అలీ

దుబ్బాక ప్రతినిధి, జనవరి20(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలు రాష్ట్రంలోని అర్హులైన ప్రజలకు, అందిస్తుందని ఎన్ ఎస్ యుఐ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ అలీ అన్నారు.సోమవారం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ సారథ్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల కు శ్రీకారం చుడుతూ అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సంవత్సరాలు గడిచిన రేషన్ కార్డులు అందించకపోవడం వారి సమస్యలను, పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తదని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాజిరెడ్డి, ఎన్ఎస్యుఐ పట్టణ అధ్యక్షులు సాయి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన నీళ్ల పంచాయితీ-ఎమ్మెల్యే సైతం స్పందించకపోతే ఎలా..!?







నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 20:- ఖానాపూర్ పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో ముఖ్యంగా సి5, సి6 బ్లాక్ లలో నీటి వసతి లేకపోవడంతో నానా అవస్థల పాలవుతున్నామని సోమవారం ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ కి డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు వినతిపత్రం సమర్పించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో దాదాపు 12వ వార్డు కి సంబంధించిన కుటుంబాలే ఎక్కువ ఉండడం వల్ల ఆ కాలనీకి కౌన్సిలర్ పదవి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఎమ్మెల్యే వచ్చినప్పుడు నీటి సమస్య ఉ ందని ఉన్న బోర్లు పాడైపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని కాలనీవాసులు చెప్పుకొచ్చామన్నారు. ఇకపోతే మిషన్ భగీరథ నీళ్లు సైతం వారానికి ఒకసారి రావడం వల్ల తీవ్ర నీటి సమస్య ఎదుర్కొంటున్నామని తెలపడంతో మూడు బోర్లు వేయిస్తానని ఎమ్మెల్యే మాట ఇచ్చారన్నారు కానీ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు బోర్లు వేయించలేదు దానివల్ల నీటి సమస్యతో చాలా ఇబ్బందులకి గురవుతున్నామని ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబుల్ బెడ్ రూమ్ కాలనీకి నేటి సదుపాయాన్ని కల్పించడంతోపాటు కాలానికి కౌన్సిలర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు...

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 20: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 34 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.



# వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం (ములుగు) జనవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం లోని రవాణా శాఖ కార్యాలయం లో శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమములో రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతొ కలసి హెలిమెంట్లను పంపిణీ చేశారు. ఈ సదర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగాద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో



కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సదర్భంగా హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించాల్సిన అవశ్యకతను తెలియజేస్తూ, పలువురికి హెల్మెట్ లు అందజేశారు. రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లా లో నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డి ఎస్ పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ఆధ్వర్యంలో ఇంపాక్ట్ మొదటి రోజు కార్యక్రమం విజయవంతం.

### -1000 కి పైగా కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఎస్సి,ఇంటర్ విద్యార్థులు.

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20.లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కళాభారతి ఆడిటోరియంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ మోటివేటర్లు వజ్జ మహేందర్,నలిని,లాబిశెట్టి మహేష్,వజ్జ నవనీత విద్యార్థులకు అవగాహన ను కల్పించడం జరిగింది...జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని, కష్టపడితే ఏదైనా సాధించవచ్చునని విద్యార్థులకు నమ్మకాన్ని కల్పించారు. ప్రణాళికాయుతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని,ఓటమికి కృంగిపోకూడదని దృఢ సంకల్పంతో ముందుకు వెళితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షులు లయన్ చిలువేరి మారుతికి కళాశాలల యాజమాన్యాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ ఎస్పీ సాయి చైతన్య విద్యార్థులకు డ్రగ్స్ వల్ల




ఎదురయ్యే సమస్యలను తెలియజేసి ఎవరు కూడా డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అలాంటి తప్పుడు మార్గాలలో వెళ్లే వారికి చట్టపరంగా శిక్షలు పడుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మన్,కో చైర్మన్ లయన్ ఉప్పల హరిధర్ లయన్ కైలాస్ భూపేష్,రీజియన్ చైర్మన్ విజయానంద్,ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్,లైన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి,క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్,నోడల్ అధికారి షేక్ సలాం,ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,సదాశివరెడ్డి,సత్యనారాయణ,నవీన్,లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాలు నివారించవచ్చు:ఎస్సై బి.రామ్మోహన్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 20:ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ అన్నారు. సోమవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థులతో మండల కేంద్రంలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అలాగే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని ఇస్తే వారి వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అలా చేసిన వారిపై ఈ కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం

పాలకుర్తి/తొర్రూరు (తెలంగాణ పత్రిక):కత్తితో దాడి చేసి హత్య ప్రయత్నం చేసిన సంఘటన. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మాడురు గ్రామానికి చెందిన మంద యాకమల్లు తండ్రి పేరు సోమనర్సయ్య అను అతనిని ఆదివారం సాయంత్రం సుమారు 8:30 గంటల ప్రాంతంలో పాల కేంద్రం వద్ద కత్తితో దాడిచేసి హత్య ప్రయత్నం చేసిన పెద్ద వంగర మండలం కోరిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చిరంజీవి తండ్రి పేరు సుదర్శన్ అను అతను దాడి చేశాడని తెలుసుకున్న పోలీసులు ఈ రోజు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

## పట్టణాభివృద్ధికి అవిశ్రాంతంగా కృషి చేస్తా.వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం.

### శంకుస్థాపన సభల్లో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 20 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధికి, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీలోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటంతో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహదారిలో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటుపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించబడుతున్న కొత్తగూడెంను అభివృద్ధి, సౌకర్యాల



కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్,పాటి మోహన్, కె. రాములు,మండల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలు

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 20:రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతరం కొనసాగే పథకాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా గతంలో ఈ పథకాలకి దరఖాస్తు చేసుకొని ఉండి, అర్హుల జాబితాలో పేర్లు లేనట్లయితే ఆందోళన పడాల్సిన అవసరం లేదని, ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభలలో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె స్పష్టం చేశారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులతో గ్రామ సభల నిర్వహణ విషయమై ఆమె మాట్లాడుతూ...... గ్రామ సభలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించే విషయాన్ని టాం టాం చేయించాలని ఆదేశించారు.ముఖ్యంగా గ్రామ సభలలో టెంటు, కుర్చీలు, తాగునీరు ,పరిసరాలను శుభ్రత, ప్రజా పాలన గ్రామసభలు పేరుతో గ్రామసభలు నిర్వహించాలని, అవసరమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, స్టేషనరీ, ఇతర సామాగ్రి సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే ఆయా పథకాల కింద అర్హులైన జాబితా కాపీలు సిద్ధంగా ఉంచుకోవాలని, గ్రామసభలలో ఈ అన్ని పనుల బాధ్యత ఎంపీఓలపై ఉందని చెప్పారు . గ్రామసభ ఆమోదం పొందాలని అన్నారు. గ్రామసభల లో తీర్మానం నమోదు చేయ డం, అలాగే ఆ తీర్మానాలన్నింటినీ భద్రపరిచే బాధ్యత , డేటా ఎంట్రీ ఎంపిడిఓ బాధ్యత అని స్పష్టం చేశారు. గ్రామ సభల సందర్భంగా ఆయా పథకాల కింద ప్రజలు ఎలాంటి దరఖాస్తులు ఇచ్చినా గ్రామసభల బృందాలు స్వీకరించాలని ,ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు.



## క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం

### -ఎస్సై మురళీధర్ రాజ్-మహబూబాబాద్ డివిజన్ విద్యుత్ శాఖ డిఈ విజయ్

కేసముద్రం ప్రతినిధి, జనవరి 20( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామంలో సంక్రాంతి పండుగల సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామస్థాయి క్రీడలు ముగ్గుల పోటీలను నిర్వహించిది. ఈ పోటీల బహుమతి ప్రధానోత్సవా కార్యక్రమ సభ సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి మాద శీను అధ్యక్షతన జరిగింది. ఈ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మహబూబాబాద్ డివిజన్ విద్యుత్ శాఖ డిఈ విజయ్, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ సిపిఎం పార్టీ జిల్లా నాయకులు కుర్ర మహేష్ గోడిశాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంత గొప్పగా సాంస్కృతిక క్రీడలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామీణ యువత ఉన్నత విద్యా లక్ష్యాలు నైపుణ్యాలు ఏర్పరచుకోవాలని దురాలవాట్లకు జల్సాలకు గురై జీవితాలను గందరగోళపరచుకోవద్దని తెలిపినారు. బీహార్ రాష్ట్రంలో దశరథ్ మాంజి కొండలు చీల్చి రహదారి నిర్మించిన కృషిని స్ఫూర్తిగా తీసుకొని యువత కదలాలని పిలుపునిచ్చినారు. ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ కన్సోలేషన్ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి డిఈ,ఎస్ ఐ చేతుల మీదుగా బహుమతులు అందించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు రైతుసంఘం నాయకురాలు మండల నాగమ్మ, తులసి, మొగ్గ రాజశేఖర్ ,వెంకన్న, మునిత, గ్రామ పెద్దలు మండ శ్రీనివాస్ , గొర్రె వెంకన్న, రాచర్ల రాములు , సత్తయ్య నరిటి కొమురయ్య, గాండ్ల యాదగిరి,విద్యార్థి ఉద్యమ నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.



# ఆర్చరీ ఛాంపియన్షిప్-2025 సాధించిన రశ్మితా రెడ్డి

## -జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ పోటీలలో బంగారు పతకం



నంగునూరు/ సిద్దిపేట, జనవరి 20 (తెలంగాణ పత్రిక):సిద్దిపేటకు చెందిన చిరుకోటి రశ్మితారెడ్డి జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో ఆదివారం ఈ పోటీలు జరిగాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి ప్రథమ ఆర్చరీ స్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 9వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మితా రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లా పక్షాన రశ్మితా రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించింది. రాష్ట్రస్థాయి సీ ఎం కప్ పోటీల్లోనూ... రాష్ట్రస్థాయి సీఎం కప్-2024 పోటీలలో స్టేట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో రశ్మితా రెడ్డి సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని రెండో స్థానంలో నిలిచింది. సీఎం కప్-2024లో భాగంగా సిద్దిపేట జిల్లాలో గ్రామ మండల జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభను కనబరిచిన ఈ చిన్నారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 31 నుంచి 2025 జనవరి 1వ తేదీ వరకు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్-2024 కోసం స్టేట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో చక్కటి ప్రతిభను కనబరిచిన రశ్మితా రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో.... సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్ కు చెందిన చిరుకోటి నరేందర్ రెడ్డి, లాస్య దంపతుల కుమార్తె రశ్మితా రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. వృత్తిరీత్యా హెూంగార్డు అయిన చిరుకోటి నరేందర్ రెడ్డి ప్రస్తుతం హెూంగార్డ్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. వృత్తిరీత్యా సిద్దిపేటలో ఉంటున్న నరేందర్ రెడ్డి,లాస్య దంపతులు తమ కూతురు రశ్మితా రెడ్డికి క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి, ప్రోత్సహించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మెరిడియన్ పాఠశాలలో చదువుతున్నప్పుడే క్రీడల్లో ప్రతిభను కనబరిచింది. దీంతో నాలుగో తరగతి చదువుతున్నప్పుడు తెలంగాణ క్రీడా పాఠశాల ఎంపికకు జరిగిన పోటీ పరీక్ష రాయించారు. క్రీడా పాఠశాలకు నిర్వహించిన పోటీ పరీక్షలో రశ్మితా రెడ్డి చక్కటి ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలలో సీటు సాధించింది. ఐదో తరగతిలో



క్రీడా పాఠశాలలో చేరిన రశ్మితా రెడ్డి తనకు ఆసక్తి కలిగిన ఆర్చరీ క్రీడలో శిక్షణ పొందుతూ చదువుతోంది. ఈ సందర్భంగా రశ్మితా రెడ్డి మాట్లాడుతూ ఆర్చరీ క్రీడలో మరిన్ని పథకాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పొందేందుకు కృషి చేస్తానని తెలిపింది. తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన రశ్మితారెడ్డిని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ రవిశంకర్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అభినందించారు. రశ్మితా రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ నాయకులు కుట్రపూరిత ఆరోపణలు మాని ప్రజా పాలన పై దృష్టి పెట్టండి:బీఆర్ఎస్





తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 20 కాంగ్రెస్ నాయకులు కుట్రపూరిత ఆరోపణలు మాని ప్రజా పాలన పై దృష్టి పెట్టాలని మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మాట్ల మధు అన్నారు. సోమవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. మాట్ల మధు మాట్లాడుతూ.. మండలంలోని దేశాయిపల్లి గ్రామ శివారులోని 338 సర్వేనెంబర్ గల భూమిలో బీఆర్ఎస్ నేతలు భూకబ్జాకు పాల్పడ్డారని ఆదివారం రోజున కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికార గర్వంతో మాట్లాడు తున్నారని దేశాయిపల్లిలోని 338 సర్వే నెంబర్ ధరణి లో ఎవరైతే వ్యక్తులు ఉన్నారో 1982లో కాంగ్రెస్ పార్టీ, అలాగే టిడిపి ప్రభుత్వాలు ఉన్నప్పుడు పట్టాలు మంజూరు చేశాయని తెలుసుకోకుండా కేటీఆర్ పై కుట్రపూరితంగా ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలపై అవగాహన



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20.మాచారెడ్డి మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ స్కూల్ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత మాస ఉత్సవాలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మరియు స్థానిక ఎస్సై అనిల్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు గౌడ్, విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల గురించి వివరించారు ప్రతి సంవత్సరం జనవరి నెల ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు అలాగే ఆల్కహాల్ సేవించి వాహనాలు నడపకూడదని సీట్ బెల్ట్ ధరించాలని ,హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడపరాదని అలాగే రోడ్డు క్రాసింగ్ సిగ్నల్ బస్సు ఎక్కడ దిగడం తో పాటు ఇతర ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేశారు రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్నటువంటి మరణాల గురించి విద్యార్థులకు వివరించారు పాఠశాల లో పనిచేస్తున్న డ్రైవర్లకు పలు సూచనలు చేశారు విద్యార్థులను పాఠశాలకు చేరవేసే క్రమంలో జాగ్రత్తలు పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. అలాగే వాహనాలను ప్రతిరోజు గమనిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు అనంతరం మాచారెడ్డి ఎస్సై అనిల్ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించినటువంటి సరైన ధ్రువపత్రాలు లేనిది వాహనాలు నడపరాదని మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి కట్టిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రయాణాలలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా తమ తల్లిదండ్రులకు పలు సూచనలు సలహాలు అందించాలని తమ తల్లిదండ్రులు చుట్టుపక్కల ప్రాంతంలో ఉన్నటువంటి వారికి రోడ్డు భద్రత మాస ఉత్సవాల గురించి అవగాహన కల్పించాలని కోరారు అనంతరం పాఠశాల నుండి మాచారెడ్డి చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి చౌరస్తా వద్ద విద్యార్థులచే నినాదాలు చేయించారు రోడ్డు భద్రత మాసోత్సవాల గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది పోలీస్ సిబ్బంది మరియు సెయింట్ జాన్ స్కూల్ పాఠశాల సిబ్బంది మరియు శ్రీ కాకతీయ, అబాకస్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి

# ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా....!

### - ఎమ్మార్వో హరిబాబు-నేటి నుండి 24 వరకు గ్రామ సభలు ఏర్పాటు-

### ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు నిరంతర ప్రక్రియ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 20:అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా మిర్యాలగూడ ఎమ్మార్వో కార్యాలయంలో డివిజన్ స్థాయి తాసిల్దార్, ఎంపీడీవో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ తాసిల్దార్ హరిబాబు మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కై నిర్వహించనున్నా 21 నుండి 24 వరకు గ్రామసభలు ఓపికతో ,పకడ్బందీగా అధికారులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయిలో 10,300 యూనిట్లు లబ్ధిదారులకు అందనున్నాయి. ఆత్మీయ భరోసా: 23, 24 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం 20 రోజులు పని చేసి ఉండాలి గ్రామ సభలో ఆమోదం. రైతు భరోసా భూమిలేని నిరుపేదలకు డివిజన్ లో 600 మందికి భరోసా...ఇప్పటికీ ప్రభుత్వ పథకాలకు అప్లై చేసుకుని వారు వైట్ పేపర్ మీద డీటెయిల్స్ రాసి ఆధార్ కార్డ్ మరియు ఏదైనా గుర్తింపు కార్డు జతపరచి దరఖాస్తు దరఖాస్తు చేసుకోవలెను.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నాలుగు పథకాలకు సంబంధించి విధివిధానాలను గ్రామ సభలో ప్రజలకు వివరించి జాబితాను చదివి వినిపించి అర్హులను మాత్రమే ఆయా పథకాలకు ఎంపిక చేస్తామని తెలిపారు.గ్రామ సభలను ప్రజలు అందుబాటులో ఉండాలి గ్రామ సభల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా పథకాలకు సంబంధించి జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే గ్రామ సభలో తెలపాలి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కొన్ని పథకాల కింద లబ్ధిదారుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ మొదటి విడతన ప్రాధాన్యత క్రమంలో వితంతువులకు వికలాంగులకు, లబ్ధిదారులకు ఆయా పథకాల లబ్ధిని అందజేయడం జరుగుతుందని, ప్రభుత్వ పథకాలకు గతంలో దరఖాస్తు చేసుకొని వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి ఈ పథకాలు నిరంతరం ప్రక్రియ ప్రజలు పుకార్లకు వదంతులు నమ్మకుండా అర్హులైన ప్రతి ఒక్కరు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎప్పటికప్పుడు అర్హత జాబితా డేటా నమోదు చేస్తున్నామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ తాసిల్దార్లు,ఎండిఓ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్ నీటిపై రాజకీయం సిగ్గుచేటు

### - హరీష్ రావు...రంగనాయక సాగర్ అవినీతిపై చర్చకు సిద్ధమా.!

### - వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 20 (తెలంగాణ పత్రిక):రంగనాయక సాగర్ నీటిపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటని...వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు అన్నారు. సోమవారం చిన్న కోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు మాట్లాడుతూ రంగనాయక సాగర్ నీటిపై హరీష్ రావు వారి అనుచరులతో రంగనాయక సాగర్ నీటి ఘనత కెసిఆర్ హరీష్ రావు దక్కుతుందని తప్పుడు ప్రచారాలకు తెర లేపడం సిగ్గు చేటు అన్నారు. హరీష్ రావుకు రైతుల మీద నిజమైన ప్రేమ ఉంటే ప్రాజెక్టు కోసం సేకరించిన భూమిలో గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఏ విధంగా భూమిని కొనుగోలు చేయడం జరిగిందని ప్రశ్నించారు. కేవలం హరీష్ రావు స్వార్థం కోసం మాత్రమే రైతుల పేరు చెప్పుకొని రాజకీయాలు చేస్తారని మధు అన్నారు. హరీష్ రావు కొనుగోలు చేసిన భూమికంటే ఎక్కువ భూమి ఎలా తన ఫామ్ హౌస్ లో ఉంటుంది అని అన్నారు. రైతులను బెదిరించి అధికారుల ఒత్తిడి చేసి తన పేరు మీదికి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. త్వరలోనే హరీష్ రావు మరియు టిఆర్ఎస్ నాయకులు చేసిన భుదాందా మొత్తం బయటికి వస్తాయని అన్నారు. పూర్తిస్థాయి విచారణ పూర్తయిన వెంటనే హరీష్ రావు మరియు అతని అనుచరులు చిప్పకూడు తినడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పల్లె రాజు, వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడు మిట్టపల్లి మహేష్, మండల సీనియర్ నాయకులు పాతూరు భూమిరెడ్డి, బచ్చు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న మల్యాల సతీష్ కుమార్

### హైదరబాద్ రవీంద్ర భారతిలో అవార్డు ప్రధానం చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్





తెలంగాణ దినపత్రికజనవరి 20. జగిత్యాల ప్రతినిధిజగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన మల్యాల సతీష్ కుమార్ సావిత్రి బాయి పూలే జాతీయ ఐకాన్ అవార్డు అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వారిచే మహనీయురాలు సావిత్రి బాయిపూలే జయంతి మరియు ఆర్గనైజేషన్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ రంగాలలో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందజేసి సత్కరించారు. అందులో భాగంగా కళాకారుడిగా మరియు జర్నలిస్టుగా సమాజానికి సేవలు అందిస్తున్న మల్యాల సతీష్ కుమార్ కు జాతీయ ఐకాన్ అవార్డు అందజేశారు.ఈ సంధర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మహెూన్నత వ్యక్తి, సంఘ సంస్కర్త, మహనీయురాలు సావిత్రిబాయి పూలే గారి పేరిట అవార్డు అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా, నా సేవలు గుర్తించి నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ మరియు ఆర్గనైజేషన్ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అని అన్నారు.

# అంతర్ జిల్లా దొంగల ముఠా సభ్యుల అరెస్ట్

### చాకచక్యంగా పట్టుకున్న జిల్లా పోలీసులు

### వివరాలు వెల్లడించిన డిఎస్పి-కే.శివరాం రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 20:అక్రమంగా గంజాయి విక్రయిస్తూ, గంజాయి తాగుటకు బానిసలై బైక్ దొంగతనలు చేస్తూ వాటి పై రాత్రి వేళలో తాళం వేసిన ఇండ్లలల్లో దొంగతనాలకి పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీస్.తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా,ఆస్తి సంబందిత నేరాలను అరికట్టుట లో చేధించుట లో భాగంగా నల్గొండ జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎస్సై నార్కెట్ పల్లి , సిబ్బంది జనవరి 20వ తారీఖున నమ్మదగిన సమాచారం మేరకు నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల మద్రాస్ ఫిల్టర్ కాఫి కి దగ్గరలో ఉదయం అందాజా 06:00 గంటల సమయములో నిందితులు నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల ఉన్న మహాత్మా గాంధీ యునివర్సిటి,కామినేని కాలేజి స్టూడెంట్స్ కు అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయి అమ్మడం కొరకు ప్లాన్ చేస్తున్నారని సమాచారం మేరకు నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్, వారి సిబ్బందితో యుక్తముగా నార్కెట్ పల్లి గ్రామ శివారు లో మద్రాస్ ఫిల్టర్ కాఫి దగ్గరలో వెళ్ళి అనుమానాస్ప దంగా కనిపించిన వ్యక్తులను పట్టుబడి చేసి వారిని విచారించగా అట్టి నిందితులు సులభంగా డబ్బులు సంపాదించడానికి గంజాయి వ్యాపారం చేయాలని నిర్ణయించుకొని ఒక పథకం ప్రకారం హైదరాబాద్ లో దూల్ పేటలో 2 కేజీల గంజాయిని కొనుగోలు చేసి గంజాయిని తీసుకొని నార్కెట్ పల్లి కి దొంగిలించిన ద్వి చక్ర వాహనాలపై వచ్చినారు. అట్టి గంజాయిని నార్కెట్ పల్లి గ్రామ శివారులో గల మద్రాస్ ఫిల్టర్ కాఫి దగ్గరలో గంజాయి తాగే వారికి నార్కెట్ పల్లి చుట్టు ప్రక్కల ఉన్న కాలేజి స్టూడెంట్స్ కు అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయిని చిన్న చిన్న పాకెట్ల లో తయారు చేసి అమ్మాలని ప్రయత్నిస్తుండగా సోమవారం 07:15 గంటలకు నార్కెట్పల్లి గ్రామ శివారులో మద్రాస్ ఫిల్టర్ కాఫి దగ్గరలో నార్కెట్ పల్లి పోలీసు వారు పట్టుబడి చేసి నిందితుల పై పలు సెక్షన్లో పై కేసు నమోదు చేసి కోర్ట్ లో హాజరు పర్చనైనది.నలుగురు నిందితులు అరెస్టు..వీరి వద్ద నుండి 50 వేల విలువ గల 02 కిలోల గంజాయి,04 బైక్ లు, ఒక లెనోవా ట్యాబ్.నిందితుల వివరాలు: కొడావత్ విక్రమ్(21)పసునూరు నాంపల్లి మండలం.నల్లగొండ జిల్లా.ప్రస్తుత నివాసం బంజారా కాలనీ, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.వడ్త్య నాగరాజు(20)హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.ధనావత్ సందీప్ నాయక్(24)గ్రామం:కాల్వ తండా, మిర్యాలగూడ మండలం, ప్రస్తుత నివాసం హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా.జరుప్లా నవీన్ కుమార్(19)సంస్థాన్ నారాయణపురం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా.వీరి పై గతం లో, వీరు మైనర్ గా ఉన్న సమయం నుండి గంజాయి కు అలవాటు పడి దొంగతనలు చేస్తూ ఉండటం తో హయత్ నగర్, ఎల్బీనగర్ యాచారం,చౌటుప్పల్, సరూర్ నగర్, అచ్చంపేట, అబ్దుల్లాపూర్ మెట్, ఘట్కేసర్, ఆదిబట్ల, త్రిపురారం, నాచారం, కొండమల్లేపల్లి, దేవరకొండ పోలీస్ స్టేషన్లో 09 కేసులల్లో నిందితులుగా వుండి అరెస్టు అయ్యి జైల్ కి వెళ్లొచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షురాలుగా డాక్టర్ రమాదేవి వెంకట్ యాదవ్



తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ జనవరి 20:తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డాక్టర్ రమాదేవిని నియమించారు. సోమవారం హైదరాబాద్ లో ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర విద్యావంతుల వేదిక కార్యవర్గ సమాచేశంలో ఎన్నుకున్నారు. నియామక పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా అవెు మాట్లాడుతూ తన నియామాకానికి సహకరించిన అఖిల భారతయాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ,జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల ద్వారా సమిష్టితత్వం,పోరాట స్పూర్తి అలవడతాయి

## -క్రీడలు వ్యక్తుల మానసిక,శారీరక వికాసానికి ఎంతో అవసరం
## -రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీఎస్
## -సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన ఆరవ ఎడిషన్ రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్-2025





**రంగారెడ్డి జనవరి 20 (తెలంగాణ పత్రిక):**-క్రీడలు వ్యక్తుల మానసిక వికాసానికి,శారీరక వికాసానికి తోడ్పడుతాయని రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు.సోమవారం సరూర్ నగర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన ఆరవ రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథి కమిషనర్ పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగమని,వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని,గరిష్ఠ శిక్షారేటు సాధిస్తూ గొప్పగా పని చేస్తున్నారని,వారికి విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను,వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా,నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీల ద్వారా వివిధ పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం,సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో అన్ని రకాల ప్రధాన క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని,గెలుపోటముల కంటే పోరాటమే ధ్యేయంగా క్రీడల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పోలీసు సిబ్బంది జట్లు మాత్రమే కాక మినిస్టీరియల్ సిబ్బందికి కూడా ఒక ప్రత్యేక జట్టు ఉంటుందని,అన్ని జట్లూ క్రీడా స్పూర్తిని ప్రదర్శించాలని,ఆటల్లో ఎటువంటి అవకతవకలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా పోటీలు నిర్వహిస్తామని,రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అన్ని పోలీసు విభాగాల సిబ్బంది,మినిస్టీరియల్ సిబ్బంది కూడా ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్,డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,డిసిపి మల్కాజిగిరి పద్మజ ఐపిఎస్,డిసిపి క్రైమ్ అరవింద్ బాబు,డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి,డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి,డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్,డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్,డిసిపి అడ్మిన్ ఇందిరా,డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి,డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్,ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్లు శిథిలం అయిపోతున్నాయి

## సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 20 (తెలంగాణ పత్రిక)**బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ లు నిర్మించడం జరిగింది కానీ ఇంత మాటికి అక్కడ ఉన్న ఆదివాసి గిరిజనులకు డబల్ బెడ్ రూములు ఇవ్వలేదని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ కు కరెంటు సౌకర్యం లేదు మంచినీరు సౌకర్యం కల్పించలేదు అక్కడ కనీసం చేతి పంపు కూడా లేదు అక్కడ ఉన్న డబుల్ బెడ్ రూమ్ శిథిలం అయిపోతున్నాయి విపరీతంగా చెత్త చెదారం పెరుగుతుంది కానీ ఇంత మాటికి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయింది కనీసం నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ పూర్తి చేయకపోగా నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లోకి ఇళ్లల్లోకి ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇవ్వకపోవడం చాలా దారుణం అని అన్నారు వెంటనే ప్రభుత్వం అధికారులు డబుల్ బెడ్ రూమ్ లు నిరుపేదలకు ఇవ్వాలని ఇవ్వని పక్షంలో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని ఎవరైతే ఉంటారో వారిని సర్వే చేసి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లల్లోకి పంపిస్తామని కూడా ఈ సందర్భంగా ప్రభుత్వానికి అధికారులకు తెలియజేస్తున్నాం గతంలో అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లాం చోవి టోడు ముందు శంఖం ఊదిన సామెతగా ఉంది ఇది ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి చెరువు సింగారం గ్రామ ప్రజలకు డబల్ బెడ్ రూమ్ లు ఇల్లు కేటాయించాలని అక్కడ త్రాగునీరు బోర్లు వేయాలని కరెంటు సహకారం కల్పించాలని డిమాండ్ ఈ కార్యక్రమంలోసర్ప సత్యనారాయణ సర్ప చిన్న రాజు తాటి తిరపతయ్య ఉదయం శ్రీను సర్ప పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు

# మహిళ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రెస్ మీట్



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20**ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్క పై చేసిన బిజెపి నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ సందర్భంగా జిల్లా అక్షరాలు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఎంపీగా ఉన్నప్పుడు కవితక్క పసుపు బోర్డ్ కృషి కవితక్కది 2014న ఎంపీగా కవితక్క గెలిచిన తర్వాత నిజామాబాద్ కి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత కవితక్క ది ముఖ్యంగా పసుపు బోర్ కు సంబంధించి పార్టీ ఎమ్మెల్యేలు తీసుకొని ఐదుగురు ముఖ్యమంత్రులు కలిసిన ఘనత గతంలో ఎంపీగా ఉన్న కవితక్క ది రెండుసార్లు రా నిజామాబాద్ పసుపు బోర్డు తేవాలని ప్రధానమంత్రి ని కలవడం మాట్లాడడం జరిగింది అప్పుడు మీ అరవింద్ నాయకుడు ఎక్కడమ్మా ఓ గల్లి నుంచి కూత కూస్తున్న నువ్వెక్కడ కవితక్క గురించి మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త పెట్టుకొని మాట్లాడండి బిజెపి నాయకురాలుగా ఏదో పోస్ట్ ఇస్తారని చెప్పేసి మాట్లాడుతున్నావ్ గాని ఖబర్దార్ గల్లి స్థాయి అమ్మ స్రవంత్ రెడ్డి నువ్వు గతంలో ఎమ్మెల్యే ఆర్మూర్ నుంచి ఇస్తారు అని దొంగ మాటలు మాట్లాడవు మళ్లీ ఇప్పుడు ఒక కొత్త విషయం వేస్తూ మేయర్ ఇస్తారని అంటున్నావ్ ఈ గారడి విద్య మీకే వస్తదా ఎట్లా మాట్లాడినా నీ స్థాయి ఏందో ప్రజలకు తెలుసా అమ్మ నీ నాయకుడి మాటలు నీ మాటలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నాం నీ నోటి నుంచి మాటలు కవితక్క గురించి మాట్లాడినవనుకో మహిళలందరూ ఊరుకునేలేదని చెప్తున్నాం ఈ కార్యక్రమంలో వక్లభరణం జయ లక్ష్మి లత సావిత్రి ప్రసాద్ శేఖర్ రెడ్డి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యయత్నం



**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక** జనవరి 209 వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సూర్యాపేట జిల్లాలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మద్దిరాల లో గల మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ బాలికల విద్యాలయంలో విద్యార్థిని వల్లపు హర్షిత తొమ్మిదో తరగతి చదువుతుంది.సంక్రాంతి సెలవులకు ఊరెళ్ళిన అనంతరం సోమవారం ఉదయం విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకు తిరిగి తీసుకొచ్చారు. ఇదే గురుకుల కళాశాలలో ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థిని అక్క ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నది. పాఠశాలలోకి వచ్చిన అనంతరం తమ లగేజ్ బ్యాగులను గదిలో ఉంచిన అనంతరం విద్యార్థిని వల్లపు హర్షిత నేరుగా డార్మెటరీ కి వెళ్లి చున్నీతో ఉరివేసుకున్నట్టు తమకు ఇద్దరు విద్యార్థులు సమాచారం ఇచ్చారని ప్రిన్సిపల్ విలేకరులకు వివరించారు. ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నాన్ని గమనించిన ఉపాధ్యాయులు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉంది. పట్టణ సీఐ వీర రాఘవులు ఆసుపత్రి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఆత్మహత్యకు ప్రయత్నించిన విద్యార్థిని స్వగ్రామం చివ్వెంల మండలం బీబీ గూడెం. బీబీ గూడెం గ్రామానికి చెందిన వల్లపు సైదులు రెండో కుమార్తె హర్షిత. డాక్టర్ చికిత్స అందిస్తున్నారు. ప్రాణాపాయం ఏమీ లేదని డాక్టర్లు చెప్పినట్లు సమాచారం. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది కూడా సూర్యాపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించి విద్యార్థిని హర్షితను పరామర్శించారు.

# ప్రభుత్వ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ

## - గ్రామ సభలలో ఈనెల 21 నుండి 24 వరకు దరఖాస్తుల స్వీకరణ

**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 20,తెలంగాణ పత్రిక**..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అయినటువంటి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ నిమిత్తం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల పరిధి గ్రామాలలో ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని శంషాబాద్ మండల పరిషత్ అధికారి విలేకరుల సమావేశంలో తెలిపారు. గ్రామసభలలో పంచాయతీ కార్యదర్శి కి దరఖాస్తులను అందజేయాలని తెలిపారు. పథకాలకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన లబ్ధిదారులనుండి దరఖాస్తులను స్వీకరించటకు ఈ గ్రామసభలను నిర్వహించినట్లు తెలిపారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామానికి నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సందర్శించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి చేయూత

## దేవాలయ చైర్మన్ తాళ్ల.వెంకటేశ్వర్లు నిరుపేద కుటుంబాల ఆపద్బాంధవుడు చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు కు ప్రశంసలు వెల్లువ



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 20**:వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన మెరుగు వెంకన్న కు ముగ్గురు ఆడపిల్లలు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణ కరువై దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితుల్లో మాజీ సర్పంచ్ సలహాదారుడు వలంపట్ల ప్రవీణ్ సమాచారం మేరకు చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి 50 కేజీల బియ్యం, 5000 రూ... విలువ గల నిత్యావసర సరుకులు అందించి కుటుంబానికి అండగా నిలిచారు.అదే గ్రామానికి చెందిన వృద్ధురాలు కొడదల లక్ష్మమ్మ కు బియ్యం, బెడ్ షీట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా గ్రామంలోని వృద్ధులకు వితంతువులకు నిరుపేదలకు నెలకు రెండు లేదా మూడు కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేస్తూ నిరుపేద కుటుంబాల ఆపద్బాంధవు డు తాళ్ల వెంకటేశ్వర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కోల మల్లయ్య మండల ఓబీసీ అధ్యక్షులు కోల పెద్ద సైదులు మాజీ వార్డ్ నెంబర్ మెరుగు జాని,దున్న రాజు వలంపట్ల కోటయ్య ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు అనిల్ కుమార్ దేవాలయ ధర్మకర్తలు పెరుమళ్ళ జోజి వాకిటి బిక్షం సతీష్, యర్కచర్ల ప్రేమ్ సాగర్ మెరుగు సురేష్ వల్లంపట్ల క్రీస్తు, కుమ్మరి రంగయ్య వల్లంపట్ల వెంకన్న కొడదల శంకర్ మెరుగు సైదులు మెరుగు వెంకటయ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్యారమ్స్ ఆటతో కనుచూపు మెరుగు.జిల్లాజడ్జి సునీత



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20** ఆటపాటలతో ఆనందం పెరిగి,మానసిక ప్రశాంతత చేకూరుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.సోమవారం జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హల్ క్యారమ్స్ ఆటలపోటీలను ప్రారంభించి కొద్దిసేపు క్యారమ్స్ ఆడారు.అనంతరం మాట్లాడుతూ మనుషుల నిత్యజీవనంలో ఆటపాటలు ఉంటేనే సంతోషాలు వెల్లివిరుస్థాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవం జరుపుకోనున్న శుభతరుణంలో బార్ అసోసియేషన్ వివిధ రకాల క్రీడా కార్యక్రమాలు చేపట్టడం ముదావహమని ఆమె కొనియాడారు. క్యారమ్స్ పై ఆడేటపుడు దృష్టికోణం క్యారమ్స్ పై ఉండటం వలన కనుచూపు మెరుగు పడుతుందని ఆమె తెలిపారు. బార్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొనే న్యాయవాదులు, న్యాయమూర్తులు క్రీడాపోటీలతో స్వా%శీ%తన పొందగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యాక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు,కార్యదర్శి సురేష్ దొన్పల్,క్రీడల కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, కోశాధికారి దీపక్,న్యాయవాదులు ఎర్రం విగ్నేష్,మానిక్ రాజు,ఆశ నారాయణ, సుజిత్, రణదీశ్,,ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం (టీఎంహెచ్ఈయు ) కాలమని ఆవిష్కరణ



**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20** తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల నూతన సంవత్సర(2025) క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ చేతుల మీదుగా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆవిష్కరించినట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఉద్యోగులందరూ అంకితభావంతో పని చేస్తూ ,అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజారోగ్య సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ప్రజలకు ఆరోగ్యం అందుబాటులో ఉండి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని దీనికోసం ప్రతి ఒక్క యూనియన్ సభ్యులు సహకరించాలని కోరారన్నారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన తొందరగా పరిష్కరించాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడాలని ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ ,అసోసియేట్ అధ్యక్షులు యాదమ్మ, ఉపాధ్యక్షులు బేబీ రాణి, ప్రవీణ్ రెడ్డి, రవి గౌడ్ ,సాల్మన్ రాజు, దేవేందర్, గంగమని ,విజయ, కమల, రాజవ్వ యూనియన్ సభ్యులు ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మండల బీసీ కోశాధికారిగా తిప్పని శ్రీనివాస్ నియామకం



చందుర్తి మండలం.తెలంగాణ పత్రిక.జనవరి 20.జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరశురాం సూచన మేరకు చందుర్తి మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కోశాధికారిగా తిప్పని శ్రీనివాస్ ను నియమించినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం అన్నారు. వారు మాట్లాడుతూ%ౌ%. వందకి 60 శాతం ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ మరియు రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ప్రభుత్వం కల్పించాలని స్థానిక ఎన్నికల్లో 27% ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, మండల ఉపాధ్యక్షులు అన్నమయ్య చారి ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్ అధికార ప్రతినిధి మటక మల్లేశం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్..





**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20** తెలంగాణ యూనివర్సిటీని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ గడువు గంగాధర్ సందర్శించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండలంలోని తెలంగాణ యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ మెంబర్ గడుగు గంగాధర్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐడి సి ఎం ఎస్ చైర్మన్ బాదావత్ తారాచంద్ నాయక్ లతో కలిసి యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య టి.యాదగిరిరావు లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి, యూనివర్సిటీ సందర్శించి అలాగే వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది.వీరితోపాటు నిజామాబాద్ అర్బన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్, డిచ్పల్లి మండల ఏఐబీ ఎస్ ఎస్ జనరల్ సెక్రటరీ సుధాకర్, నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ యువజన ఉపాధ్యక్షులు ఇర్ఫాన్ పాల్గొన్నారు.

# శ్రీ రాజేశ్వరి చార్టబుల్ ట్రస్ట్ , స్వయం కృషి సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 20** సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం లోని అస్లాం తండా గ్రామంలో స్వయంకృషి సొసైటీ, శ్రీరాజేశ్వరి ఛారిటబుల్ ట్రస్ట్, నార్కట్పల్లి కామినేని ఆసుపత్రి సమన్వయంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 25 మందికి నేత్ర పరీక్షలు చేశారు. 25 మందికి కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు వివిధ రకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ వారికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని నిర్వాహకులు అన్నారు .ఈ కార్యక్రమం లో స్వయం కృషి సొసైటీ చైర్మన్ నెమ్మాది సంజీవయ్య,క్యాంపు నిర్వాహకులు మురళి కృష్ణ, వివిధ రకాల వైద్య బృందం,సంస్థ మేనేజర్ గద్దం సాంబశివరావు, డైరెక్టర్లు గుద్దేటి సామేల్,నెమ్మాది వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు సమాధానం చెప్పలేకనే పక్కకు తప్పుకుంటున్న ప్రశాంత్ రెడ్డి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20**ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోబడిన ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనకుండా ప్రభుత్వం పైనే నిందలు వేయడం చూస్తుంటే విడ్డూరంగా ఉంది. టిఆర్ఎస్ అధికారంలో ఉన్న చివరి రెండు సంవత్సరాలలో పెండింగ్లో ఉంచిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుంటే వాటిని పంచే కార్యక్రమంలో వేల్పూర్, భీమ్గల్,ముప్కల్, కమ్మరపల్లి ప్రాంతాలలో ప్రశాంత్ రెడ్డిని ప్రజలు ప్రశ్నించినందుకే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నీ బహిష్కరిస్తున్న అని చెప్పి ప్రశాంత్ రెడ్డి పక్కకు తప్పుకోవడం జరిగింది. ఒకవేళ ప్రశాంత్ రెడ్డి తులం బంగారం ఇవ్వడం లేదు అని చెక్కుల పంపిణీ బహిష్కరిస్తే గడిచిన సంవత్సర కాలంగా ఎందుకు చెక్కులు పంపిణీ చేశారో చెప్పాల్సిన బాధ్యత ప్రశాంత్ రెడ్డి పైన ఉంది. గ్రామాలలో మహిళలు ప్రశాంత్ రెడ్డిని నిలదీసి గతంలో మీరు అధికారంలో ఉన్న రెండు సంవత్సరాలలో ఎందుకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయలేదు అని ప్రశ్నించడంతో వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు మోపి పక్కకు తప్పుకుంటున్న అని చెప్పడం జరిగింది. ప్రశాంత్ రెడ్డి తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రశాంత్ రెడ్డికి ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే సమయం కూడా లేదు అందుకే గత మూడు నెలల క్రితం మంజూరైన చెక్కులను కూడా బాల్కొండలో ఇప్పటివరకు పంచలేదు. ఎందుకంటే చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ప్రశాంత్ రెడ్డి ముందుకు వస్తే ఎక్కడ ప్రజలు ప్రశ్నిస్తారో ఎక్కడ తప్పులు బయట పడతాయో అని భయంతోనే ప్రశాంత్ రెడ్డి పక్కకు తప్పుకున్నాడు. ప్రజా ప్రతినిధిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి వచ్చిన రాకున్నా ప్రజలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాదీ



ముబారక్ చెక్కుల సమయం ముగియకముందే అధికారులు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ,ప్రశాంత్ రెడ్డి చేసిన నిర్లక్ష్యం వల్లనే రెండు సంవత్సరాలు లబ్ధిదారులకు చెక్కులు రాకుండా ఆలస్యం అయ్యాయి. కావున వెంటనే ప్రశాంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు క్షమాపణ చెప్పాలి. టిఆర్ఎస్ బిజెపి చెప్పే అబద్ధపు మాటలను ప్రజలు నమ్మవద్దని గతంలో వారు నిర్లక్ష్యంతో పెండింగ్లో ఉంచిన చెక్కులను, బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తూనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గాని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గాని, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంచడం గాని, రైతులకు రైతు రుణమాఫీ చేయడం గానీ, అదే విధంగా ఈనెల 26వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూమిలేని పేదలకు 12 వేల రూపాయలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్తుంటే ప్రభుత్వం చేసే సంక్షేమ అభివృద్ధి పథకాలలో పాలుపంచుకొని ప్రశాంత్ రెడ్డి కేవలం తులం బంగారం పేరుతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ బహిష్కరించడం చూస్తుంటే కేవలం ఇది ప్రజలకు సమాధానం చెప్పలేకనే గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రశాంత్ రెడ్డి చేసిన తప్పులు బయటపడతాయనే ఆలోచనతో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేస్తూ ప్రజల మధ్యకు రాకుండా ప్రశాంత్ రెడ్డి పక్కకు తప్పుకుంటున్నాడు. కావున వెంటనే ప్రశాంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు క్షమాపణ చెప్పాలి.మానాల మోహన్ రెడ్డి అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ నిజామాబాద్ చైర్మన్ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్

# కొత్వాల్ గూడ లో ఘనంగా నిర్వహించిన మల్లన్న కళ్యాణ మహోత్సవం

**రాజేంద్రనగర్, జనవరి 20, తెలంగాణ పత్రిక**..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కొత్వాల్ గూడ గ్రామంలో రెండోరోజు మల్లన్న కళ్యాణ మహోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. మంగళవారం రెండో రోజు మల్లన్న జాతర కళ్యాణ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో మల్లన్న కథకులు ఆలపించిన పాటలు భక్తులను అలరించాయి. మల్లన్న కథను ఎంతో వైభవంగా లయబద్ధంగా ఆటపాటలతో భక్తులకు వివరించారు. పూజా బోనాల కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఐజీ టౌన్‌షిప్‌లకు ఆదరణ కరవు..!

విశాఖపట్నం: విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మధ్య తరగతి ప్రజల కోసమంటూ ప్రారంభించిన 'ఎంఐజీ టౌన్‌షిప్'కు పెద్దగా ఆదరణ లభించలేదు. విశాఖ జిల్లాలో నాలుగుచోట్ల లేఅవుట్లు వేస్తే కేవలం ఒక్కచోట మాత్రమే ప్రజలు ఆసక్తి చూపించారు. అక్కడ కూడా మొత్తం ప్లాట్లలో నాలుగో వంతు మాత్రమే అమ్ముడయ్యాయి. మిగిలిన చోట్ల ఎక్కడా కనీసం 20 దరఖాస్తులు కూడా రాలేదు. దాంతో వారికి కూడా పాలవలసలోనే ప్లాట్లు కేటాయించాలని అధికారులు భావిస్తున్నారు. 2022 డిసెంబరులో ఆనందపురం మండలంలోని మూడు గ్రామాల్లో ఎంఐజీ టౌన్‌షిప్‌లు ప్రకటించారు. రైతుల నుంచి పూలింగ్ విధానంలో భూములు సేకరించి పాలవలస, రామవరం, గంగసాని అగ్రహారం-1, గంగసాని అగ్రహారం-2 పేరుతో లేఅవుట్లు వేశారు.

## పోలీస్ స్టేషన్లో మాటలు రాని బాలుడు

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఒకటో టౌన్ లో తొమ్మిది సంవత్సరాలు గల మాటలు రాని ముస్లిం బాలుడు తప్పిపోయి వచ్చినట్లుగా టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. సోమవారం నిజామాబాదు 1 టౌన్ ఏరియా లో ఒంటరిగా తిరుగు తుండగా తన వివరాలు అడిగితే, తన వివరాలు



చెప్పక పోవడంతో ఈ బాలునికి మాటలు రావటం లేదాని గుర్తించినట్లు చెప్పారు.ఈ బాలుని గురించి ఎవరికైనా తెలిస్తే 8712659714 నెంబర్ కు తెలపాలని ఎస్ హెచ్ ఓ కోరారు.

# ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలి

## అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం-కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 20:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆమె నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపుకు రేపటి నుండి ఈనెల 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన సంక్షేమ పథకాల అమలుకు రేపటి నుండి ఈనెల 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి ప్రత్యేక అధికారి తమకు కేటాయించిన గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే అర్జీలను స్వీకరించాలని సూచించారు. గ్రామ సభలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని,





అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ, వార్డు సభలు, సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిపిఓ శ్రీనివాస్, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇవి తాగితే అనారోగ్యం'పాలు'

రఘునాథపాలెం:ఉదయం నిద్ర లేవగానే టీ తాగకపోతే కొంతమందికి పొద్దు గడవదు.. పిల్లలకు పాలు, అన్నంలోకి పెరుగు, మజ్జిగ తయారీకి పాలు నిత్యావసరంగా మారాయి. ఇటువంటి క్షీరాన్ని కొంతమంది ప్రబుద్ధులు కల్తీ చేస్తున్నారు. గతంలో చిక్కని పాలల్లో కాసిన్ని నీళ్లు కలిపేవారు. ఇప్పుడు ఏకంగా నకిలీ పాలను తయారు చేస్తున్నారు. కొంతమంది విషపూరిత డిటర్జెంట్, యూరియా వంటివి కలుపుతున్నారు. పాల కల్తీపై జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. నమ్మకమైన వ్యక్తుల/సంస్థల నుంచి కొనుగోలు చేయాలని, అనుమానం వస్తే పరీక్షించి చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పాల ఉత్పత్తి తగ్గుతోంది. డిమాండ్ పెరుగుతోంది. దీంతో కొంతమంది కల్తీకి పాల్పడుతున్నారు. అపరిశుభ్రమైన నీరు కలపడంతోపాటు విష రసాయనాలు మిళితం చేస్తున్నారు. కొన్ని రకాల పొడులు, నురగ వచ్చేలా సబ్బు పొడి, తెల్లదనం కోసం యూరియా కలుపుతున్నట్లు గతంలో పోలీసులు గుర్తించారు. కల్తీ పాలను వినియోగిస్తే అనారోగ్యం, దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు కలిపిన పాలు: ఓ చుక్క పాలను నున్నని, ఏటవాలు ప్రదేశంలో ఉంచినప్పుడు స్వచ్ఛమైనవి నెమ్మదిగా కదులుతూ అవి జారిన తలంపై తెల్లని మచ్చ ఏర్పడుతుంది. నీళ్లు కలిసినవి త్వరగా ప్రవహించి, ఎటువంటి మచ్చ జాడ కనిపించదు. పిండి పదార్థాల కల్తీ: పాలలో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపి నప్పుడు నీలి రంగుకు మారితే పిండి పదార్థాల కల్తీ జరిగినట్లు. యూరియా కలిపితే..: టీస్పూను పాలకు అర చెంచా సోయాబీన్ పిండిని కలిపి మిశ్రమాన్ని బాగా కలియదిప్పి 5 నిమిషాల తరువాత ఆ పాలలో



ఎర్ర లిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగుకు మారుతుంది. లిట్మస్ పేపర్లు అన్ని మందుల దుకాణాల్లో లభిస్తాయి. డిటర్జెంట్ కల్తీ: 5 మిలీ పాలు, 5 మిలీ నీళ్లు కలిపి బాగా కలియ తిప్పితే నురగ ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ జరిగినట్లు. కృత్రిమ పాలు: చేదు రుచి కలిగి, వేళ్ల మధ్యలో తీసుకొని రుద్దినప్పుడు సబ్బు వంటి భావన కలుగుతుంది. వేడి చేసినప్పుడు పసుపు రంగుకు మారతాయి. కృత్రిమ పాల తయారీకి నీళ్లు, రంగులు, చౌక నూనెల, క్షార ద్రావణాలు, యూరియా, డిటర్జెంట్లు వాడతారు. పాల కల్తీతో ప్రజారోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుంది. సరైన పోషకాలు అందకపోతే పిల్లల ఎదుగుదల, మానసిక వికాసం జరగదు. పాల కల్తీ నేరం. అప్రమత్తంగా ఉంటూ, ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుని కల్తీ వినియోగాన్ని అడ్డుకోవచ్చు

# తెల్లగా మారిన నల్లబెల్లం.. ఏడు నెలల్లో 3 టన్నుల పట్టివేత



ఖమ్మం :రంగు మార్చిన బెల్లం ముద్దలు గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై నిషేధం ఉంది. ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఆబ్కారీ పోలీసులు. దీంతో తయారీదారులు 'రంగు' మార్చారు. కొత్త ఎత్తులతో అధికారులను ఏమార్చుతున్నారు. అదెలాగంటే.. ఖమ్మం జిల్లా సరిహద్దులోని మహబూబాబాద్, భద్రాచలం ఏజెన్సీలో కొన్నాళ్లుగా గుడుంబా తయారవుతోంది. అక్కడకు పలు మార్గాల్లో నల్లబెల్లం అక్రమంగా తరలుతోంది. మరోవైపు ఆబ్కారీ బృందాలు గాలింపులు కొనసాగుతున్నాయి. బెల్లం ఊటను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నారు. అయినా తమ కళ్లుగప్పి నల్ల బెల్లాన్ని ఎలా తరలిస్తున్నారని పోలీసులు అవా క్కవుతున్నారు. లోతుగా పరిశీలిస్తే అసలు రంగు బయటపడింది. అదేమంటే.. ఇల్లెందు సమీపంలో ఇటీవల ఓ వాహనంలో తరలుతున్న 9 టన్నుల బెల్లం కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ పోలీసులకు పట్టుబడింది. చూస్తే పైపైన మొత్తం తాజా తెల్ల బెల్లంలా కనిపించింది. కానీ పగలగొట్టి చూస్తే అంతా నల్లబెల్లమే! దాన్నంతా రసాయనాలు చల్లి రంగు మార్చినట్లు అధికారులు గుర్తించారు. సరకంతా నాలుగు రోజుల తర్వాత మళ్లీ నలుపు రంగులోకి యథాతథ స్థితికి వస్తుందట. ఇదిలా ఉంటే.. రంగు మార్చిన బెల్లాన్ని ఈ ఏడాది జూన్ నుంచి జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 3,018 కిలోలు పట్టుకున్నారు. గుట్టుగా తరలించిన సరకు ఇంతకు ఐదు రెట్లు ఉంటుందని అంచనా. బెల్లం తయారీ కేంద్రాల్లో మిగిలిన వ్యర్థాలు, మగ్గిన పదార్థాలను కిలో రూ.20కి కొనుగోలు చేస్తున్నారు. దానిపై తెల్లటి రసాయనాలు చల్లి రంగు మార్చుతున్నారు. గుడుంబా తయారీదారులకు కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. నిల్వలను సైతం కాలం చెల్లిన వాహనాల్లోనే తరలిస్తున్నారు. తనిఖీల బెడద, ధరాభారంతో కొందరు రూటు మార్చారు. గుడుంబాను చక్కెరతో తయారుచేస్తున్నారు. తెలుపుదనం కోసం పటికకు బదులు చైనా నుంచి తప్పించే తెల్లని పొడిని వాడుతున్నారు. ఈస్ట్ సైతం వినియోగిస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో గుడుంబా తయారీని ఎలా కట్టడి చేయాలా? అని ఆబ్కారీ శాఖ తలలుపట్టుకుంటోంది. ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ గణేష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో పాటు జిల్లా టాస్క్‌ఫోర్స్, స్థానిక స్టేషన్ బృందాలతో కలిసి గుడుంబా తయారీపై నిఘా పెంచాం. బెల్లం రంగు మారుస్తున్న విషయాన్ని పసిగట్టాం. సరకు తరలకుండా ముమ్మర తనిఖీలు కొనసాగిస్తాం' అని చెప్పారు.

# రేషన్ కార్డుల దరఖాస్తుకు మరో అవకాశం

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 20** తెలంగాణ రేషన్ కార్డుల దరఖాస్తుకు మరో అవకాశంతెలంగాణరేషన్ కార్డుల దరఖాస్తుకు మరో అవకాశంకొత్త రేషన్? కార్డు జాబితాలో పేరు లేని వారికి ప్రభుత్వం గుడ్? న్యూస్? చెప్పింది. జనవరి 26 నుంచి కొత్త రేషన్? కార్డుల జారీ చేయనున్న విషయం తెలిసిందే. సమగ్ర కుల గణన, ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా రేషన్? కార్డులు అందించే వారి జాబితాను విడుదల చేసింది. అయితే చాలా మంది పేర్లు జాబితాలో లేవు. తమకు అన్ని అర్హతలు ఉన్నా జాబితాలో పేరు రాకపోవడంతో ప్రజలు ఆందోళన చేపట్టారు. అధికారులను నిలదీశారు. దీంతో ప్రభుత్వం స్పందించింది. రేషన్? కార్డుల నిరంతర ప్రక్రియ అని చెప్పింది. జాబితాలో పేరు లేని వారు ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో కొత్తగా దరఖాస్తు



చేసుకోవచ్చని తెలిపింది. అంతేకాకుండా మార్పులు, చేర్పుల కోసం కూడా దరఖాస్తులు అందజేయొచ్చని వివరించింది. అలాగే ప్రజా పాలన కేంద్రాల ద్వారా కూడా రేషన్? కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది.

# చిన్ననాగారం రైతులు'డ్రోన్'తో స్ప్రే..





**(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 20**: మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన రైతులు బొమ్మెర వెంకన్న గౌడ్,నవనందుల సాంబయ్య,గుడాల రవి తమ మిరుప,వరి, మొక్కజొన్న పంటలకు తొలిసారిగా డ్రోన్ తో పురుగుల మందు స్ప్రే చేయించారు.దీంతో ఆ ఏరియా కర్షకులు ఆసక్తిగా పరిశీలించారు.డ్రోన్ పనితీరు,స్ప్రేస్ చేసే విధానాన్ని మొక్కల పై పూర్తిస్థాయిలో ఎలా పడుతుందో గమనించారు.ఈ సందర్భంగా అన్నదాత బొమ్మెర వెంకన్న మాట్లాడుతూ.. తమ పంటలకు ఎప్పుడైనా పంపుల ద్వారా స్ప్రే చేసేవారమన్నారు. మొదటిసారిగా డ్రోన్ ద్వారా ఫెస్టి సైడ్ పిచికారి చేయించడంతో రైతులు ప్రమాదాల బారిన పడకుండా ఉండొచ్చని తెలుసుకున్నామన్నారు. కృషీవలురు అనుకూల సమయంలో తొందరలో యంత్రంతో పిచికారి చేయవచ్చని తెలిపారు. ఆధునిక సాగు పద్ధతుల ద్వారా సమయం,శ్రమ, వినియోగించే ఎరువులు, పురుగు మందులు వృధా కావని చెప్పారు.పరిశీలించిన వారిలో రైతులు బొమ్మెర సంపత్,గుడాల మహిపాల్ రెడ్డి, ఓడపల్లి కొండయ్య గౌడ్,హనుమాన్ నాయక్, మాదాటి వెంకటయ్య లో ఉన్నారు.

# శిథిలావస్థకు రక్షణ గోడలు



అనంతగిరి, : ఎత్తయిన కొండలు.. పచ్చని చెట్లు.. ఆహ్లాదం కలిగించే ఘాట్‌రోడ్డు ప్రయాణం.. అది ఒకప్పటి మాట.. నేడు పరిస్థితి భిన్నంగా మారింది. ప్రస్తుతం అరకులోయ ఘాట్‌రోడ్డు ప్రయాణమంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఎక్కడికక్కడ రక్షణ గోడలు శిథిలమై ప్రయాణానికి రక్షణ లేకుండా పోయింది. ఓహెచ్‌సీ కేబులు ఏర్పాటుకు రోడ్డును ఆనుకుని తవ్విన గోతుల కారణంగా రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఇరువైపులా రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మన్యం అందాలను తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి పర్యాటకులు ఘాట్‌రోడ్డు మార్గంలోనే అరకులోయ చేరుకునేందుకు మొగ్గు చూపుతుంటారు. ఎస్.కోట నుంచి అరకు వరకు 60 కిలోమీటర్లు ఎత్తయిన కొండల నడుమ ఘాట్‌రోడ్డు ప్రయాణంసాగుతుంది. ఘాట్‌రోడ్డు అధ్వానంగా మారడంతో పర్యాటకులు భయాందోళన చెందుతున్నారు. గతంలో అరకు-విశాఖ ప్రధాన రహదారి ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉండేది. ప్రస్తుతం జాతీయ రహదారుల సంస్థకు పరి?ధిలోకి మారింది. ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నప్పుడు ఈ రోడ్డు నిర్వహణను కాంట్రాక్టర్‌కు అప్పగించి ఆ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసేవారు. ఆరేళ్ల క్రితం నేషనల్ హైవే సంస్థకు అప్పగించడంతో ఆర్‌అండ్‌బీ శాఖ పూర్తిగా పట్టించుకోవడం మానేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు, రక్షణ గోడలు పూర్తిగా అ?ధ్వానంగా తయారయ్యాయి. అనంతగిరి మండలం చిలకలగెడ్డ నుంచి అరకులోయ వరకు ఎనిమిది హెయిర్ పిన్‌బెండ్ ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి.